
రాజ యోగం

# యోగ సంకలనము-హఠ రాజ భక్తి యోగం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

కాకినాడ నాట్యకళా విజ్ఞాన గ్రంథమండలి

# పదకొండవ కుసుమము.

# యోగసంకలనము.

(శ్రీ అరవిందఘోసుగారిచే రచింపఁబడిన యోగసంకలనమునకు
తెలుఁగు తర్జుమా.)

వాల్యూము III.

## హఠ రాజ భక్తియోగము

వ్యాసావళి, సంపూర్ణమహాభారతము, శ్రీకృష్ణావతారము, వసుందరి,
విహారలీల, మొదలగు పదినాటకములు వ్రాసిన
మధ్వశ్రీ దాల్తాబాదా గోపాలకృష్ణారావు, B. A., గారిచే
నాంధ్రీకరింపఁబడి ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు.

కాకినాడ:
రంగా అండ్ కో., యందు ముద్రింపఁబడియె.

1935.

కాపీరైటు రిజిష్టర్డు ]

[వెల రు 0-12-0.

# యోగసంకలనము.

39 అధ్యాయము.

## హటయోగము.

యోగవిధానము లెన్నియున్నవో సమాధినొందుట కన్ని మార్గములుకలవు. సమాధి కెంతయాధిక్యత కల్పింపఁబడెననఁగా పరమాత్మజ్ఞానమొందుటకది శ్రేష్టమైనసాధనమేగాక యాయాత్మజ్ఞానముసహితమదేయని చెప్పఁబడుచున్నది. మనము దేహాధారులమైయుండగా సమాధియందుమాత్రమే యట్టి యాత్మజ్ఞానము పొందఁగలమని చెప్పఁబడుచున్నది. కావున సమాధినొందుటకుఁ గొన్ని యోగప్రక్రియలు పరమాత్మునితో నైక్యమునొందుటకుఁ జేయఁబడు ప్రయత్నములే. ఆయైక్యము పరమాత్ముని స్థితియందైక్యము. జ్ఞానమందైక్యము. ఆనందమందైక్యము. అట్టి త్రిపూర్ణైక్యమును నిరాకరించితిమా, జీవుఁడు దేవునిస్థితియందు నివసించుట యనఁబడు సాలోక్యమో, భిన్నముగాక దేవునిసమీపమున నుండుటయను సామీప్యమో కలుగుచున్నది. మన సాధారణ జాగ్రత్స్థితికంటె యూర్ధ్వస్థితికి జ్ఞానతీవ్రతకు సమాధి స్వతస్సిద్ధమైన లక్షణముగాఁ గనుపించుచున్నది. జ్ఞానయోగమందు సమాధికి స్వతస్సిద్ధముగా

సమస్త యోగవిధానములకుఁ ద్రివిధాభ్యాసములు కలవు. మొదటిది శుద్ధి. సమస్తవికారముల నభ్యంతరముల విఘాతముల స్థూల మానస వ్యాపారజనితదోషములఁ దొలగించుట. రెండవది యేకాగ్రత. మనలోఁ బనిచేయుచున్నశక్తిని నిర్ణీతమైన ప్రత్యేక వ్యాపారములకు వశముచేసికొని పరిపూర్ణతీవ్రత్వ మొందించుట. మూఁడవది విమోచన. మనకుఁ బ్రస్తుతము స్వభావధర్మమైన సత్య విలాసరూపమైన వ్యష్టిబంధమునుండి తప్పించుకొనుట. పరమోత్త మునితో నైక్యమొసంగునట్టి విమోచనానుభవమే పరిపూర్ణత్వము. ఇందునిమిత్తమే యోగాభ్యాసము చేయఁబడుచున్నది. ఈమూఁడు సోపానములు తప్పనివే. ఉత్తమానందస్థితులఁ బొందించఁగలవే. హఠయోగము తనయభ్యాసములందెల్ల వీనిపై లక్ష్యముంచు చున్నది.

హఠయోగమున కాసనప్రాణాయామములను రెండు ముఖ్యాభ్యాసములుకలవు. తక్కినవన్నియు సహకారులుమాత్రమే. ఆసనమనగా నొకవిధమైన నిశ్చలత్వమునకీశరీరము నలవాటుచేయుట. ప్రాణాయామమనగా దేహమందున్న ప్రాణశక్తిప్రవాహమునాపి క్రమపద్ధతి నుపయోగించుట. దీనికుపకరణము స్థూలదేహమే. ఈస్థూలదేహమందు రెండువిషయములు కలవు. అవి స్థూలప్రాణములు. బహిస్సాధనము పునాది యనఁబడు నీదేహమొకటి. శక్తినిజ సాధనమనఁబడు ప్రాణము రెండవది. ఈసాధనములిప్పుడు మనకధికారులైయున్నవి. మనము శరీరమునకు వశులైయున్నాము. ప్రాణమునకుఁ లోఁబడియున్నాము. మనము మానసపురుషులమైన జీవులమైనప్పటికి వానిపై స్వల్పాధికారముమాత్రమే కలిగియున్నాము. అల్పమైన స్థూలస్వభావముచేఁ గట్టఁబడియున్నాము. అందుచేతనే శరీరము భరించఁజాలినంత స్వల్పప్రాణశక్తినిమాత్రమే కలిగియున్నా

ము. మరియు మనలో నీప్రాణస్థూల వ్యాపారములు మిక్కిలి ప్రతిబాధకములైన హద్దులఁబొందుటేగాక శుద్ధిచేసినకొలది తిరిగి తిరిగి పుట్టునట్టినిత్యమలినములకువివిధవికారములకు బలువిధవిఘాతములకు వశమైయున్నవి. వీనినన్నిటిని హఠయోగము జయించవలసియున్నది. ఆసనప్రాణాయామములను రెండుసాధనములచే హఠయోగము జయమొందవలెను. ఈసాధనములు మాటమాత్రమునకెంతో సులభముగాఁ గనుపించునుగాని యభ్యాసమందుఁ బలుతెరంగులై భారయుక్తములైయున్నవి.

హఠయోగమునందాసనమునకు రెండుదేశములు కలవు. వానితోపాటనేకవిషయములు సంభవించుచున్నవి. దేహ నిశ్చలత్వముచే నిగ్రహముకలుగుట మొదటివిషయము. నిశ్చలత్వముచే సంసిద్ధి రెండవది. జ్ఞానయోగమందు మనోనిశ్చలతకుగల శక్తికెంత యాధిక్యతకలదో హఠయోగమందు శరీరనిశ్చలతకుఁగలశక్తి కంతయాధిక్యతకలదు. మనలోని యగాధవిషయముల కలవాటులేని మనస్సునకీరెండు తామసనిష్క్రియత్వమునకై పాటుపడుచున్నట్లుండును. కాని నిజమదికాదు. యోగప్రశాంతత్వము మానసికమైనను శారీరకమైనను విశేషమైన శక్తిసంసిద్ధికి సంప్రాప్తికి సంరక్షణకుఁ గారణము. మన సాధారణమనోవ్యాపారమందు విశేషభాగము క్రమములేని యస్థిమితత్వమే. అందు శక్తి తీవ్రముగా ఖర్చుపడుచున్నది. వ్యర్థమౌచున్నది. మిక్కిలి స్వల్పముమాత్రమే యాత్మనిగ్రహమునకు వినియోగపడుచున్నది. వ్యష్టిమానవునిబట్టి యిది వ్యర్థమైన వ్యయమనవలసినదేకాని బ్రహ్మాండ స్వభావమునుబట్టి వ్యయమనరాదు. మన కేదివ్యయమని తోచునో యదిదానికి మిక్కిలిఁ యుపయోగకరమై యుండును. మన శరీరవ్యాపారము సహితమట్టి యస్థిమితత్వము కలదే. తనలోఁ బ్రవేశించునట్టియు లేదా యుత్ప

న్న మాచున్నట్టియు స్వల్పప్రాణశక్తిని సహిత మీశరీరము నిలువుకొనఁ జాలదు. తత్కారణమున బ్రాణశక్తి క్రియారూపమున ఖర్చుపడుచున్నది. అంతేగాక శరీరమందు పనిచేయుచున్న శక్తులకును జరుగుచున్న వ్యాపారములకును గ్రహణ ప్రతిగ్రహణముల వల్లను బహిరాగతములైనట్టియుఁ బరులకుఁ జెందినట్టియుఁ జుట్టుయావరణమునుండి సంభవించునట్టియు శక్తులతో గ్రహణ ప్రతిగ్రహణముల వల్లను తరుచు సరిపుచ్చుకొనవలసియున్నది. అప్పు డనేక పొరపాట్లు సంభవించవచ్చును. ప్రతియభ్యంతరము ప్రతిలోపము, ప్రతియమితముఁ ప్రతిస్వల్పము మలినముల పుట్టించఁ గలదు. స్వభావమునకు విడిచిపెట్టినయెడల మేలే కాని యప్పుడు మానవుని మనోచిత్తములు దాని యలవాట్లతో ప్రేరేపణలతో జోక్యము కలుగఁ జేసుకొనచున్నవో యప్పుడు మిక్కిలి మాలిన్యముల క్రమములు సంభవించును. ఇట్టి జోక్యముపుచ్చుకొనక తప్పదు. మనుజుఁడు ప్రాణస్వభావముల ప్రయోజనమునకు మాత్రమే పుట్టినవాఁడుకాడు. గొప్పయుత్తను కార్యము కొఱకువచ్చినవాఁడు. ఇట్టి గొప్ప కార్యముకొఱకు మనము వచ్చితిమన్న మాట స్వభావము మొదటయనుకొనలేదు. ఇప్పుడు క్రమపడి సరిచేసుకొనుచున్నది. ఈ యక్రమమైన యస్థిమితత్వమును పోనడచి వ్యాపారము మాని క్రమపద్ధతిని నడుపుటె మొదటి యావశ్యకత. హఠయోగి శరీర ప్రాణశక్తుల సామర్థ్యమును విపరీతముగా మార్చవలసియున్నాఁడు. విపరీతమనగా నెక్కువ యక్రమమని కాదు. ఔన్నత్యాధిక్యత యాత్మస్వాధీనాధిక్యత యనిభావము.

ఆసనమువల్లవచ్చెడి నిశ్చలత్వమునకు ముఖ్యోపయోగ మేమనగా శరీరమునం దధ్యారోపణచేయఁ బడిన యస్థిమితమును పోగొట్టుకొనుటే. ప్రాణశక్తిని దుర్వినియోగము చేసి పాడుచేయుటకుమా

పుగా శరీరము దానిని నిల్పుకొనునట్లొనర్చునే. తమస్సుచే శక్తి తగ్గిపోవుట కాదనియు వృద్ధికాఁబడి ప్రవేశమొంది వ్యాపించుననియు నాసనాభ్యాసము వల్లననుభవములోనికి వచ్చుచున్నది. దేహమెక్కువైన శక్తిని పనిగామార్చుటకలవాటు పడియున్నది. ఈశక్తివృద్ధికాగా సహించలేకపోవుటచే మొదటతీవ్రమైన వణుకుపుట్టుచున్నది. తరువాత నలవాటుపడి యాసనసిద్ధి నొందినపుడు మొదటనెంతకష్టమై యసాధారణమైతోచెనో యంతహాయిగానుండును. వృద్ధి నొందిన ప్రాణశక్తి యెంతప్రవేశించినను కార్యరూపమున పరిణమించనివ్వక లోన భరించుటకు శక్తికలుగుచున్నది. గనుకనే సిద్ధిగాంచిన హఠయోగిశరీరము సాధారణ మనుజునకు సాధ్యముకానియోర్పు శక్తిప్రియము మొదలగు సామర్థ్యములుకలది. ఈశక్తిని భరించి లోన నిలుపుకొనుటేగాక స్థూలమును వశముచేసికొని తనయిష్టమువచ్చినట్లు నడపఁగలదు. ఇట్లుప్రాణశక్తివృద్ధియై స్థిమితమొందినయెడలగొప్పకార్యములఁ జేయుచు మిక్కిలిగొప్పశక్తిగా మారుచున్నది. నిజమునకది శరీరమునుతనలోనుంచుకొని వశముచేసికొనియుపయోగించునట్లుండునుగాని శరీరమందుఁదానుండి దానికివశమై దానిచేనుపయోగింపఁబడునట్లుండదు. స్థిమితములేని మనస్సు తనలోఁబ్రవేశించుచున్న విజ్ఞానశక్తిని యక్రమముగా నసంపూర్ణముగా వినియోగించుచున్నది. అట్లె స్థిమితమొందిన మానసము విజ్ఞానశక్తి భరించి స్వాధీనముచేసికొని యుపయోగించుచున్నది.

ఆవిధముగా మలినములనుండి విడిపింపఁబడి శుద్ధికాబడిన దేహము కొంతమట్టు కాసనమువల్లను బూర్తిగా నాసన ప్రాణాయామములవల్లను సంపూర్ణోపకరణమాచున్నది. దానికి దరుచు సంభవించు శ్రమ విడిచిపోవుచున్నది. మిక్కిలియారోగ్యము కలుగుచున్నది. నశింపు, వృద్ధాప్యము మరణము మొదలైన లక్షణములుం

డవు. హటయోగివయస్సున మిక్కిలి ముదిరినప్పటికి నారోగ్యము చురుకుదనము యౌవనము కలిగియుండును. వెలియాకారమందు సహితము యౌవనము చాలాకాలముండును. వాఁడు చిరకాలము జీవించఁగలఁడు. వానికీదేహమే సాధనము గనుక దానిని చాలాకాలము నిలుపుకొనుట యతనికి యత్యావశ్యకము. హటయోగమునకు వివిధాసనములుకలవు. ఎనుబదికంటె యెక్కువయున్నవి. అందు కొన్ని మిక్కిలి కష్టసాధ్యములు. చిక్కులతోనిండియున్నవి. ఈవివిధాసనములు పై నుదహరింపఁబడిన ఫలముల నిచ్చుటకును, దేహమును నెక్కువస్వాతంత్ర్యముతో వినియోగించుటకును గొంతవరకు పయోగించుచున్నవి. కాని శరీరమందున్న స్థూలశక్తికి భౌతికశక్తికి గల పరస్పర సంబంధము మార్చుటకుసహిత ముపయోగించును భౌతికశక్తిభారము తగ్గుట యొకఫలమే. శ్రమను జయించుట దీనికి మొదటిలక్షణము. ఉత్థాపనమే దీని తుదిలక్షణము. స్థూలశరీరము సూక్ష్మశరీరస్వభావమును బొందుటకును ప్రాణశక్తితోఁ గొంతసంబంధము పొందుటకును బ్రారంభించును. అదితీవ్రమైన శక్తియై కనిపించును. హటయోగసిద్ధులనఁబడు గరిమమహిమ యణిమలఘిమలు పొందఁబడును. అంతేగాక హృదయచలనముపైను శ్వాసనిశ్వాసల నబడు స్థూలవ్యాపారములపైఁ బ్రాణ మాధారపడి యుండదు. ప్రాణమునకే ప్రమాదములేకుండ వీనిని నిరోధించ వచ్చును.

ఆసన ప్రాణాయామ సంసిద్ధివల్ల సంభవించు నీసమస్తము స్వేచ్ఛకు స్థూలశక్తికిమాత్రమే కారణము. హటయోగమునకుఁగల యుత్తమప్రయోజనము ప్రాణాయామముపై మిక్కిలి యాధారపడియున్నది. ఆసనము విశేషముగా స్థూలముతోఁ బనిచేయుచున్నది. ఇందుసహితము రెండవదానితోఁ బనికలదు. ఆసనసంసిద్ధివల్లఁగలిగిన స్థూలనిశ్చలత్వముతోఁ బ్రారంభించి ప్రాణాయామము సూక్ష్మ

ప్రాణాంశములతోననగా నాడీమండలముతో సరాసరి పనిచేయుచున్నది. శ్వాసను పలువిధముల నిరోధించినదువులటచే సదిసంభవించును. మొదట రేచకపూరకములు సమముగా నడుపఁబడుచున్నవి. కుంభక మేర్పడువరకు రేచకపూరకములట్లు పలు తెరంగుల చేయఁబడుచున్నవి. ఉశ్వాసనిశ్వాసము లెంత తేలికగా చేయఁబడుచున్నవో యంత సులభముగా సుఖముగా వాయువు కుంభకమున నిలుపఁబడుచున్నది. ప్రాణాయామమునకు ముఖ్యోపయోగము లేవనగా నాడీమండలమును శుద్ధిచేయుట. సమస్తనాడులకుఁ గ్రమముగ నెట్టియభ్యాంతరము లేకుండ ప్రాణశక్తిని వ్యాపింపఁజేయుట. శరీరమందున్నజీవుని మానసచిత్తములు దేహప్రాణముల వశముగాకుండునట్లు ప్రాణశక్తినిపూర్ణముగా వశమందుంచుకొనుట. నాడీమండలమును శుద్ధిచేయునట్టి శ్వాసాభ్యాసములకుగల యీశక్తి బహుప్రసిద్ధికెక్కినది. మనశరీరశాస్త్రమునఁ స్థిరపడినవిషయము. స్థూలమును శుద్ధిచేయుటనుసహితమని సహాయపడుచున్నది. కాని ప్రారంభమందని సమస్త స్థూలానయవయములమీద నాళములమీద పనిచేయఁజాలను. కాబట్టి హఠయోగము శరీరమాలిన్యములఁ దీసివేయుటకు స్థూలప్రక్రియల నుపయోగించుచున్నది. ఈప్రక్రియలాసనములు (ప్రత్యేకాసనములు ప్రత్యేకరోగములఁ బోగొట్టును.) ప్రాణాయామముకలిసి పూర్ణమైన శరీరారోగ్య మిచ్చుచున్నవి. కాని ముఖ్యలాభమేమనగా నీసుద్ధివల్ల ప్రాణశక్తి యెచ్చటికైనను శరీరమం దేభాగమునకైన నెప్పుడైనను గానైన నెట్టిచాలనముతోనైనఁ బంపఁబడుటే.

ఊపిరితిత్తులలోనికి వాయువునుపీల్చుట వెలికివిడిచిపెట్టుటయను వ్యాపారము వెలికిఁగనిపించునట్టి చేయవీలుకలిగినట్టి ప్రాణకార్యమైయున్నది. యోగశాస్త్రానుసారముగ ప్రాణము పంచవిధములై

నాడీమండలమంతయు వ్యాపించి స్థూలశరీరమునిండి దానివ్యాపారము లనిర్ణయించుచున్నది. హటయోగిశ్వాసమును నిబహిస్సాధనమును స్వీకరించుచున్నాఁడు. అదియాపంచవిధప్రాణ వశీకరణమిచ్చుచున్నది. ఆప్రాణములయంతర వ్యాపారమతనికిఁ దెలియఁగలదు. స్థూలప్రాణ వ్యాపారములు పూర్తిగానతనికి మనోగోచరమగుచున్నవి. వాఁడుప్రాణమును సమస్తనాడులకుఁ బంపఁగలఁడు. ఆరుచక్రములందు దానిపని ని తెలిసికొనఁగలఁడు. ప్రతిచక్రమిదివర కలవాటుపడిన స్వల్పస్థూలకార్యమునకంటె యెక్కువపనిదానిచేఁ జేయించఁగలఁడు. అదియిది యననేల! వాఁడుస్థూలముయొక్క సూక్ష్మనాడులయందేగాక స్థూలావయవములయందుసహిత మాశక్తివశీకరణ మొందుచున్నాఁడు. ఈవిధముగా దేహప్రాణ పరిపూర్ణవశీకరణము శుద్ధీకరణవిధానము వల్లనేర్పడి హటయోగముయొక్క యుత్తమవిషయములకు మూలమగుచున్నది.

కాని యీసమస్తమనగా హటయోగమందు వినియోగింపఁబడు నాసనప్రాణాయామములు బహిరంతరస్థూలకార్యములే. ప్రారంభ విషయములే. వీనిని మిక్కిలి ముఖ్యమైన మనోమయ విజ్ఞానమయ విషయములకు నుపయోగింపవలసియున్నది. హటయోగవిధానమున కాధారమైన స్థూల మానసాత్మలకును, స్థూలసూక్ష్మ దేహములకును గల సంబంధముపై నదియాధారపడియున్నది. ఇచ్చట రాజయోగముతో సంబంధముకలుగుచున్నది. ఇచ్చటనొకదానిలోనుండి రెండవ దానిలోఁ బ్రవేశించుటకు వీలుకలదు.

# యోగసంకలనము.

40. అధ్యాయము.

## రాజయోగము

యోగద్వారములఁ దెఱచుటకు హఠయోగికి దేహప్రాణము లెట్టిసాధనములో రాజయోగికి మానసమట్టిసాధనము. కాని రెండుయోగములందు మానసము (పూర్తిగా హఠయోగమునఁ గొంతమట్టుకే రాజయోగమున) దేహప్రాణములపై నాధారపడియున్నది. కాబట్టి యాసనప్రాణాయామము లీరెండుయోగములకున్నవి. హఠయోగమందు వానికేప్రాముఖ్యత. రాజయోగమందుఁ బ్రత్యేకము వానికంతప్రాముఖ్యతలేదు. నిజమునకు మనుష్యుఁడు దేహధారియైన జీవుఁడేయైనను, స్థూలస్వభావముననుసరించి యతఁడెంతగా నన్నమయ ప్రాణమయ పురుషుఁడైయున్నాఁడో, యతని మనోవ్యాపారము లెంతగా స్థూలదేహనాడీమండలములపై యాధారపడియున్నవో మనకు స్పష్టముగా తెలియును. ఇట్టిపరాధీనతనుగాంచి యిప్పటి భౌతికశాస్త్రము మానసికశాస్త్రము కొంతకాలమువరకు మనస్సేదేహమని చెప్పినవి. మనస్సుజీవుఁడు వేరువిషయములుకావని, సమస్తమనోవ్యాపారములు స్థూలకార్యములే యనిస్థాపించుటకుఁ బ్రయత్నించినవి. అంతే

గాక నీపరాధీనత నెంతయుతిశయోక్తిగా వర్ణించినవనగా నదియత్యా వశ్యకమైన విషయమనియు, మనస్సునకు స్థూలప్రాణవ్యాపారముల వశీకరణము సాధ్యముకాదనియు, వానినుండి వేరుకాగలశక్తి దానికి లేదనియు, నట్లుచేయఁ బ్రయత్నించుట పొరపాటనియుఁజెప్పినవి. కాబట్టి యీపరాధీనత నిర్వివాదాంశమయ్యెను. శాస్త్రములు(Science) దీనిరహస్యమును దెలిసికొనుటకుఁ బ్రయత్నించుటలేదు. గనుకనా శాస్త్రములు దీనినుండి తప్పించుకొనుటకుగాని దానిని స్వాధీనముచేసికొనుటకుగాని మనకుశక్తినివ్వఁజాలవు.

మనోస్థూలశాస్త్రమైన యోగమిా (Psycho-Physical Science) పొరపాటు పడుటలేదు. యోగమూరహస్యమునకై ప్రయత్నించి, దానిని సంపాదించి భంధవిముక్తి కలిగించుచున్నది. లోపలనున్న మనోమయశరీరమును స్వీకరించుచున్నది. స్థూలదేహమూ సూక్ష్మదేహముయొక్క భౌతికరూపమే కాబట్టి యోగము కేవల భౌతిక పరిశోధనలకుఁ దెలియఁబడని స్థూలశరీర రహస్యములఁగనిపెట్టఁగలదు. ఈసూక్ష్మశరీరమును జీవుఁడు మరణానంతరము సహితము నిలుపుకొనుచున్నాఁడు. దానిసూక్ష్మ స్వభావపదార్థముల కనుగుణ్యమైన సూక్ష్మప్రాణశక్తి దానికిఁగలదు. ఎక్కడజీవుఁడుండునో యక్కడపనిచేయుటకుఁ బ్రాణశక్తియుఁ బదార్థముసహితముండును. ఈప్రాణశక్తి నాడీమండలమందుఁ బ్రవహించుచున్నది. ఈసూక్ష్మనాడీమండలము సూక్ష్మదేహమునకు సంబంధించినది. ఈనాడు లారుచక్రములుగా, నిజమున కేడుచక్రములుగా, నేర్పడినవి. వీనిని కమలము లందురు. ఇవి యొకదానిమీాద నొకటి యేర్పడియున్నవి. అన్నిటికంటె పైన వెయ్యిరేకుల కమలమున్నది. దానినుండి సమస్తమనఃప్రాణ శక్తులు ప్రవహించుచున్నవి. ప్రతికమలము మానసికశక్తులకు స్థి

లకు వ్యాపారములకు నిలయమైయున్నది. ప్రతికమలము మనమానసికలోకమునకు పోలియుండును. నాడులలో బ్రవహించుచున్న ప్రాణశక్తి ప్రవాహముతోసహా యివి వెలికి నిర్గమించుచు మరలలోనఁ బ్రవేశించుచుండును.

ఈ సూక్ష్మదేహనిర్మాణమువంటి నిర్మాణము స్థూలమందు తిరిగి చేయఁబడినది. వెన్నెముక దీనికి స్తంభము. నరములగుంపులే చక్రములు. ఈచక్రములాస్తంభమున కడుగుననుండి పైకిఁగ్రమముగా నేర్పడియున్నవి. అన్నిటికంటె క్రిందిది స్తంభమునకు మూలమందున్నది. ఇవి మెదడువరకు వ్యాపించి శిరముయొక్క యగ్రస్థానమైన బ్రహ్మరంధ్రమునఁ జేరుచున్నవి. ఈకమలములు స్థూలమానవునియందు పూర్తిగా మూసికొనిగాని కొంత తెరువఁబడిగాని యున్నవి. కాబట్టి సాధారణస్థూలజీవితమునకుఁ గావలసిన శక్తులుమట్టుకే వానియందుఁ బనిచేయుచున్నవి. ఎంతయవసరమో యంతమట్టుకే మానసము జీవుఁడుపనిచేయుచున్నారు. దేహధారియైన జీవుఁడు దేహముపై నాడీమండలముపై యాధారపడియున్నట్లు కనుపించుటకిదే కారణము. నిజమునకతఁ డట్లాధారపడియుండలేదు. కాని పైకట్లు కనుపించుచున్నాఁడు. జీవునకుగల సమస్తశక్తులు స్థూలమందుఁ బ్రాణమందుఁ బనిచేయుటలేదు. రహస్యముగా దాగియున్న మానసశక్తులు స్థూలమందు మేలుకొనలేదు. స్థూలమునకు నాడీమండలమునకు సంబంధించిన శక్తులు ప్రబలియున్నవి. కాని వానిలో నుత్తమశక్తి యెల్లప్పుడు నిద్రించుచున్నది. పామువలె చుట్టలుచుట్టుకొని నిద్రించుచున్నట్లు చెప్పుచున్నారు. కాబట్టి దానిని కుండలినీ శక్తియందురు. ఆశక్తి యన్నిటికిఁ గ్రిందిచక్రమైన మూలాధారమందున్నది. ప్రాణాయామముచే దేహమందు ప్రాణాపానములు కలిసిపోగా నీకుండలి కొట్టఁబ

డిలేపఁబడుచున్నది. చుట్టలువిప్పుకొని ప్రతికమలమును భేదించుకొను చునగ్ని సర్పమువలెఁ బైకిలేచుచున్నది. తీవ్రమైనసమాధి నిష్ఠయందు శక్తిపురుషునితో బ్రహ్మరంధ్రమునఁ గలిసిపోవువరకు నొకకమలము నుండి మరియొక కమలమునకుఁ బైకిపోవుచున్నది.

సంకేతమును విడిచిచూచిన దీనినిజార్థమేమనగా మనసిజశక్తి ప్రాణమయకోశమందు నిద్రలోఁబడియున్నదని ప్రాణాయామాభ్యాసమువల్ల మేల్కొంచునని యర్థము. ఆశక్తి విపులత్వమొందినపుడు మనమానసిక స్థానములు వికాసమొందుచున్నవి. వానియందంతరాత్మ యొక్క శక్తులు వ్యక్తులుకలవు. కాబట్టిఁ యొక్కొక్కవ్యక్తి స్థానము వికసించెనేని తదనుగుణ్యమైన లోకమందుమనకుఁ బ్రవేశముదొరుకును. అప్పుడు వానికనుగుణ్యమైన యూర్ధ్వలోకములతో మనకురాకపోక లేర్పడును. సాధారణమనుజునకు సాధ్యముకాని సమస్తసిద్ధులు ద్భవించును. ఆరోహణమందు విపులత్వమొందుచుఁ బైకెక్కుచున్న యీశక్తి మనస్థూలమానసస్థితికి లోనదాగియుండు సూక్ష్మవ్యక్తితోఁ గలసికొనుచున్నది. అట్టికలియక తీవ్రమైన సమాధియందైక్యము కలిగించును. అప్పుడు మనజాగ్రదవ్యక్తి యూర్ధ్వవ్యక్తియందు లీనమౌచున్నది. ఆవిధముగా హఠయోగి తనమార్గమనుసరించి యెడతెగని ప్రాణాయామాభ్యాసముచే మానసికసిద్ధులఁ బొందుచున్నాడు. ఈ సిద్ధులనే యితరయోగులు మానసిక యధ్యాత్మిక విధానములచే సహితము సరాసరి పొందుచున్నారు. హఠయోగి ప్రాణాయామముతోపాటు మాత్రమును సహాయము తీసికొనుచున్నాఁడు. ఈమాత్రము హిందువుల యోగపథానములకు బహుముఖ్యము. వారియన్ని యోగములందు మంత్రముండును. మంత్రశక్తియొక్క రహస్యమే యారుచక్రములు కుండలినీ. ఈరహస్యము నిక్కమైన మానసశారీర

శాస్త్రాభ్యాసముయొక్క ముఖ్యవిషయములలో నొకటి. దీనిని తాంత్రికవిధానము మనకు స్పష్టముగా బోధచేయుచున్నది. మానసికశరీర విధానము నుపయోగించు హిందూదేశములో సమస్తమతములు శిక్షలు మాత్రముపై నాధారపడియున్నవి.

ఏమానసిక ప్రయోజనమునకు హఠయోగము ప్రాణాయామము నుపయోగించుచున్నదో యామానస ప్రయోజనమునకే దానిని రాజయోగము సహితముపయోగించుచున్నది. రాజయోగము కేవలము మానసికవిషయము. కాబట్టి దాని వివిధాభ్యాసములందొకచోటమట్టుకే బహుస్వల్పకాలమందు మాత్రమే ప్రాణాయామమును మూడు నాలుగు సులున్రల కుపయోగించుచున్నది. అది యాసనప్రాణాయామములతోఁ బ్రారంభించదు. మొదట మనశ్శుద్ధి ముఖ్యమని యదిపట్టుదల వహించుచున్నది. ఈమనశ్శుద్ధి బహు ముఖ్యము. అదిలేనియెడల తక్కినరాజయోగవిధానము కష్టములతో నిండి, చెడి, మానసికస్థూలప్రమాదములతో నిండియుండును. ప్రస్తుతము హిందూదేశమందు జనులు యోగమందాసక్తికలవారై పుస్తకములనుండి స్వల్పయోగజ్ఞానముకల వారియొద్దనుండి కొన్నియోగ విధానముల స్వీకరించి రాజయోగ ప్రాణాయామమును స్వయముగా నభ్యసించుచున్నారు. వారికి బహుప్రమాదములు వచ్చుచున్నవి. స్థిరపడియున్న యోగవిధానమున నీమనశ్శుద్ధి యమనియమములని ద్వివిధములుగా భాగింపఁబడియున్నది. యమములైన. నియమములైను. యమమనగా నడవడియందింద్రియ నిగ్రహమున కేర్పడిన సత్యభాషణము, అహింస, ఆస్తేయము మొదలైన నీతిసూత్రములు. నిజమునకాత్మనిగ్రహపవిత్రతల కావశ్యకములు. ధారాళదృష్టికి యమము రాజసయహంకారమునణచి కోరికలజయించి పరిపూర్ణ ప్రశాంతత్వమువ్వా

గల యొక విధమైన యాత్మశిక్షావిధానము. నైతికప్రశాంతము కలిగించుటే దానికి ముఖ్యము. నియమములు సహితమట్టి మనశ్శిక్షా విధానములే. వాని క్రమాభ్యాసములలో ముఖ్యమైనది దేవుని ధ్యానించుట. సాత్వికప్రశాంతమును కలిగించి, నిర్మలత్వమిచ్చి, యేకాగ్రతకు దారిచేయుచున్నవి. ఈపునాదిపై తక్కిన యోగమంతయు నిలిచియున్నది.

ఈబునాది దృఢపడినతోడనే యాసనప్రాణాయామములు రావలెను. అప్పుడవి పరిపూర్ణఫలము లిచ్చుచున్నవి. ఇంద్రియనిగ్రహము నీతి మనసాధారణశక్తిని మొకట సరియైనస్థితిలోనికిమాత్రమే తెచ్చును. యోగముయొక్క గొప్పయుద్దేశమున కానశ్యకమైన మానస పురుషావిర్భావమను పరిణామవృద్ధిస తేజాలగు. ఈయావిర్భావము వచ్చుటకు మానసపురుషునకు సంభవించిన స్థూల ప్రాణదేహమను ముడిని సళ్ల డగించవలెను. జీవునిద్వారా యూర్ధ్వవ్యక్తియైయున్న పురుషునితో నైక్యముకొఱకు మార్గముబాగుచేయవలెను. ఇది ప్రాణాయామమువల్ల సంభవించుచున్నది. రాజయోగాసనము మనముసాధారణముగాఁ గూర్చొనియున్నప్పుడు స్వభావసిద్ధముగా సులువుగానుండినట్లే యుండవలెను. తల వీపు సరాసరి నిలిచియుండవలెను. వెన్నెముక వంగకూడదు. ఈయుద్దేశము మూలాధారము మొదలు బ్రహ్మరంధ్రమునరకునున్న యారుచక్రములలోఁ బ్రాణశక్తి ప్రవహించుచున్నదనే యభిప్రాయమునకు సంబంధించియున్నది. రాజయోగ ప్రాణాయామము నాడీమండలమును శుద్ధిచేయుచున్నది. శరీరమంతటను బ్రాణశక్తిని బంపఁగలదు. స్థూలదేహారోగ్యమును బూర్తిగా నిలఁబెట్టును. దేహమందున్న ప్రాణశక్తియొక్క పంచవిధ వ్యాపారముల మనవశము చేయుచున్నది. సాధారణ జీవితమందుఁ

ప్రాణశక్తియొక్క జడవ్యాపారమున కవసరమైనవిభాగములసహితము పోఁగొట్టుచున్నది. మానసికస్థూల మండలమందలి యాఱుచక్రములఁ దెరువఁగలదు. వరుసగా ప్రతిలోకమందు మేలుకొన్నశక్తియొక్క సామర్థ్యమును వెల్లడగుచున్న పురుషునితేజస్సును మనజాగ్రద్వ్యక్తికిఁ దోఁపింపఁజేయును. మంత్రమునకుఁదోడై శరీరములోనికి దివ్యశక్తిని బ్రవేశపెట్టును. రాజయోగమునకు మిక్కిలిముఖ్యమైన సమాధియందే కాగ్రతకుపీలుకలిగించి సర్వము సిద్ధముచేయుచున్నది.

రాజయోగ మేకాగ్రతకు నాలుగుమెట్లుకలవు. మొదటిది బహిరంగవస్తువులనుండి యింద్రియముల మనస్సును లోనికి మరలించుట. రెండవది మనోవ్యాపారముల యితరభావముల విడిచిపెట్టి యొక వస్తువుపైనే కాగ్రతనొందుట. మూఁడవది యావస్తువునందే మనస్సును విశేషకాలమునిలిపి యుంచుట. నాలుగవది సమాధియేకత్వమందు బహిరంగమానసిక వ్యాపారము పూర్తిగానశించి వ్యక్తియంతర్ముఖమగుట. ఈశిక్షకు నిజమైనయుద్దేశ మేమనగా బహిప్రపంచమునుండి మానసికలోకమునుండి మనస్సును వెలిమొనర్చి దివ్యపురుషునియందుఁబ్రవేశపెట్టుట. కాబట్టి మొదటిమూఁడు సోపానముల దటు నిటు పరుగిడుట కలవాటుపడిన మనస్సునుస్థిరితమొందించి యొకవస్తువుపై నిలుపుట కితరమానసావలంబము లుపయోగింపఁబడుచున్నవి. ఆయవలంబము దేవునిభావమును వెల్లడించువిషయమై యుండవలెను. భావమును దేవునియారాధనమందె ప్రత్యేకముదేవునియందే నిల్పఁగల నామరూపమాత్రమై యదియుండవలెను. ఇట్టియేకాగ్రతవల్ల మనస్సుభావమును విడిచి నిజతత్త్వమునఁ బ్రవేశించుచున్నది. అట్టినిజతత్త్వముతో జప్పుడుగాకుండ మునిగిలీనమై యేకమౌచున్నది. ఇదిమనుశ్రుతము గావచ్చుచున్న విధానము. దీనిని పోలిన మరికొన్ని విధానములు

రాజయోగమునకుఁ గలవు. అవిసహితము మానసమునే సాధనముగా తీసికొనుచున్నవి. అందుకొన్ని మనోలీనత్వమునకంటె మనోప్రశాంతత్వమునకే యెక్కువప్రయత్నించుచున్నవి. పనిలేకనే యాయనిటు పరిగెత్తు మనశ్చాంచల్యమునుండి నైతొలగుటకు మనస్సున కివ్వఁబడిన శిక్షావిధానములు. ఆశిక్షతీవ్రమైనప్పుడు బహిర్గతప్రపంచభానమంతయుఁ దోసివేయఁబడి మనస్సునందు మానసము మునిగిపోవుచున్నది అట్టిసంపూర్ణ మనఃప్రశాంతమందు శుద్ధాత్మ ప్రతిఫలింపఁగలదు. లేకమనస్సే యూర్ధ్వవ్యక్తిలోఁ బ్రవేశించగలదు. విధానము భేదించునేగాని ఫలోద్దేశములు సమానమే.

ఇచ్చట రాజయోగముయొక్క పనియుద్దేశము పూర్తియయ్యెనని తలచవలెను. ఏలననగా దానిపనిచిత్తవృత్తిని యాపుటే. వ్యక్తి తరంగముల నాపుటే. మొదట మలినరజోగుణవ్యాపారములకు బదులుగా శుద్ధసాత్వికవ్యాపారములఁ బ్రవేశపెట్టుటచేతను తరువాత సమస్తవ్యాపారముల కట్టిపెట్టుటచేతను. చిత్తవృత్తి నిలకడగాయుండుచున్నది. దానియుద్దేశము జీవునితో నేకాంతమొంది యాత్మస్వరూపమును లీనమగుటే. రాజయోగవిధానమునకు మరికొన్ని యుద్దేశములుసహితము కలవు. సిద్ధులఁబొందుట. అందుకొన్ని దానితోసంబంధములేనివై దానిముఖ్యప్రయోజనమునకు విరుద్ధములై కనుపించును. సిద్ధులు ప్రమాదకరముల నియోగికి ముఖ్యమైనది.నైక్యమునుండి తొలగించునట్టివని నిరాకరింపఁబడినవి. కాబట్టి సాధారణముగా విడిచిపెట్టవలసినవై కనుపించును గమ్యస్థానమును పొందినతరువాత నవి రుపయోగములుగా నవసరములుగాఁ దోచఁగలవు. కానిరాజయోగము మానసికశాస్త్రము. అది యుత్తమజ్ఞానస్థితుల నందవలసియున్నది. ఆస్థితులతోపాటు స్థితులకుఁజెందిన శక్తులఁబొందవలసియున్నది. అట్టిశక్తులచే

మానసికపురుషుఁ డూర్ధ్వవ్యక్తికి లేవనెత్తఁబడి యీశ్వరునితోఁ దుద కునైక్యమొందుచున్నాఁడు. అంతేగాక యోగిశరీరముతో నుండగా నెల్లప్పుడు సమాధిలోనే మునిగియుండఁజాలడు. ఉత్తమలోకములా దతఁకివచ్చెడు శక్తిస్థితుల వర్ణించిచెప్పుట శాస్త్రపరిపూర్ణత్వమున కావశ్యకము.

ఈశక్తు లీయనుభవములు మొదట భూలోకమునకుఁ బైనున్న ప్రాణమానసలోకములకుఁ జెందినవి. సూక్ష్మశరీరమునందు జీవునకు స్వతస్సిద్ధమైనవి. స్థూలదేహాభిమానము తగ్గినకొలది యీయనుభ తశక్తులు సాధ్యమౌచున్నవి. ప్రయత్నములేకనే తమంతట తామావి ర్భవించుచున్నవి. శాస్త్రానుగుణ్యమైన యభ్యాసములచే నవిపొందినఁ బొందఁబడవచ్చును. అప్పుడు వానినుపయోగించుట మనయిష్టానుసారమై యుండును. లేకనవి తమంతటతామే కలుగవచ్చును. అవివచ్చినప్పుడే యుపయోగించవచ్చును. లేదా మనలోనున్న దేవుఁడు ప్రేరేపించినప్పు డుపయోగించవచ్చును. లేక నట్లుస్వతస్సిద్ధముగా తమంతట తాము సంభవించి వినియోగింపఁబడుచున్నప్పటికి యోగమునకుత్తమగమ్యస్థానమైన తదేకనిష్ఠయందు వానిని నిరాకరించిన నిరాకరింపవచ్చును. మరియుఁ నూర్ధ్వమానసలోకములకు,జెందిన గొప్పశక్తులు సహితము కలవు. అధ్యాత్మికస్థితియందు నూర్ధ్వమానసభావ నిర్మాణ స్థితియం దీశ్వరునకుండు నిజమైనశక్తులివియే. పురుషప్రయత్నముచే వీనినిబూర్తిగా సంపాదించుటకు వీలులేదు. అవిపైనుండి రావలసినదే. మానసాతీతుఁడై యధ్యాత్మికస్థితిశక్తి జ్ఞానభావనిర్మాణములందు నివసించినప్పుడు మనుజులకు స్వభావసిద్ధములై తోఁచును. అప్పుడవి యమానుషములు శ్రమపడి సంపాదించిన సిద్ధులనంటివిగాక యీ ప్రపంచమందట్టివాఁడు నివసించవలసెవచ్చినప్పు డతనికి స్వభావసిద్ధకార్యవిధానములై తోఁచుచుండును.

మొత్తముమీద పరిపూర్ణయోగమునకీ హటరాజయోగ విధానములు వృద్ధికిసంబంధించి కొన్ని వేళలఁ గొన్నిస్థితులయందుఁబని కివచ్చునుగాని తప్పనిసరివికావు. వానిముఖ్యోద్దేశములుపరిపూర్ణయోగమం దిమిడ్చవలసినదే. కానియవి యితరసాధనములవల్లఁబొందవచ్చును. కారణమేమనగా పరిపూర్ణయోగ విధానములు ముఖ్యముగా నధ్యాత్మికసంబంధములై యుండవలెను. స్థూలమానసిక విధానములపై నాధారపడుట యుత్తమకార్యమునకు బదులుగా హీనకార్యము నుపయోగించుటె. వివిధయోగములఁ బరిశీలించుటకు మనకున్నయుద్దేశము విధానములసంకలనము. అట్టిసంకలన విధానమునుగూర్చి ముదువ్రాయునప్పుడీ విషయమునుగురించి మరలవ్రాయఁబడును.

# యోగసంకలనము.

## 41. అధ్యాయము.

### ప్రేమ - త్రివిధమార్గములు.

మనుష్యస్వభావజీవితములకు చిత్తము, జ్ఞానము, ప్రేమయను మూఁడు దివ్యశక్తులున్నవి. అవి త్రివిధమార్గముల సూచించుచున్నవి. ఆమార్గములు మానుషజీవుని దేవత్వమునకు లేననెత్తుచున్నవి. వాని పరిపూర్ణత్వమే, మనుజుఁడు వానినన్నిటియందు దేవునితో నైక్యమొందుటె పరిపూర్ణయోగమునకుఁ బునాదియని వెనుకఁజెప్పఁడినది.

జీవితమునకు మొదటిశక్తి కర్మ. స్వభావముశక్తి క్రియలతోఁ బ్రారంభించుచున్నది. గాని శక్తి మానవునియందు వ్యక్తివహించి చిత్తముగాఁ గార్యముగాఁ బరిణమించుచున్నది. కాబట్టి కర్మలదేవుని వైపునకుఁ ద్రిప్పుటవల్ల మనుష్యజీవితము దివ్యమాటకుఁ బ్రారంభించుచున్నది. ఆరోహణమునకది ప్రథమద్వారము. ఉపదేశమునకది ప్రారంభము. మనుష్యచిత్త మీశ్వరచిత్తముతో నేకీభవించి సమస్త కర్మ లీశ్వరప్రేరితములై యీశ్వరార్పితము లైనప్పుడు కర్మలయం దైక్యము పూర్తిగా సంసిద్ధిగాంచుచున్నది. కాని కర్మలుజ్ఞానమందు పరిసమాప్తినొందుచున్నవని గీతచెప్పుచున్నది. (సర్వం కర్మాఖిలం

జ్ఞానేపరి సమాప్యతే). చిత్తమందును గర్మలయందు నైక్యమువల్ల సర్వవ్యాపకుఁడైన యేజ్ఞానపురుషునివలన మనచిత్తకర్మలు పుట్టుచున్నవో శక్తిని స్వీకరించుచున్నవో శక్తిచక్రమెవనియందు పరిసమాప్తినొందుచున్నదో యట్టిదేవునితో నేకత్వము సంభవించుచున్నది. ఇట్టియేకత్వము ప్రేమయందు పరిసమాప్తినొందుచున్నది. ఎవనియందు మనము నివసించి, చరించి పనిచేయుచుంటిమో యెవనివల్ల స్థితిఁగాంచితిమో, యెవనికొఱకు మనముండి పనిచేయవలెనని మునునేర్చుకొందుమో యట్టిపురుషునితో వ్యక్తిగల నైక్యమునఁ బుట్టినయానందమే ప్రేమ యనఁబడుచున్నది. అదేమనశక్తివ్రయము. అదే దేవునియందా మూఁడింటియైక్యము. కర్మమార్గముతోఁ బ్రారంభించినప్పుడు మనము పొందునదిదే.

ఈశ్వరునందు నిత్యమునివసించుటకు జ్ఞానముమూలము. సమస్తస్థితికి జీవితమునకు మూలమువ్యక్తియే. వ్యక్తియొక్క కార్యమే జ్ఞానము. వ్యక్తి తన్నుతనతత్త్వముల నీప్రకాశమువల్లనే తెలిసికొనుచున్నది. ఈశక్తివల్లనే లోనభావముల కలిగియున్నాము. దీనివల్లనే మనవ్యక్తి వృద్ధియగునట్లు పనిచేయుచున్నాము. దేవునియనంతత్వమాదది యైక్యమావరకట్లుచేయుచున్నాము. ఈశ్వరుఁడు బహుముఖముల మనతోఁ గలుసుకొనుచున్నాఁడు. అట్టిప్రతివిషయమునకు జ్ఞానమే సాధనము. జ్ఞానమువల్లనే సమస్తభావములద్వారా దేవుని తెలిసికొనఁగలము. దేవుని మనలోనికి రప్పింతుము. మనసమస్తభావములందతనిచేనా వహింపఁబడుదుము.

జ్ఞానములేకున్న నీశ్వరునియందు వ్యక్తిలేకనే నివసింతుము. ప్రకృతి తనకుమూలమేదో తానెవరికి వశవర్తియై యున్నదో మరచి కర్మాసక్తతతో నతనియందెట్లు వర్తించుచున్నదో యట్లే వ్యక్తిలేక

వర్తింతుము. కాబట్టి మనకు నిజమైన యానందపరిపూర్ణత్వము నశించును. ఐక్యమువల్లనే నిజమైనపరిపూర్ణజ్ఞానము వచ్చును. జ్ఞానముచే మనకు తెలిసినదానితో వ్యక్తిగల నైక్యముపొందుటవల్ల భిన్నభావము నశించుచున్నది. మనహద్దులకు, విరోధములకు బలహీనతకు నసంతుష్టికిఁ గారణము తొలగిపోవును. కాని కర్మలులేనిది జ్ఞానముసమాప్తి కానేరదు. కారణమేమనఁగా నాత్మ వ్యక్తితోనున్న నిశ్శబ్దస్థితిమాత్రమే దేవుఁడుకాడు. పురుషుని చిత్తముసహితము దేవుఁడే. జ్ఞానమందు కర్మలు పరిసమాప్తినొందుచుండఁగా జ్ఞానముసహితము కర్మలయందు సంసిద్ధినొందదా ? ఇచ్ఛటసహితము ప్రేమయే జ్ఞానమునకు ముఖ్యమగుచున్నది. ఏలననగా నైక్యమువల్ల సంభవించునానందమే ప్రేమ. ఆనందవైభవము తెలిసికొనుటకు నైక్యముండవలెను. అట్టియైక్యము వల్ల జనించు సంతోషమెట్టిదో యావ్యక్తిసహిత ముండవలెను. పూర్ణజ్ఞానము పూర్ణప్రేమకు దారిజూపినను పరిపూర్ణజ్ఞానమే పరిపూర్ణ ప్రేమవైభవమునకు దారిజూపుచున్నది. "ఉత్తమపురుషుడననగాన చలనమగుయేకత్వమేగాక బహుముఖజీవత్వమై యీరెంటికి పైనుండి యీరెండునాలో నిడుకొన్నవాఁడనని నన్నెవఁడు తెలిసికొనుచున్నాఁడో వాఁడే పరిపూర్ణజ్ఞానము కలవాఁడు. కాబట్టి, సర్వభావము లందతఁడు ప్రేమతో నన్నన్వేషించుచున్నాఁడు." ఇదే మనశక్తిత్రయము దేవునియం దామూఁడింటియైక్యత. జ్ఞానముతో ప్రారంభించిన మనము పొందునదిదే.

సమస్తస్థితికి స్థితిసంసిద్ధికి ప్రేమయేముఖ్యము. ప్రేమవల్ల స్థితి మిక్కిలి తీవ్రత్వమొందును. పరిపూర్ణతజెందును. తన్నుదాఁబూర్తిగాఁ దెలిసికొనుటవల్ల జనించిన పారవశ్యమును బొందుచున్నది. స్థితిపురుషుఁడు స్వభావసిద్ధముగా వ్యక్తియైయనను, వ్యక్తిచే మనమతనితో

నైక్యమొందఁ గలిగినను, వానిపరిపూర్ణజ్ఞానముచే నైక్యమందు సంసిద్ధిపొందినను వ్యక్తికి స్వభావమానందమే. అట్టియానందమునకు ప్రేమయే సాధనముకీలకము. వ్యక్తిపురుషున కాత్మసంసిద్ధినిచ్చు శక్తియే చిత్తమైనప్పటికి, చిత్తమందైక్యతవల్ల స్థితిపురుషునకు స్వభావగుణమైన యనంతశక్తియం దతనితో నైక్యమువచ్చినప్పటికి, యాశక్తియొక్క సమస్తకర్మలా యానందమునుండి జనించి యానందముతోసండి యానందమేఫలము చరితార్థముగాఁగలవి. స్థితిపురుషుఁడు స్వస్వరూపమందఁదనలోఁ దానొందుప్రేమ, తనజ్ఞానశక్తిచే నావిర్భవించు సమస్తమందుఁ దానొందుప్రేమవిపుల పరిపూర్ణానందమునకు సాధనము. దివ్యాత్మానందమునకుఁ బ్రేమయే యుత్సాహశక్తియై యున్నది. ప్రేమలేనప్పటికి ననంతప్రశాంతత్వ మొందఁగలము. ఆనందజనిత నిశ్శబ్ధమందు మునిగిపోఁగలము. కాని దానిపరిపూర్ణానందవైభవ పరిపాకము జెందలేము. ప్రేమభిన్నభావజనిత దుఃఖమునుండి తప్పించి పరిపూర్ణైక్యానందమునకు దారిజూపుచున్నది. కాని జీవుఁడు కనిపెట్టిన గొప్పవిషయమైనట్టియు, బ్రహ్మాండజీవితము దీనికై చిరకాలమునుండి ప్రయత్నించుచున్నట్టియు, నైక్యమువల్ల జనించు నానందమును బ్రేమవిడుచుట లేదు. కాఁబట్టి ప్రేమతో దేవునిసమీపించుట గొప్పయధ్యాత్మికసంసిద్ధికొఱకు సిద్ధపడుటే.

సంసిద్ధినొందిన ప్రేమ జ్ఞానమును ద్రోసివేయదు. తానేజ్ఞానమును పుట్టించుచున్నది. జ్ఞానముపూర్తిజెందినకొలది ప్రేమవైభవమెక్కువయగును. గీతయందుఁ బ్రభువుచెప్పుచున్న దేమనగా "మనుజుఁడు భక్తిచే నాసమస్తము నాగొప్పతనము తెలిసికొనుచున్నాఁడు. నాసర్వభావములం దెట్లుంటినో తెలిసికొనుచున్నాఁడు. సర్వభావము

లయందు నన్నుఁదెలిసికొన్నప్పుడు నాయందతఁడు ప్రవేశించుచున్నాఁడు" జ్ఞానములేని ప్రేమ యుద్రేకమై తీవ్రమైయంధమై మూఢమై యనాగరికమై యుండును. కొన్నివేళల ప్రమాదకరమైయుండును. గొప్పశక్తియేకాని యభ్యంతరముకూడ కావచ్చును. జ్ఞానముతక్కువైనచో ప్రేమ తనతీవ్రతచేతనే సంకోచమొందుచున్నది. కాని ప్రేమపరిపూర్ణజ్ఞాన మిచ్చుచు ననంతపరిపూర్ణైక్యమును కలిగించును. అట్టిప్రేమకర్మకు విరుద్ధముగాక దివ్యకర్మలయందు సంతోషముతోఁ జొరఁబడుచున్నది. ఏలననగా నదిదేవునిప్రేమించుచున్నది. అతనిసమస్థభావములందతనితో నేకత్వమొందుచున్నది. కాబట్టి సర్వభూతములందున్నది. ప్రపంచముకొఱకు పాటుబడు దేవునియందుగల మనప్రేమ ననుభవించి పలువిధముల దానిసంసిద్ధి నొందించుటే. మహాశక్తిత్రయమిదియే. భక్తిమార్గముతోఁ బ్రారంభించిన మనముదేవునియందుఁ బొందఁగల త్రివిధమైక్యమిదియే. ఈభక్తిమార్గమున నడిపించునది ప్రేమయనుదేవదూత. దీనిచే సర్వభూతప్రియుని దివ్యానందావేశమందు మనము సంసిద్ధినొందఁగలము. ఆసంసిద్ధియే యానందప్రకాశములకు స్థానము.

ఈత్రివిధశక్తుల మైక్యముపై పరిపూర్ణత్వ మాధారపడియుండుటచే నీశ్వరునం దాత్మ సంసిద్ధి పరిపూర్ణత్వ మన్వేషించువాఁడు త్రిమార్గావలంబకులకుండు విరోధభావములు పరస్పర వైషమ్యములు తనకున్నయడల వానిని పోఁగొట్టుకొనవలెను. జ్ఞానప్రకర్షమాత్రమేకలవారు భక్తిమార్గము హీనమనియు,మూఢత్వమనియు, మహోన్నతపదవులధిరోహించుటకు శక్తిలేనివారికి తగినదనియు నిరసించుటకలదు. జ్ఞానశూన్యమైన భక్తిమూఢమై ప్రమాదకరమై యున్నది. కొన్నిమతములందుండు లోపములచే నట్లుకనుపించుట నిజమేకాని యట్టిమతములందు భక్తి తననిజమార్గమందులేదు. తననిజతత్వమెరు

గదు. కాఁబట్టి మార్గమందుఁ బ్రవేశించలేను. కానిదానికొఱకాసతోఁ
బరితపించుచున్నది. ఇట్టిపరిస్థితిలో జ్ఞానముసహితము భక్తివలెనే యసం
పూర్ణమై మూఢతరమై సూత్రబంధితమై సహాయరానిదై యుండును.
ఏదో ప్రత్యేకవిషయమందు మాత్రమే చిక్కుపడియుండును. ఆవిష
యముసహితము పూర్తిగా గ్రహింపఁబడియుండదు. భక్తుఁడు తన్ను
లేవనెత్తజాలిన శక్తిని పట్టుకొన్న యెడల, ప్రేమను నిజముగాస్వీకరిం
చినయెడల నదితుదకుపవిత్రునిజేసి జ్ఞానమెంతవిపులత్వమిచ్చునో యం
తవిపులతనొందించును. భక్తిజ్ఞానములురెండు సమానశక్తులె. గమ్య
స్థానముచేర్చుటకు వాని విధానములుమాత్రము భేదించుచున్నవి.
భక్తునియనురాగావేశమును నిరసించుజ్ఞానికిఁ గలగర్వము వానిస్వభా
వమందున్న లోపముచేఁ బుట్టుచున్నది ప్రత్యేకమువృద్ధినొందినమేధా
శక్తిహృదయ రసమునుగోలుపోవుచున్నది. మేధాశక్తిహృదయమున
కంటె యేవిధమున నెక్కువైనదికాదు. హృదయమునకు సాధ్యము
కాని కొన్నివిషయములనది గ్రహించినను హృదయమునకు సులభ
సాధ్యమైన మరికొన్నివిషయములనది గోలుపోవుచున్నది. జ్ఞానమార్గ
మధ్యాత్మికానుభవమందు వృద్ధిఁజెందినకొలఁది విపులమైన యున్నత
సూక్ష్మస్థితుల నొందుచున్నది. కాని హృదయసహాయములేక నది
దివ్యరసముయొక్క దివ్యానందముయొక్క తీవ్రమైన యగాధవైభవము
నుబొందఁజాలదు.

పూజావిధానమును స్వీకరించుటచే భక్తిమార్గము తరచుగా
హీనమని యెంచఁబడుచున్నది. ఈపూజావిధానము భేదమున్నచోటనే
వర్తించును. జీవేశ్వరయైక్యమందు లోపమున్నప్పుడే పూజావిధానము
వర్తించును. ఆవిధానమునకు ముఖ్యము ప్రేమ. ప్రేమ ప్రియుఁడు ప్రియు
రాలని యిరువురఁజూపుచున్నది. కాఁబట్టియది ద్వైతము. కాని యేక

త్వమే శ్రేష్ఠమైన యధ్యాత్మికానుభవము. మఱియుపూజావిధానము సగుణేశ్వరు నన్వేషించుచున్నది. కానినిర్గుణేశ్వరుఁడే యుత్తమతత్వము. అతఁడేనిత్యుఁడు. కాని పూజభక్తిమార్గమునకు మొదటిమెట్టుమాత్ర మే. ఎప్పుడు బహిరంగపూజ యంతఃస్సేవగా మారుచున్నదో యప్పు డునిజమైనభక్తి ప్రారంభించుచున్నది. అది తీవ్రతనొంది దివ్యప్రేమ గామారుచున్నది. ఆప్రేమ యీశ్వరునిసామీప్యమిచ్చి తజ్జనితాహ్లా దమొసగుచున్నది. సామీప్యజనితాహ్లాద మైక్యానందముగా మారు ను. జ్ఞానమువలెనే ప్రేమసహితముత్తమ యేకత్వమిచ్చును. ఆయేక త్వమున కదిమిక్కిలియగా ధతీవ్రతల కలిగించును. ఏకత్వమందు భేద మున్నప్పుడే ప్రేమపరస్పర ముత్పన్నమగునన్నమాట నిజమే. దాని చేతనే యేకత్వముసహితము వైభవమాధుర్యములఁ గాంచుచున్నద న్నమాటసహితము నిజమే. కానియిచ్చట భావమునకంటె హృదయ మునకే వివేకమున్నదని మనముచెప్పవలెను. ఎట్టిభావమునకంటెననగా నీశ్వరునిగూర్చి వివిధాభిప్రాయముల పైనిలిచి యందునొకదానిపై నేకాగ్రతనొందుచు దానికంటెభిన్నముగాఁ గనుపించు నితరములవిడి చిపెట్టెడు భావమునకంటె హృదయమే యెక్కువవివేకముకలది. కాని నిజమునకవి భిన్నములుకావు. శ్రేష్ఠమైనసంసిద్ధికి సాధనములు. భావబంధములలోఁ జిక్కుకొనుట, విరుద్ధాభిప్రాయముల లోఁబడుట తనకుఁ గనుపించుదేవుని వివిధత్వములపై నిలచుట మానసమునకుం డులోపములు.

మానసికజ్ఞానముచే నీశ్వరసామీప్య మొందఁజాలిన వేదాంత విచారము ప్రత్యక్షమునకంటె యప్రత్యక్షమున కెక్కువ యాధిక్యత కల్పించుచున్నది. సమీపమునుండి తెలిసినదానికంటె దూరస్థమై తెలియనిదానియం దాధిక్యతమోపుచున్నది. అద్వితీయుఁడు తనలోఁ

దాననుభవించు నానందమే సత్యమని దానికిఁదోఁచుచున్నది. బహుళత్వమం దద్వితీయుఁడు నద్వితీయునందు బహుళత్వ మనుభవించు నానంద మసత్యముగా దానికిఁ దోఁచుచున్నది. నిర్గుణమం దెక్కువసత్యము సగుణమందసత్యము దానికిఁ గనిపించుచున్నది. కాని యీశ్వరుఁడుమన భేదభావములకు మనతార్కికవిరోధముల కతీతుఁడై యున్నాఁడు. అతఁడు ప్రత్యేకమైక్యతకు బద్ధుఁడై బంధింపఁబడి యుండలేదు. అతనియేకత్వ మనంతవైచిత్ర్యమందు వ్యక్తమగుచున్నది. అట్టియనంతవైచిత్ర్యజనితాహ్లాదమునకుఁ బ్రేమయే సంపూర్ణకీలకము. కాఁబట్టిప్రేమయైక్యాహ్లాదమును గోలుపోదు. ఉత్తమజ్ఞానమునకు జ్ఞానముచేవచ్చెడి యుత్తమయధ్యాత్మికానుభవమునకు దేవుఁడు తనలోఁదానొండునానంద మందెంత పరిపూర్ణ యేకత్వము కనిపించునో బహుళత్వమందతని వివిధసంబంధములయందు సహితమంత పరిపూర్ణ యేకత్వమే కనిపించుచున్నది. భావమునకు నిర్గుణము విపులమైన యుత్తమసత్యమనియు సగుణము స్వల్పానుభవమనియుఁ దోఁచినయెడల నాత్మకు సగుణనిర్గుణములు సత్యముయొక్క రెండువైపులనియు నాసత్యము సగుణనిర్గుణముల రెంటియందుఁగలదనియుఁ దెలియుచున్నది. అనంతనిర్గుణమందు తదేకధ్యానవలన భావమునకు సత్యముయొక్కజ్ఞానము కలుగునెడల ననంతసగుణధ్యానవలనఁ బ్రేమకుసహితమాసత్యజ్ఞానమేకలుగుచున్నది. ఈరెంటియనుభవము తుదకాసత్యమునే పొందించుచున్నది. ఏయుత్తమునియందు మూర్తిరాహిత్యమేగాక ననంతమూర్తులు నిర్గుణమేగాక ననంతగుణములు శుద్ధసచ్చిదానందమేగాక వానియనంత పరస్పరవిలాసములు కలవో యట్టిపురుషోత్తమునితో జ్ఞానమువల్లనెట్లో భక్తివల్లనట్లే యైక మొందుచున్నామని గీతచెప్పుచున్నది.

అయితే భక్తుఁడు రసశూన్యమైన కేవలజ్ఞానమును నిరసనభావముతోఁ జూచుచున్నాఁడు. వేదాంతమధ్యాత్మికానుభవజనితానంద

భరితముకాదేని రసశూన్యమై కోరబడుచున్న సంపూర్ణతృప్తి నివ్వఁజాలదు. ఆవేదాంతముయొక్క యధ్యాత్మికానుభవము సహితము తన భావావలంబనముల విడిచిపెట్టినప్పుడు మనస్సునుదాటనప్పుడు విశేషించి కేవల యానందమునుమాత్రమే పొందఁగలదు. ఆవేదాంతము వల్లవచ్చునది హృదయతీవ్రమునకుఁ దోచునట్టి శూన్యముకానేరదు. దానియాధిక్యతలు దాఁకున్నవి. భక్తిసహితము జ్ఞానములేక పూర్తి కానేరదు. భక్తియొక్క ప్రారంభవిధానముల గీత త్రివిధముగా భాగించుచున్నది. (1) "ఆర్త" ప్రపంచదుఃఖములఁ బోఁగొట్టమని దేవుని వేడునది. (2) "అర్థార్థి" కోరికలతో ఫలప్రాప్తికొఱకు దేవుని సమీపించునది. (3) "జిజ్ఞాస" ప్రేమించుదానిచే నాకర్షింపఁబడినప్పటికి నది యెట్టిదో యెరుగక దానిని దెలిసికొనుటకై పరితపించునది. కాని గీతవ్యక్తిగల భక్తికే యాధిక్యతయిచ్చుచున్నది. "నేనెరుగనుగాని నేనుప్రేమించుచున్నాన" నుహృదయ తీవ్రము ప్రేమయొక్క యంత్యానుభవస్థితి కానేరదనుట స్పష్టము. అది ప్రారంభస్థితే. అదియుత్తమతీవ్రత కానేరదు. ఈశ్వరజ్ఞానము వృద్ధియైనకొలది యీశ్వరునియానందము ప్రేమ వృద్ధికాక తప్పదు. జ్ఞానముపై యాధారపడకున్న నహ్లాదోద్రేకము స్థిరమైనది కాదు. మనముప్రేమించుదానియందు నివసించుటవల్ల నట్టినిబ్బరము కలుగుచున్నది. దానియందు నివసించుటనగా వ్యక్తితో దానియందేకీభావ మొందుట. వ్యక్తితో నేకీభావమొందుటే జ్ఞానమునకు పరిపూర్ణలక్షణము. ఈశ్వరజ్ఞాన మీశ్వరప్రేమకు దృఢమైన నిర్భయత్వమును బుట్టించుచున్నది. దానికి తనయనుభవానంద విపులత్వమిచ్చుచున్నది. తనమహోన్నత స్థితులకులేవనెత్తుచున్నది.

ఈరెండుశక్తులకుఁ బరస్పరవిరోధముండుట యజ్ఞానమే. కర్మమార్గము తనకంటెహీనమనెడి యీరెంటికిఁ గలభావముసహిత

మజ్ఞానమే. జ్ఞానోద్రేకమునకువలెనే ప్రేమోద్రేకమునకు సహితము కర్మమార్గము బహిర్విషయమనియుఁ గలఁచఁబెట్టునదనియుఁ దోఁచుచుండును. కాని కర్మమార్గ మీశ్వరునిచిత్తస్ఫూర్తులతో నేకత్వమొందఁజాలనప్పు డట్లుదోఁచుచుండును. అట్టియేకత్వము కాఁగానే కర్మలు జ్ఞానముయొక్క శక్తులుగా మారుచున్నవి. ప్రేమయొక్క బహిఃప్రవాహముగా మారుచున్నవి. ఏకత్వమునకు జ్ఞానమే నిజస్థితియైనయెడల ప్రేమయే దానియానందమైనయెడల దివ్యకర్మలు దానితేజోమాధుర్యముల సజీవములైన శక్తులౌచున్నవి. మానుషప్రేమ విషయమెట్లో యీశ్వరప్రేమవిధానమునకు సహితము ప్రత్యేకమైన యేకత్వానుభవముకొఱకుఁ బ్రియుఁడు ప్రియురాలును బ్రపంచమునకు వేఱై గర్భాదాన మంటపమునందు హృదయమునందుఁ జేరుకొనుట స్వభావమైయున్నది. ఈమార్గమున కదితప్పనిసరి కావచ్చును కాని జ్ఞానముతోఁ గలసి విపులత్వముగాంచిన ప్రేమ ప్రపంచ మీయానందమునకంటె వేఱని తలఁచదు. ప్రపంచము ప్రియునిస్వరూపమనియు సమస్తజీవరాసు లతనిస్వరూపమనియుఁ జూచుచున్నది. ఇట్టిదృష్టికి దివ్యకర్మలు యానందజనకములగుచున్నవి. ఆకర్మలుసరియైనవని తోఁచుచున్నవి.

పరిపూర్ణయోగమున కీజ్ఞానముండకఁ దప్పదు. మనుజుఁ డీశ్వరుని కొఱకు మానసశక్తులైన బుద్ధిచిత్తహృదయములతోఁ బ్రయత్నించవలెను. మానసమున నివియన్నియు హద్దులగాంచినవి. మార్గమునఁ బ్రారంభమున చాలాకాలమువర కీహద్దులు ప్రత్యేకత్వము గలుగఁజేయకతప్పదు. కాని పరిపూర్ణయోగమీ యితరప్రత్యేకాన్వేషణమార్గములకంటె నెక్కువధారాళబుద్ధితో నీహద్దుల స్వీకరించుచున్నది. అదిశీఘ్రముగా మనస్సునకుండు యావశ్యకతనుండి తప్పించుకొనుచున్నది.

అది జ్ఞానకర్మమార్గములతోఁ బ్రారంభించినట్లె భక్తిమార్గముతోఁ బ్రారంభించవచ్చును. కాని యాత్రివిధమార్గము లెప్పుడుకలియుచున్నవో యప్పుడే పూర్ణయోగసంసిద్ధివల్ల కలిగెడియానందమునకుఁ బ్రారంభము. పూర్ణయోగము ప్రేమతోఁ బ్రారంభింపకపోయినను బ్రేమను విడిచిపెట్టఁజాలదు. ప్రేమ కర్మలకుముఖ్యము. జ్ఞానమునకు వికాసము.

# యోగసంకలనము.

## 42. అధ్యాయము.

## భక్తిభావములు.

మనకుమించిన శక్తికలదు. మనకుమించినస్థితికలదు. కాబట్టి యాశక్తిని బూజించవలెను. దానిచిత్తమునకు విధేయులమైయుండవలెను. ఇట్టిభావముతో సమస్తమతములు ప్రారంభించుచున్నవి. కాని యట్టిపూజకు విధేయతకునర్హమనిభావింపఁబడినశక్తికిని బూజించువానికిని మధ్యమతము గొప్పయంతరము కల్పించుచున్నది. యోగమీయంతరమును దుదకుఁబోగొట్టుచున్నది. యోగమనగా నైక్యము. జ్ఞానముద్వారా యీశక్తితో నైక్యమువచ్చుచున్నది. దానివిషయమైమనకుండున స్పష్టభావములు స్పష్టమై విపులమై గాఢములైనకొలది యదిమనయుత్తమాత్మయనియు మనయునికికి మూలమనియు నాధారమనియు మనకుఁదెలియుచున్నది. కర్మలద్వారా యీశక్తితో నైకమువచ్చుచున్నది. మనము కేవలము విధేయతవల్ల మనచిత్తమును దానిచిత్తముతో నేకీభావ మొందించుచున్నాము. మూలమై లక్ష్యార్థమైన యీశక్తితో నేకీభావమొందినకొలది మనచిత్తముపరిపూర్ణమై దివ్యమౌచున్నది. పూజవల్లసహితమీశక్తితో నైక్యమువచ్చుచు

న్నది. దూరమునుండి చేయు పూజ సామీప్యారాధనగా మారుచు చున్నది. ఆసామీప్యారాధనము గాఢప్రేమగామారుచున్నది. ప్రేమ పరిపాకము ప్రియునితో నైక్యమే. ఇట్టిపూజాభివృద్ధితో భక్తియోగము ప్రారంభమాచున్నది. ప్రియునితోనైక్యమువల్ల నుత్తమస్థాన పరిపూర్ణత్వములఁ బొందుచున్నది.

మన సమస్తకార్యములు సహజజ్ఞానములు స్వభావముయొక్క కోరికలపై నాధారపడిజనించుచున్నవి. ప్రారంభమందవి యహంకార జనితములై యుండును. కాని తరువాతనవి తమకుఁదామేశుద్ధములై వృద్ధియవుచున్నవి. మనకర్మ లిచ్ఛాఫలములతో సంబంధము లేకనే మనయూర్ధ్వస్వభావమునకప తీవ్రమైన ప్రత్యేకావసరము లవుచు న్నవి. తుదకవి మనకువిధాయకములై తప్పనివిషయములవుచున్నవి. వీనికి విధేయులమై మనలో స్వయంప్రకాశమానుఁడును మనలస దాతనవైపున కాకర్షించువాఁడునగు నుత్తమునిబొందగలము. మొద టమనయహంకార స్వభావజనితాకర్షణలవల్లను, తరువాత నంతకంటె బలవత్తరమై విధాయకమైనదాని స్వతసిద్ధాకర్షణము మనకుఁదెలియు వరకు దానిచేతనే యూయుత్తముని బొందఁగలము. సాధారణపూజా విధానము భక్తియోగముగా మారునప్పుడు మతమునకుసంబంధించిన కామ్యకపూజ స్వతసిద్ధనిష్కామప్రేమగా మారుచున్నది. ఈనిష్కా మపూజయే నిజమైనభక్తికి లక్షణము. మనము నిజమైన రాజమార్గ మందుంటిమో లేక ప్రక్కత్రోవలయందుంటిమో తెలుపుచున్నది. దివ్యైక్యమును బొందుట కర్తవ్యమనుకాక పూర్వమే మనయాధారము లమనయహంకారముల, మన యధోస్వభావాకర్షణల విడిచిపెట్ట వలెను.

తనకంటె గొప్పశక్తిలేక శక్తులున్నవనియుఁ, దనజీవిత మంత యాచ్ఛాదించి నిర్ణయించినదుపునియుఁ దోచినప్పుడు, మనుజుఁడు

స్వభావసిద్ధముగా నాశక్తులఁజూచి యనాగరికుల కుండుకష్టములకో కల ప్రమాదములతోఁపాటు వారిమొదటిభావములైన “భయము [illegible]ష్టము” కనపరుచుచున్నాఁడు. మతజ్ఞానాభివృద్ధి యందీభావములెక్కువపని చేసినవన్నమాట నిర్వివాదాంశము. అప్పటిమనుజునిబట్టి యవి యట్లుపనిచేయుట సమంజసము. మఱియు మిక్కిలివృద్ధిజెందినప్పుడు సహిత మీభావములు నశింపకనిలిచి ప్రాముఖ్యతవహించి మానవుని పై యధికారముబడయుటకై మతముచే సంగీకరింప బడుచున్నవి. దేవునిభయము, చరిత్రకు భేదములేనట్లు చెప్పఁజూచిన, దేవతలభయముమతమునకుఁ బ్రారంభమని చెప్పబడినది. ఇది పూర్ణమైనసత్యము కాదు. శాస్త్రపరిశీలన మతపరిణామమును దాక్షిణ్యభావముతోఁగాక క్రోధభావముతో విమర్శించుచు దీనికిమిక్కిలి ప్రాముఖ్యతకల్పించుచున్నది. కానిమనుజుఁడు దేవునియందుభయముచేతనేగాక భయకామములను జంటభావములచే మొదటినుండి పనిచేయుచున్నాఁడు. కష్టములు నష్టములు వచ్చునను భయముచేత సుఖములు లాభములు కలుగునను భయముచేతఁ బనిచేసినాఁడు. కాబట్టి యిష్టము భయము రెండుకవలనే చెప్పవలెను. అట్టివాని జీవితము కర్మలతో కర్మఫలపరంపరలతో ముఖ్యముగా నిండియుండును. అందుఁగొన్ని కాంక్షించి ప్రయత్నించి పొందఁదగినవి మఱికొన్ని భయపడి విడిచిపెట్టఁదగినవైనను కర్మానుసారము సంభవించునవి. బహిః కార్యములకు తత్ఫలములకుఁ బ్రాముఖ్యత నివ్వక నంతర్ముఖియై యుండుట నేర్చుకొనువరకు జీవితము కర్మలతోఁ గర్మఫలములతోనే నిండియుండును. తనస్వంత కర్మచేతనేగాక నితరులకర్మచేతను చుట్టు యావరణకర్మలచేత సహితమీ విషయములతనికి సంభవించుచున్నవి. కర్మలపైఁ గర్మఫలములపైనధికారము వహించిన శక్తియొకటి యీసమస్తమునకు వెనుకఁగలదని తోఁచినప్పు డాశక్తివరములనిచ్చి కష్టములఁగల్పించి తన్నురక్షించఁబాడుచేయ సామర్థ్యముకలదని భావించును.

మిక్కిలియాదిమస్థితియం దుండుమనుజుఁ డాశ్రితవలెనే స్వభావసిద్ధమైన యహంకారముచేఁ బ్రేరేపింపబడుననియు సంతుష్టి జెందినప్పు డుపకారి కోపగించినప్పు డపకారియని భావించును. అప్పుడు పూజయనగా బలులిచ్చి ప్రార్థించి కోపముపశమింపఁజేయుటయని యర్థము. ప్రార్థించి పొగిడి దేవుని తనకనుకూలునిజేసికొనుచున్నాడు. మానసము వృద్ధికానుకాను జీవితము దివ్యన్యాయధర్మముపై నాధారపడియున్నదని భావించును. తనయుద్దేశముల శీలమునుబట్టి యాదివ్యన్యాయధర్మము మానుషన్యాయధర్మమున కొకవిధమున విపులమైనప్రతియని తలంచును. న్యాయాన్యాయములు లిట్టివని తెలుసుకొనును. దుఃఖములు కష్టములు తనపాపములవల్లవచ్చిన శిక్షయనియు సుఖములైశ్వర్యములు తనపుణ్యములవల్ల వచ్చిన బహుమానములనియుఁ దలంచును. అతనికిదేవుఁడు రాజువలె న్యాయాధిపతివలె ధర్మశాస్త్రకర్తవలె, ధర్మపరిపాలకునివలెఁ గనుపించును. కాని దేవుఁడొక గొప్పమనుజునివంటి వాఁడని తలచుటచేఁ బ్రార్థనలవల్లను ప్రాయశ్చిత్తములవల్లను మనుష్యన్యాయము మార్చినట్లైదేవునిన్యాయధర్మము సహితము మార్చవచ్చుననుకొనుచున్నాఁడు. అతనికి ధర్మమనగా బహుమతిశిక్ష. ప్రార్థనచే శరణాగతునకు శిక్షదయతో తగ్గించవచ్చును. సంతుష్టికలిగినప్పు డాశ్రితులకుబూజించువారికి బహుమతితోపాటు ప్రత్యేకానుగ్రహములఁ బ్రసాదింపవచ్చును. అంతేగాక దేవునకుసహితము మనకువలెకోపము ద్వేషముకలవు. ఆక్రోధద్వేషముల దానప్రార్థనప్రాయశ్చిత్తములవల్ల మార్చవచ్చును. అతనికిఁ బక్షపాతముకూడ కలదు. ప్రార్థనలచేతను దానములచేతను స్తోత్రములచేత నతనిపక్షపాతమువశముచేసికొనవచ్చును. కాబట్టి కేవలధర్మాచరణమును నమ్మియుండక పూజ యింకను ప్రార్థనలరూపమునఁ బ్రాయశ్చిత్తరూపమునఁ జేయఁబడుచున్నది.

మనకంటె యాధిక్యత పరిపూర్ణతగల గొప్పశక్తియొకట నిలిచినప్పు డీభావములతో పాటు భయము గౌరవము సన్మానబుద్ధియు ననబడుమఱియొకమనోవృత్తియావిర్భవించుచున్నది ఎందుకనగా దేవుఁడుమానుషగుణ భరితుఁడను నభిప్రాయ మట్లుండగా దానితోపాటు సర్వశక్తుఁడు సర్వజ్ఞుఁడు మనకంటె యద్భుతపరిపూర్ణత్వము కలవాఁడనితోచును. వేరువేరుగా వృద్ధిచేయఁబడి మెరుగులియ్యఁబడినయీ భావసముదాయకల్లోలమే మూఁడువంతులు జనసామాన్య మతమై యున్నది. మిగిలిన నాలుగవవంతు దేవునిగొప్ప సుందర భావములతోనిండియున్నది. విశేషవిజ్ఞాన సంపత్తిగలవారిచే నాదిమమతమునందీ గొప్పభావములు జేర్పఁడెను. అట్లొనర్చుటకు ఫలమేమనగా వృద్ధిశూన్యమైన మూఢత్వమే. అది నాస్తికమున కపనమ్మకమునకు గురియయ్యెను. మానసికశక్తులైన యీనాస్తికాదుల వల్లనహితము మతమునకుఁ బ్రయోజనముకలదు. అవి మతములోని మూఢత్వములఁబాఱఁదరుమగలవు. కాని మనము జాగ్రత్తపుచ్చుకొనవలసిన దేమనగా పూజావిధానమునకు సంబంధించినమత ప్రేరేపణను శుద్ధిచేయుటకీ మొదటివిషయముల నుండనివ్వవలెనో పూజతోఁ బ్రారంభమయ్యెడుభక్తియోగమందు వానినెంతవరకుండనియ్యవలెనో చూడవలెను. ఈశ్వరతత్వములతో నీశ్వరునకు మానుషజీవునకుగల సంబంధముతో నవి యెంతవరకుపోలియున్నవో దానినిబట్టి యీవిషయముందును. భక్తిచే మనమీశ్వరునితో నైక్యమన్వేషించుచున్నాము. దానిసత్యత్వముతో సంబంధ మన్వేషించెదముగాని భ్రమరూపమైన హీనస్వభావముతో నహంకార ప్రేరేపణతో నజ్ఞానభావముతో సంబంధమన్వేషింపము.

మనకంటె గొప్పవాఁడు వ్యక్తికలవాఁ డీశ్వరుఁడు ప్రపంచములోనుండి మనకువిధాయకుఁడవు చున్నాఁడను మతమును దిరస్క-

దిరస్కరించు నాస్తికభావమును యోగమంగీకరించదు. ఇది సమస్తవి
జ్ఞానానుభవమునకు విరుద్ధము. కాబట్టిదానియందు యోగమునకుఁ
జోటులేదు. వేదాంతశాస్త్రమువలె సర్వజన సామాన్యమతమువలె
యోగము కేవలశాస్త్రము విధిసూత్రముకాదు. అది యనుభవసిద్ధము,
సర్వజ్ఞుని సర్వవ్యాపకుని బ్రహ్మాండాతీతుని యనుభవమే యోగము
నకుఁగలదు. యోగమట్టిపురుషునితో నైక్యము తెచ్చుచున్నది. అగో
చరునితో నీవ్యక్తిగల నైక్యానుభవము తిరిగితిరిగి సంభవించుచున్నది.
సరిచూడఁదగినది. మనకుఁ బ్రతిదినము ప్రత్యక్షమున గోచరించు
స్థూలప్రపంచ శరీరవ్యక్త్యానుభవమువలెనె నిశ్చయమైయున్నది. వ్యక్తి
తోనైక్యమవుటచే యోగము వృద్ధిపొందుచున్నది. వ్యక్తియే దానికి
సాధనము. అవ్యక్తముతోదానికి వ్యక్తిగలనైక్యమువీలుకాదు. మాను
షవ్యక్తి నదిదాటిపోవుచున్నదన్నమాట నిజమే. సమాధియం దూర్ధ్వ
వ్యక్తినిబొందుచున్నది. కానియది మనవ్యక్తివినాశమనరాదు. అదిత
న్నధిగమించుటే. తనయిప్పటి పరిస్థితినిదాటి హద్దులనతిక్రమించుటే.

ఇంతపర్యంతము సమస్తయోగానుభవ మంగీకరించుచున్నది.
కాని మఱియు భక్తియోగమతకు మించిపోవుచున్నవి. ఇతనికవిమూ
ర్తివంతమును మానవుల మానుషసంబంధముల కలిగించుచున్నవి.
ఈరెంటియందును మనుజుఁడీశ్వరుని మనుష్యానురాగములతో మా
నుషత్వముతో తనతోటిపాటి మనుజునిసమీపించునట్లు సమీపించు
చున్నాఁడు. ఘనమై తీవ్రతరమైన యనురాగములతో సమీపించు
చున్నాఁడు. మనుజుఁడు సమీపించుటే కాదీశ్వరుఁడు సహితమీరా
గాదుల కనుగుణ్యముగా ప్రత్యుత్తమిచ్చుచున్నాఁడు. అట్టిప్రత్యుత్త
రము సాధ్యమనుటయందే యీగొప్పసమస్య నిలిచియున్నది. ఈశ్వ
రుఁడు నిర్గుణుఁడు, నిరాకారుఁడు సంబంధ శూన్యుఁడైనయెడల నట్టిప్ర
త్యుత్తరము రాఁజాలదు. మనుఁడిట్టి యీశ్వరసాన్నిధ్యముకై ప్రియ

త్నించుట వ్యర్థమేకదా ? మన మానుషత్వమును త్యజించవలెను. నిర్గుణముకావలెను. ఇతరభూతములుకాని మనుష్యులుకాని మూర్తిమంతమును విడిచిపెట్టవలెను. మరియే యితరసాధములతో సతనిసన్నిధిపడయఁ జాలము. మనసంబంధము ప్రపంచసంబంధములేని మనస్సు చేగ్రహించుటకు నలవికాని నిర్గుణుని పూజస్తోత్రము ప్రార్థనభయము ప్రేమయవివేకమైన బుద్ధిహీంనతేకదా ? అట్టిసందర్భములకు మతముండను. భక్తియుండను. నిస్సారమైన తనవేదాంతమును మతముక్రింద మార్చుటకు నద్వైతిదేవుఁ డున్నాడని దేవతలున్నారని యొప్పుకొనవలసివచ్చెను. మాయ యనునొకదాసిని తెచ్చిపెట్టుకొని మనస్సును సరిపెట్టుకొనెను. బుద్ధుఁడు పూజార్హుఁడైన దేవునిప్రతినిధియై నిలిచినప్పుడే బౌద్ధమము జనసామాన్యమతమాయెను.

ఈశ్వరుఁడు మనతోసంబంధములు కలిగియున్నప్పటికి యీసంబంధములు నిర్గుణసంబంధము లయ్యేనేని మతమునకుఁ శాణమేపోయినది. భక్తిమార్గమునకు ఫలమేయుండను. ఆమార్గమప్పుడు సాధ్యముకూడ కానేరదు. మనముదానికి మానుషహృదయానురాగములఁ గల్పించవచ్చును. అస్పష్టముగాఁ గల్పించవచ్చును. కాని ప్రత్యుత్తరముండదు. జబాబురాదు. మనకువచ్చు ప్రత్యుత్తర మెట్టిదనగా మనరాగాముల శాంతిపరచుటచేతను నిర్గుణప్రశాంత సమత్వములఁదెచ్చిపెట్టుకొనుటచేతను వచ్చునట్టి ప్రత్యుత్తరముమాత్రమే. కేవలనిర్గుణమైన దేవుఁసాన్నిధ్య మొందినప్పుడు కలుగునదిదియే. ఒకధర్మమని దానికివిధేయులము కాఁగలము. ప్రశాంతముకై జీవునిదానిపై పునకుఁ ద్రిప్పఁగలము. మనహృదయానురాగముల త్యజించియంనుఁ బ్రవేశించగలము. అప్పుడుమనలో మానుషపురుషుఁడు సంతుష్టిజెందఁడు. కాని నెమ్మదిగాంచును. సమతూగును. ప్రశాంతుఁడవును.

భక్తియోగ మీవిషయమందు మతముతో నేకీభవించి యీనిర్గుణ ధ్యాసకన్న శ్రద్ధగలతీవ్రమైన పూజనుకోరుచున్నది. మనలోనిమా నుషనిర్గుణభాగము ఉద్యసాసిద్ధిగాంచుటే భక్తిమార్గమునకు ముఖ్య భావము. హృదయానురాగములు దివ్యసంతుష్టిగాంచుటే దానియభి ప్రాయము. మనప్రేమ నీశ్వరు డంగీకరించవలెనని ప్రేమానుగుణ్య మైన ప్రత్యుత్తర మతడివ్వవలెనని దానియభిప్రాయము. దేవుఁడుయం దెట్లు మనము సంతసించి యతనికొఱ కన్వేషించుచుంటిమో యట్లే యతఁడు మనయందానందించి మనలనన్వేషించుచున్నాఁడని యీమా ర్గము నమ్ముచున్నది. ఇవియువివేకము నిరాకరించుటకు వీలులేదు. ఈశ్వరుఁడు మనలగురించి యానందపడకున్న మనమెట్లుజన్మించితిమో యెట్లుజీవించుచుంటిమో తెలిసికొనుట సులభముకాదు. అతఁడుమన వైపున కాకర్షింపబడనియెడల మామూలుస్థితి నత్యజించి యతనిన న్వేషించుటకుఁ గారణముకానరాదు.

కాబట్టి భక్తియోగము సాధ్యపడుటకు మహోన్నతస్థితి నిర్గుణముకాదనియు వ్యక్తిగలమూర్తియనియు మొదటమనము భా వించవలెను. మనలనతఁడు బ్రహ్మాండమందుఁ గలిసికొనుచున్నాఁడ నియు దానికాధారభూతుఁడై ప్రముఖ్యుఁడైనవాఁడనియు తరువాత మనము భావించవలెను. అట్లుగాకున్న మనము బ్రహ్మాండమునకు వెలినై వానిని కలిసికొనుటకు వెళ్ళవలసినదే. మూఁడవదిమనతో నతనికి మనుష్యసంబంధములు కలవనియు గనుక మూర్తివంతము గలవాఁడనియు భావించవలెను. మనహృదయానురాగము ద్వారా యతనిని సమీపించినప్పుడు తత్సామ్యమైన ప్రత్యుత్తరము మనకు వచ్చుచున్నదని తుదకుభావించవలెను. దీనికర్థము దేవుఁడు గొప్పస్థి తిలో నున్నమనుష్యునివంటివాఁ డనికాదు. దేవుఁడనగా విపులవృద్ధి గాంచి కొన్నిదోషములు లేనిమనుష్యుఁడనికాదు. సామాన్యగుణము

లతోనిండి మనమహంకారగుణములచే బంధింపఁబడినట్లు దేవుఁడు తనగుణములచే బంధింపఁబడినవాఁడనికాదు. కాని మనుష్యవ్యక్తిత్వపుక యాశ్వరునియందు జనించియుండవలెను. మనము నేనను సహంకారముతోఁ గట్టఁబడియుండుటచే సర్వాసనములను గాక భావగుణ వ్యాపారముల నధిగమించకపోవుటచే మనవ్యక్తిరూపములు దేవుని వంటివి కాకపోవచ్చును. మానుష హృదయానురాగములకు దేవుని యందు వానిసత్యముండవలెను. ఆయాకురములుమారి వికారమైన దినరూపములే యీహృదయానురాగములు. ఆహృదయానురాగములద్వారా యీశ్వరుని సమాపించితిమా మనమాసత్యమును సమీపింతుము. అప్పుడాసత్యము క్రిందకుదిగి హృదయానురాగములతో గలిసి వానినితనవైపునకుఁ ద్రిప్పుచున్నది. ఆసత్యముద్వారా మన హృదయ మీశ్వరునితో నైక్యమొందుచున్నది.

ఈయుత్తమపురుషుఁడు సర్వవ్యాపకపురుషుఁడేగనుక సతనితోసంబంధము కలిగించుకొనుటకు బ్రహ్మాండముతో మనకున్న సంబంధములు సాధనలవుచున్నవి. ప్రపంచవ్యాపారములతో మనకున్న సమస్త హృదయానురాగములు నిజమున కతనికొరకేర్పడిన వని మొదట నవి తెలియఁజేయబడుచున్నవి. కాని తెలిసి యతనికొరకుఁజేసికొలద యతనితోమిక్కిలి సంబంధముఁకలవారమవుచున్నాము. ఐక్యమునకుసమీపించినకొలది యీహృదయానురాగముల యీసత్యాజ్ఞానము నశించుచున్నది. మనవృద్ధి ననుసరించి వీనికన్నిటి కీతఁడు ప్రత్యుత్తరమిచ్చును. అసంపూర్ణమైన మనసామీప్యమున కేదో ప్రత్యుత్తరము లేకున్న సంపూర్ణసంబంధము లేర్పడజాలవు. ఏభావములతో మనమతనిని సమీపింతుమో యీవిధముగా మనభక్తియందు గల్గి వాత్సల్యతచేఁ బ్రత్యుత్తర మిచ్చుచున్నాఁడుఁడు. (తదైవభజతి)

మన మతనికి యెట్టి గుణరూపములఁ గల్పింతుమో యట్టి గుణరూపములతో మనవృద్ధికి సహాయపడి, ప్రోత్సాహపరిచి, పాలించి, దగ్గిరదారినో దూరపుదారినో తనవైపునకుఁ జేమకొనుచున్నాఁడు. వారికి కనుపించునది యతని సత్యమే. కాని యాసత్యము వారిస్థితి వ్యక్తులననుసరించి యసంపూర్ణమై వికారూపమొంది కనుపించును. దానికి స్వతసిద్ధమైన యున్నతసత్యము గోచరించదు. పరిపూర్ణ దేవత్వము మనకు వ్యక్తమవునప్పుడది వహించురూపము గోచరించదు. మతములో ప్రారంభమునఁ గొన్ని మూఢవిషయములుండి తరువాత త్వరలో నశించినను వాని నంగీకరించుట కిదే కారణము. ఏల యొప్పుకొంటిమనగా వానిలో నీశ్వరసత్యమున్నది. వృద్ధిలోనున్న మానుషవ్యక్తి యట్టిస్థితిలో నాయీశ్వరత్వము నావిధముగానే సమీపించవలసియున్నది. ఆ విధముగానే ముందు సహాయము పొందఁబడవలసియున్నది. ఏల నిరాకరించితిమనగా నిట్టి మూఢభావములనే పట్టుకొని స్థిరముగా విడువకుంటిమా యేమైక్యమున కీమూఢభావములు మొదట సోపానములవుచున్నవో యామైక్యము తప్పిపోవును.

సమస్త జీవితము ప్రకృతిచేయుచున్న యోగమని చెప్పియుంటిమి. ఈ భౌతికలోకములోని జీవితమనగా ప్రకృతియొక్క మొదటి యవ్యక్తస్థితినుండి తన మూలస్థానమైన జ్ఞానేశ్వరునితో పునస్సంధానమునకు బయలుదేరుటే. ప్రకృతిచే నిర్మింపఁబడి యుత్తమసాధనమైన మనుష్య మానసము మతమువల్ల ప్రకృతి గమ్యస్థానమును గ్రహించి దాని యభిలాషలకుఁ బ్రత్యుత్తర మిచ్చుచున్నది. జనసామాన్య మతముసహిత మొకవిధమున జ్ఞానరహితమైన భక్తియోగమే. కాని దాని యుద్దేశము దివ్యదృష్టి (clairvoyant) కల దయ్యేవరకు, ఐక్యమే ప్రధానమని యట్టి దైక్యమునకుఁ బ్రేమ ముఖ్యమని తెలిసికొనేవర

ను, ప్రేమయెట్టిదో గ్రహించి తనభిన్న స్వభావమును ప్రేమయందు వశింపుచేయువరకు జనసామాన్యమతము ముఖ్యముగా మనమనునునే యోగమునకు జేరదు. ఇట్టిసంసిద్ధిపొందినతోడనే యోగముస్థిరపడును తప్పక ఫలించును. గనుక భక్తిభావములు మొదట ముఖ్యముగా నీశ్వరార్థ ముద్దేశింపఁబడవలెను. తరువాత వానిభౌతికవిషయములవిడిచిపెట్టి పూర్ణుచెందవలెను. తుదకు స్వచ్ఛమైన పరిపూర్ణ ప్రేమయందు నిలకడగాంచవలెను. ప్రేమతోఁ బరిపూర్ణ ఐక్యమొంది నిలువఁజాలని సమస్తవిషయములు తుదకు విడిచిపోవలసినదే. ఈశ్వరప్రేమను వెల్లడించునట్టివి యీప్రేమానుభవమునకు సాధనమైనవి మాత్రమేనిలువఁగలవు. మనహృదయానురాగము లన్నిటిలోఁ బ్రేమమట్టుకే కామరహితమై స్వయంభువనఁబడుచున్నది. ప్రేమకు ప్రేమకంటె వేరుకోరికలేదు. మన సమస్తరాగములు సంతోషముకొఱకుఁ బ్రియత్నించుటచేతనో, సంతోషమును బొందుటచేతనో, ప్రయత్నభంగముచేతనో, మనకున్న లేకవచ్చునని తలచినసంతోషము చెడిపోవుటచేతనో యుత్పన్నమవుచున్నవి. కాని యీశ్వరునియందు స్వయంభువైన సంతోషసంప్రాప్తిని సరాసరికలిగించునదే ప్రేమ. ఈశ్వరప్రేమయే యట్టిసంప్రాప్తి. అదే యానందశరీరము.

ఈయోగమునకు నీయోగమార్గమును మనప్రయాణమున నున్నయందువిషయములివి. ఇంకనుగొన్ని యితరవిషయములు మనుజుని బాధించునుగాని యవి యంతముఖ్యములుకావు. భక్తియోగము హృదయమునకు సంబంధించినది కాని బుద్ధికిసంబంధించినది కాదు. ఈమార్గమందు సంభవించుజ్ఞానము సహితము హృదయజనితమేకాని మేధోజనితముకాదు. భక్తిభావముల నిజతత్త్వము, వానిదుర్వ్యవస్థ, యుచితమైన యుత్తమస్వతసిద్ధ ప్రేమభావము దంతరించుట యీవిషయ

ములుమాత్రమే ముఖ్యముగా మొదటమనకు సంబంధించినవి. ఈశ్వరునకు జడాతీతమైన యాకారమున్నదా? రూపధారణశక్తి కలదా? రూపమే లేదా? ఇట్టిచిక్కు సమస్యలుకలవు. ప్రస్తుతము మనముచెప్పవలసినదేమనగా నీశ్వరుఁడు తనకుభక్తుఁడుకల్పించు సమస్తాకారములనంగీకరించును. వానిచేప్రేమతో భక్తునికలిసికొనుచున్నాఁడు. మనయాత్మనతనియాత్మతోఁ గలుపుటే భక్తికి ముఖ్యఫలము. గనుకనే కొన్నిమతములు కొన్నివేదాంతశాస్త్రములు జీవేశ్వరభేదము భక్తికి సదాయవసరమని చెప్పుచున్నవి. అట్టిభేదము లేకున్న భక్తిప్రేమలుండఁజాలవనుచున్నవి. కాని యొక్కఁడేయున్నాడని చెప్పువేదాంతశాస్త్రము భక్తిప్రేమ లజ్ఞానవిషయములనియు నజ్ఞానమున్నంతవరకు నుపయోగపడునుగాని భేదమునశించినప్పు డుండఁజాలవుగనుక త్యజింపఁదగినవనియుఁ జెప్పుచున్నది. ఉన్నవాఁడొక్కఁడే యనుమాటకర్థము మనమిట్లుచెప్పుదము. ప్రకృతిలోని సమస్తముదేవుఁడే. కానిదేవుఁడుప్రకృతిలోని సమస్తముకంటె యెక్కువైనవాఁడు. అప్పుడు ప్రకృతిలోనున్న యీశ్వరుఁడు మనుజుఁడు సర్వవ్యాపకుఁడైన యుత్తమేశ్వరుని యానందమును బొంది యనుభవించుటకుఁ బ్రేమసాధనము. ఎట్లైనను స్వతసిద్ధముగాఁ బ్రేమకు రెండుఫలములుకలవు. (1) ప్రేమించువాఁడును బ్రేమింపబడువాఁడును భేదమం దైక్యానంద మొందఁగలరు. వివిధయైక్యముల యానందమును వృద్ధిచేయు సమిష్టియైక్యానంద మనుభవించఁగలరు. (2) ఒకరితోనొక రేకమై యేకాత్మ కాగలరు. ప్రారంభించుట కీసత్యమేచాలును. కారణమేమనగా నది ప్రేమకు స్వతసిద్ధస్వభావము. ఈయోగమునకుఁ బ్రేమముఖ్యభావము గనుక నాప్రేమస్వభావానుసారముగా నీయోగసంసిద్ధియుండును.

——o——

# యోగసంకలనము.

## 43. అధ్యాయము.

## దేవునికి సంబంధించిన రాగములు.

యోగోద్దేశ మేమనగా మనుజునివ్యక్తి సామర్థ్యముల నన్నిటినో లేకగొన్నిటినో దేవునిపర మొనరించి యతని స్పర్శసంబంధైక్యములఁ బొందుటే. భక్తియోగమందు హృదయరాగము సాధనముగా స్వీకరింపఁబడినది. మనుష్యునకు నీశ్వరునకు మధ్యనొక మానుషసంబంధమును గల్పించి దానివలన నతనివైపునకు సదాతీవ్రముగాఁ బ్రవహించుచున్న హృదయరాగముల మూలకమున మానుషజీవుని యతనితోఁగలిపి దివ్యప్రేమానుబంధముతో నతనినివిడువక వృద్ధిఁబొందుటే యీయోగమునకు ముఖ్యధర్మము. తుదకది యేకత్వజనిత శుద్ధప్రశాంతము కాదు. ఏకత్వజనిత కాంత్యూరహిత చిత్తశక్తులుకావు. అదియీయోగమందు భక్తుఁడువెతకుచున్న యైక్యావేశ సంజనితానందము. ఈయానందముకొఱకు హృదయమును సంసిద్ధమొనరించెడు ప్రతిరాగ మీయోగమునకుఁ బనికివచ్చును. దానికిభంగకారియైన ప్రతి

విషయము ప్రేమవల్లఁ బుట్టినయైక్యము వృద్ధియై పరిపూర్ణమైనకొలఁది త్యజింపఁబడవలసినదే

మతమందుండు దైవపూజ సేవప్రేమలకు సంబంధించిన సమస్తరాగాదుల నీయోగ మంగీకరించును. ఇవి శ్రేష్ఠమైన విషయములు గాకపోయినను రాగస్వభావమును శిక్షించు విధానములుగా నంగీకరించుచున్నది. కాని హిందూదేశమం దీయోగమున కొకవిషయము మట్టుకు పనికిరాదు. కొన్నిమతములకేగాగ చాలామతములకు దేవుడన్నభయపడు మనుజుఁడే నిజమైనభక్తుఁడు. భయమనురాగ మొకవిధమైనభక్తికిఁ గొంతవరకుఁ బనికివచ్చును. తుదకది యీశ్వరునిశక్తి న్యాయధర్మపవిత్రతల యారాధనకిందకుఁ దేలుచున్నది. నైతికవిధేయతలోనికి దేవుఁడుసృష్టికర్త న్యాయాధిపతియని యతనియందు భయముతోఁగూడిన గౌరవములోనికిఁ దేలుచున్నది. దానియుద్దేశము నైతిక మతసంబాధమై యున్నది. భక్తునకంతగా సంబంధించినది కాదు. ఈశ్వరుఁడు కర్మనియామకుఁడు పరిపాలకుఁడని యతనియందు భక్తిచే ప్రేరేపింపఁబడిన కర్మేష్టికిసంబాధించినది. అవి దేవునిరాజుగా నెంచెను. న్యాయప్రవర్తనచే నంగీకరింపఁబడును. లేదా పాపమునకై యీశ్వరుఁడు పడుకోపమును నివారించఁగలమధ్యవర్తి యుఁడవలెను. లేకున్నయతని సింహాసనమును సమీపించఁజాలదు. ఒకవేళ మిక్కిలిసమీపించినను తనకును దానారాధించు నాగొప్పవస్తువునకును మధ్యభయజనితమైన దూరమునిలుపుకొనుచున్నది. భయములేని నమ్మకముతో శిశువుతల్లిని గౌగలించునట్టుల, ప్రియుఁడు ప్రియురాలిని గౌగలించునటుల పరిపూర్ణప్రేమ జన్యమైన సామీప్యైకత్వముతోఁ గౌగలించదు.

జనసమ్మతములైన పురాతనమతములయం దీదైవభక్తిఁ గౌర

ణమైన మాహాత్మ్యముకలదు. బ్రహ్మాండమందు మనుష్యునికంటె గొప్ప శక్తులున్నవని తెలిసికొనుటే యీభక్తికిఁగారణము. ఆశక్తుల కార్యవిధానము తెలియరాక, మనుజునియైశ్వర్యమునకు భంగకారులై తమకిష్టములేని పనులుజేసినప్పుడు దండించునని తలచుటేయీభీతికిఁగారణము. దేవతలన్నభీతికిఁ గారణము దేవునితెలిసికొనకపోవుటే. బ్రహ్మాండమునునడపు ధర్మములెట్టివో తెలియకపోవుటే. ఆభీతి యుత్తమశక్తులకు గ్రామకోపముల నారోపించుచున్నది. భూమియందు గొప్పవారికివలెనే యాశక్తులకు సహిత మిష్టాయిష్టములు, పీడించుకోపభావములు, మనుజుఁడువృద్ధిజెంది భౌతికహీనత్వమును విడిచి దివ్యస్వభావమొందుచున్న జూచి యోర్వలేకుండుట మొదలైనవి యారోపించుచున్నది. అట్టిభావములుండగా నిజమైనభక్తిరాదు. గొప్పవారినిజూచిన కొద్దివారికికలిగెడు మనోవృత్తికలుగునుకాని నిజమైనభక్తి రాఁజాలదు. ప్రాయశ్చిత్తములు పూజలు నివేదనలచేతను, లేకవారిచేనియమ్మింపఁబడిన చట్టములకు విధేయులైయుండి బహుమతులు శిక్షలు పొందవలసియున్నదను చిత్తవృత్తికలుగునుగాని నిజమైనభక్తి రాఁజాలదు. లేకబ్రహ్మాండాతీతమై బ్రహ్మాండమునకు మూలకారణమై దానిచట్టముల వ్యాపారముల నడుపునట్టి మహాశక్తివివేక ప్రకాశఘనతజూచిపొందునట్టి మిక్కిలివిధేయతతోఁ గూడినగౌరవము కావచ్చునుగాని నిజమైనభక్తికాదు.

దివ్యశక్తినిగూర్చి యీమూఢభావములు నిరాకరింపఁబడి యీశ్వరుఁడు దివ్యపరిపాలకుఁడు, సృష్టికర్త, బూమ్యాకాశములఁబాలించు న్యాయకర్త, తనచే సృష్టింపబడినవారికి మార్గప్రదర్శకుఁడు సహాయమిచ్చువాఁడు, రక్షకుఁడను భావముకలిగిన భక్తిమార్గము సమీపించినదగును. ఈగొప్ప దివ్యపురుషభావమునకుఁ జిరకాలము

నుండి మూఢవిషయము లనేకములుండెను. కొన్ని యింకను గలవు. ఈమూఢభావమునకు ముఖ్యకారకులు జ్యూ (Jews) మతస్థులు. వారిమూలకమున నది సమస్తప్రపంచమునకు వ్యాపించినది. దేవుఁడనగా ధర్మదేవతయని వారికి నమ్మకము. అతఁడు ప్రత్యేకమున్నాఁడవియుఁ గోపదారి, యోర్వలేనివాఁడు నిరంకుశుఁడు, కొన్నివేళల రక్తపాతము కాక్షించువాఁడని వారునమ్మిరి. దేవుఁడు స్వర్గనరకముల సృష్టించినాఁడని యిప్పటికి కొన్ని మతములవారు నమ్ముచున్నారు. మఱికొన్ని మతములు జీవులకు పాపము శిక్ష యిదివరకు నిర్ణయింపఁబడుటేగాక నిత్య నరకనివాసము సహితము మునుపే నిర్ణయింపబడెనని చెప్పుచున్నది. ఇట్టి యవివేకములైన మతవిషయిక యతిశయోక్తుల విడిచిపెట్టవలసినప్పటికి దేవుఁడు న్యాయాధిపతి న్యాయస్థాపకుఁడు, రాజుయను భావమసంపూర్తియైన మూఢభావమై యున్నది. ఏలననగా నదిముఖ్యమైన యంతరతత్వమును గ్రహించక బహిరంగతత్వమునే గ్రహించుచున్నది. అది యుత్తమతత్వమును మిక్కిలి సమీపించుట కభ్యంతరము కలిగించుచున్నది. అది పాపభీతిని యతిశయముగా వర్ణించి పాపభయమును వృద్ధిజేసి జీవున కపనమ్మకమును దౌర్బల్యమును భయమును బెంపొందించుచున్నది. ధర్మాచరణ పాపనిరాకరణములు బహుమానశిక్షలకొరకగుచున్నది. పరలోకమందవి ప్రాప్తించినను, నైతికధర్మమును నిరూపించు నుత్తమభావమునకుబదులు హీనమైనభయకామములపై నాధారపడునట్లు చేయుచున్నది. మతాచరణమును మానుషజీవునకు దేవుఁడే ముఖ్యమనక స్వర్గనరకములకుఁ బ్రాముఖ్యత కల్పించుచున్నది. మానసవృద్ధియందీ మూఢభావములు కొంతవరకుఁ బనిచేసినవికాని యోగికవి పనికిరావు. అవి యెట్టి సత్యమును వెల్లడించిన నాసత్యము బ్రహ్మాండముయొక్క వెలిధర్మముతో వికాసమొందుచున్న జీవుని వెలి సంబంధములఁ దె

లుపునేకాని దేవునకు జీవునకుంగల యంతర సంబంధములం దెలుపం జాలవని యాయోగి తెలుసుకొనుచున్నాఁడు. ఈయంతరసంబంధములే భక్తియోగమునకుం గావలసిన విషయములు.

కాని యిట్టిభావములనుండే భక్తియోగమును సమీపింపం జేయు కొన్నివికాసములు కలుగుచున్నవి. మొదటిది మన నైతికధర్మమునకు దేవుఁడే మూలకారణము, చట్టము ముఖ్యోద్దేశమను భావము పుట్టుచున్నది. దీనివల్లనే యుత్తమాత్మను మనస్స్వభావము పొందఁగోరుచున్నదో, యేచిత్తముతో మనచిత్తము లీనముచేయఁ బడవలెనో, నిత్యమైన యేధర్మశుద్ధ సత్యజ్ఞానసమర సత్వములోనికి మనస్స్వభావము పెరుగవలెనో యవనివైపునకు మన మాకర్షింపఁ బడవలెనో యట్టివాఁడీశ్వరుఁడను జ్ఞానము రాగలదు. ఈవిధముగాఁ గర్మయోగమును సమీపింతుము. ఈకర్మయోగము మన యీశ్వరభక్తికి యావశ్యకము. యెందుకనగా దివ్యచిత్తమే మనకర్మల కధిపతిగాఁ గనుపించుచున్నది. అది యేమిచెప్పునో మనముదానిని శ్రద్ధతో వినవలెను. అది ప్రేరేపించుదానికి మనము విధేయులమై యుండవలెను. దానివ్యాపారమే మన జీవితచిత్తములు చేయవలసిన ముఖ్యవ్యాపారములు. రెండవది యిందువలన సృష్టిలోని సమస్తభూతములఁ బ్రేమతోఁ గాపాడుతండ్రి దేవుఁడను భావము కలుగుచున్నది. అప్పుడు తండ్రి పిల్లలకుండు సంబంధ మీశ్వరజీవులకుఁ గలుగుచున్నది. అది ప్రేమజనితసంబంధము. దానిఫలము జంతుకోటియందు సోదరభావముత్పన్నమగుటే. ఇట్టియీశ్వరుని ప్రశాంతశుద్ధితేజముల మనము పొందవలెను. ఇట్టిప్రభువును కర్మలచే సేవలచే సమీపించవలెను. ఇట్టితండ్రి శిశువునలె ప్రేమతోఁ దన్ను సమీపించుచున్న జీవుని ప్రేమకుఁ బ్రత్యుత్తరమిచ్చుచున్నాఁడు. ఈవిషయములు భక్తియోగమున నంగీకరింపఁబడుచున్నవి.

ఇట్టివికాసముల మనము పూర్తిగా సంపాదించి వానిలోని యా ధ్యాత్మికార్థము తెలిసికొన్నతక్షణమే దేవుఁడన్న భయముకుఁ వ్యర్థమైయవ సంభవమగుచున్నది. ఫలాపేక్షలేక మంచికొఱకే మంచినిచేయు సంతతి వికాసము జీవుఁడు పొందనంతవరకు, తనపై నొకఁడున్నాఁడనియు నతని నికోపమునకు న్యాయతీర్మానమునకుఁ దాభయపడవలసిన యావశ్య కము కలదను వరకు దేవుఁడన్న భయము ముఖ్యముగా నుండును! మనము విజ్ఞానమొందినకొలఁదిఁ యీయుద్దేశముండదు కాని తత్సంబంధ మైన కల్లోలము వెనుకటివృత్తి కొంత వెనుకఁజిక్కి కొనసాగి చుండును. కాని యోగమును నైతికోద్దేశమట పలికెదోచునట్టి ధర్మ భావముకంటె వేరైనది. సాధారణముగా క్రియలు క్రమముగా నడు పఁబడుటకు నీతిశాస్త్రమొకవిధమైన యుపకరణము. కర్మప్రధాన ముగాఁ గలది. సరియైన కర్మ చేయుటకెట్లను నదే దానికిఁగల గొప్పస మస్యచిక్కు. కాని యోగికి కర్మ కర్మార్థము కాదు. అవి యంతము ఖ్యము కాదు. జీవుఁడు దేవునివైపునకు వృద్ధిఁజెందుట కొకసాధనము మాత్రమే. కాబట్టి హిందూమతగ్రంథములు కర్మప్రవాహము దేని నుండి ప్రవహించునో యట్టిజీవస్వభావమున కాధిక్యత కల్పించినట్లు కర్మస్వభావమున కంతయాధిక్యత కల్పించవు. జీవునిసత్యత్వము, భయ విరహితత్వము, ప్రేమ, దాక్షిణ్యమౌదార్యము హింసారాహిత్యము మొదలైనగుణముల కాధిక్యత కల్పించుచున్నవి. అట్టిగుణములచేఁ జేయఁబడు కర్మల కాధిక్యత కల్పించుచున్నవి. మనుష్యస్వభావము స్వతస్సిద్ధముగాఁ జెడుగనియు నట్టిచెడుస్వభావమున్నను దానికివిరుద్ధ మై సద్ధర్మమవలంభించ వలెనను పాశ్చాత్యుల ప్రాచీనభావము పూర్వకాలమునుండి యోగోద్దేశములలో శిక్షపొందిన హిందూమా నసమునకుఁ గడుదూరము. మనస్స్వభావము నెంతో తీవ్రతరముగా రాక్షసమై నరజీవితమును నడుపు హేతువైన తమోగుణములుండుటగాక శుద్ధమై

నసత్వగుణముసహిత మున్నది. దీనిప్రోత్సాహమే నీతిశాస్త్రమునకు న్నపని. దీనివల్లనే మనదివ్యగుణమును (దైవప్రకృతిని) వృద్ధిఁజేసిరాక్షసగుణములఁ దొలగింతుము. ఈభావములనుబట్టి దేవుఁడన్నభయపడు హీబ్రూవారి ధర్మతత్వముగాక దేవునిప్రేమించు నాస్తికశుద్ధత్వము, ప్రేమ, యౌదార్యము సత్యమహింస నైతికవృద్ధికిగమ్యస్థానములు. దీనికివిపులార్థమిచ్చి మాట్లాడిన దివ్యస్వభావ వికాసమే 'నీతిపురుష పరిపూర్ణత్వము. దేవుఁడే యుత్తమాత్మయనియు మార్గప్రదర్శకచిత్తమనియు, ప్రభువనియును, నరులుప్రేమించి సేవించవలసినవాఁడనియుఁ దెలిసికొనుటవల్ల నీనీతిపురుష పరిపక్వమురాఁగలదు. కోరఁదగినది దేవుఁడన్నభయముకాదు. అతనియందుఁ ప్రేమ, యతనినిత్యపవిత్రస్వాతంత్ర్యములు మనము కోరఁదగినవి.

నిశ్చయమునకు ప్రభుసేవకులఁ దండ్రికుమారులసంబంధములలో సహితము భయముప్రవేశించుచున్నది. వారు మానుషత్వములోనున్నప్పుడు మాత్రమే, యధికారము లొంగుబాటుశిక్ష వారియందుఁ బ్రబలినప్పుడు మాత్రమే, ప్రేమ యధికారమునకు వెనుకదాగినప్పుడు మాత్రమే యీభయము ప్రవేశించుచున్నది. ఈశ్వరుఁడుప్రభువైనప్పటికి నెవరిని శిక్షించఁడు. భయపెట్టఁడు. విధేయులుకమ్మనిబలవంత పెట్టఁడు. ఈశ్వరుని సమీపించునది మనుష్యుఁడే. సమీపించి వానిస్థితికి తన్నుస్వీకరించి లేవనెత్తమని యతనిమహాశక్తినిప్రార్థించుటకును, తనకించిత్స్వభావమునవంతముచే జయించి యానంద మొందుటకును, హీనస్వభావాహంకారముల నుండి విముక్తిగాంచుటకు సేవ ప్రసాదించమని యీశ్వరుని సమీపించువాఁడు జీవుఁడే. ఇట్టిసంబంధమునకు రహస్యము ప్రేమ. హిందువుల యోగశాస్త్రమందున్న చెప్పబడిన దాస్యవిధానమిదియే. ఈశ్వరుఁడు మిత్రుఁడనియుఁ

బ్రియుఁడనియుఁ జేయుసేవ గీతయందు. భక్తునిదనకు సాధనము కమ్మని
నిమాత్రము చెప్పిన సర్వేశ్వరుఁడు తానునేతయనియు మిత్రుడనియు
నుత్తమాత్మయనియుఁ జెప్పి తాను సర్వలోకేశ్వరుఁడేగాక సర్వభూ
తసుహృదుఁడనియుఁ బ్రకటించి యున్నాఁడు. ఈరెండుసంబంధము లుం
డకఁ దప్పదు. ఒకటిలేకున్న రెండవది పూర్తికాదు. సృష్టికర్తగాన
తనకు విధేయులు కమ్మనికోరెడిని తండ్రినాటి వాఁడుగాక దేవుఁడు
జీవైక్యయోగమును మిక్కిలిపేఁపించు ప్రేమభరితుఁడైన తండ్రియ
నవచ్చును. ప్రేమరెంటికి నిజమైనరహస్యము. పరిపూర్ణప్రేమయం
దుభయమునకు స్థానమంగీకరింపఁబడను. జీవున కీశ్వరసాన్నిధ్య మొక్క
దుట ముఖ్యాభిప్రాయము. భయము సదాయడ్డమై దూరమునుఁ
గల్పించును. ఈశ్వరశక్తిని జూచినప్పుడు కలిగెడు భయగౌరవములు
సహితము విభాగదూరముల సూచించును ప్రేమజనిత మైక్యమంద
వినశించును. అంతేగాక భయమధోప్రకృతికి నధోస్థితికిఁ జెందినది.
ఉత్తమాత్మను సమీపించి దానిసాన్నిధ్య మొందునప్పుడు భయము
ను దూరముగా విడిచిపెట్టవలసినదే.

ఈశ్వరుఁడు విశ్వమునకుఁ దల్లితండ్రియను భావము మఱియొ
కపురాతన మతభావమే హేతువుగాఁ గలద. ఈశ్వరుఁడు కోరికలని
చ్చువాఁడు యోగక్షేమకరుఁడు బహిరంతరావశ్యకములఁ దీర్చువాఁ
డని సమీపించుభక్తులు కలరని గీతచెప్పుచున్నది. నాభక్తుని యోగ
క్షేమముల వహించుచున్నానని ప్రభువుచెప్పుచున్నాఁడు. మనుష్యు
నికనేకలోపము లవసరములు కోరికలున్నవి. స్థూలప్రాణవిషయము
లేగాక మానసవిజ్ఞానవిషయమైన కాంక్షలుగలవు. గొప్పమహాశక్తి
బ్రహ్మాండమును పాలించుచున్నదని తనకుఁదెలిసినప్పుడు తనకార్య
సంసిద్ధికొఱకు సహాయముకొఱకు రక్షణకొఱకు ప్రార్థనద్వారా యీ

తన్ను సమీపించుచున్నాఁడు. ప్రార్థనద్వారా దేవుని సమీపించుటయో సాక్షాత్కారమునొందుటయో కనేకములైన భావములుండవచ్చు. అందు దేవుఁడు స్తోత్రములవల్లను ప్రార్థనవల్లను ప్రాయశ్చిత్తమువల్లను శాంతింపఁబడు నను నమ్మిక ముఖ్యమైనది. దేవుని యెట్లు సమీపించవలెనో దీనికి దెలియకపోయిన నీవిధముగా నీశ్వరునిపై పూనకముండవలెనట. మనమతమునకు ముఖ్యవిషయము. ఇది గొప్పసర్వసామాన్య సత్యముపై నాధారపడియున్నది.

ప్రార్థనకు ఫలమున్నదాఁ లేదాయని సంశయము కలుగుచున్నది. ప్రార్థనజ్ఞానశూన్యమై యనవసరమని యెంచఁబడుచున్నది. సర్వవ్యాపకచిత్తము తనయుద్దేశమును నెరవేర్చుచున్నది. అహంకారపూరితమైన మనుజుని ప్రార్థనవల్ల ప్రాయశ్చిత్తమువల్ల తనక్రియావిధానమును మార్చుకొనుట సత్యమే. బ్రహ్మాండక్రమమును దావిర్భవించుచున్న యతీతుఁడు సర్వజ్ఞుఁడుగాన యతనిమహాజ్ఞానమునకు జరుగవలసిన విషయమంతయు గోచరించియుండవలసినదే. మానుషప్రేరేపణతో నియామకముతోఁ బనిలేదు. ప్రపంచవిధానముతో నిర్ణయించునవి వ్యష్టిజీవులకోరికలు కావనుట నిజము. కాని యీ ప్రపంచ విధానముసహితము సర్వవ్యాపకచిత్తకార్యనిర్వాహకమైన ప్రకృతికి జడధర్మములనకు (Mechanical laws) పూర్తిగావశమై యుండలేదు. శక్తులకు, బలములకు వశమైయున్నది. అట్టిశక్తిబలములలో మనుష్య[illegible]వకు, చిత్తమునకు, కాంక్షలకు, సమర్థతలకు స్థానము లేకపోలేదు. ఆచిత్తకాంక్ష, సమర్థతలు ప్రత్యేకరూపాంతర విశేషమే ప్రార్థన. దానిరూపాంతర విశేషములు మూఢమతులై జ్ఞానశూన్యములై, తెలివిమాలినవై తరుచుగాఁ గనుపించుచున్న [illegible] లక్షణములు కావు. దానిబలవత్తరమైన శక్తి శ్రద్ధములు [illegible] వ్యక్తిత్వదేవునితో సమీపించగలుగుట [illegible]

చిత్తకాంక్ష నమ్మకములకు నైక్యము తెచ్చుటే దానిశక్త్యర్థములు. మనచిత్తకాంక్షలు మనకున్న బలప్రయత్నానుసారముగాఁ బనిచేయగలవు. హీనప్రయోజనములకైన నుత్తమప్రయోజనములకైన నవి యుపయుక్తములవుచున్నవి. వానిని గొప్పశక్తులుగా నుపయోగించు శిక్షావిధానము లనేకములు కలవు. లేక సర్వవ్యాపక చిత్తానుసారముగా నవిపనిచేయఁగలవు. ఈశ్వరచిత్తము మానుషకాంక్షలకుఁ బ్రత్యుత్తరమిచ్చునని యీరెండవ విధానమునకుఁ దోఁచుచున్నది. ఆప్రత్యుత్తరము జడమై కర్తృత్వ శూన్యమైన యొకశక్తి ధర్మము తేవచ్చును. లేక నీరెండవ విధానమందు మానుషజీవుని దివ్యకాంక్ష నమ్మకములకు వ్యక్తితోఁ బ్రత్యుత్తర మిచ్చునట్లు వ్యక్తితో యోగక్షేమముల వహించునట్లు తోఁచవచ్చును.

ప్రార్థన మొట్టమొదట నిట్టిసంబంధమును హీనస్థితియందుఁ గలిగించుటకు సహాయపడుచున్నది. అహంకారపూరితమై భ్రమయుక్తమైన హీనస్థితియందది సమంజసముగానే తోఁచును. కాని తరువాత దానియందున్న నిజతత్త్వమును సమీపించఁగలము. అప్పుడుదానికి కోరినవస్తువ నిచ్చుట ముఖ్యముకాదు. సంబంధముమట్టుకే (మనుష్యజీవితమున కీశ్వరసంబంధమే) వ్యక్తితోఁ బరస్పర ప్రత్యుత్తరములే దానికి ముఖ్యము. విజ్ఞానవిషయమందు విజ్ఞానాన్వేషణమందీ వ్యక్తిగలసంబంధము గొప్పమహత్తుకలది. పూర్తిగా తన్ను దానమ్ముకొని చేయుప్రయత్నమునకంటె పోరాటలకంటె నెక్కువమహత్తు దీనికిఁగలదు. అదిపరిపూర్ణానుభవ జ్ఞానవృద్ధుల నివ్వఁగలదు. తుదకు ప్రార్థనతానిచ్చు గొప్పవిషయమందు లయమైపోవును. (నమ్మకము, చిత్తము, కాంక్షపూర్తిగా నుండగా నీప్రార్థనకంత ప్రాముఖ్యతలేదు.) లేక సంబంధజనితానందము కొంతకుంచిన నుండును. దానియర్థముల

నగా ప్రయోజనము లుత్తములవుచున్నవి. కాంక్షారహితమైన భక్తి జనించువర కీయర్థము లొకదానికంటె నొకటి యుత్తమస్థితి నొందఁ గలవు. కాంక్షారహితమైన భక్తియే ఫలాపేక్షలేని శుద్ధదివ్యప్రేమ.

ఇట్టి యీశ్వరభావమువల్ల శిశువునకుఁ దల్లిదండ్రులకు గల సంబంధములు, స్నేహితునకు స్నేహితునకుగల సంబంధములు జనించుచున్నవి. (1) దుఃఖములనగా బాధలనివృత్తి శాంతి విమోచనకొఱకు నీశ్వరుని సమీపించుచున్నాఁడు. దుఃఖనివారణకొఱకైనను కావచ్చును. దుఃఖస్థానమైన ప్రపంచనివాసము తొలగుటకైన కావచ్చును. (2) సహాయమునకు రక్షణకు ప్రబోధకు ఫలప్రాప్తికి జీవుఁడీశ్వరుని సమీపించుచున్నాఁడు (3) జ్ఞానప్రాప్తే ముఖ్యోద్దేశమగునేని యీశ్వరుఁడు జ్ఞానసూర్యుఁడుగాన బోధకుఁడు, గురువు, జ్ఞానప్రదాత యని సమీపించిన సమీపించవచ్చును. ఈత్రివిధభక్తులు గీతలోఁ జెప్పఁబడిన నాలుగుతరగతులలో (1) ఆర్త (2) అర్థార్థి (3) జిజ్ఞాసులను మూఁడుతరగతులవారు. ఈవిషయములలో నొకవిధమైన తరగతికలదు. కారణమేమనగా తండ్రియను సంబంధమందు తక్కువసామీప్యము, తీవ్రత, హృదయావేశము, స్నేహము కలుగుటచే పూర్ణైక్య మపేక్షించు యోగమందది విశేషించి కోరఁబడదు. దివ్యస్నేహితుఁడను సంబంధము మిక్కిలిమాధుర్యము సామీప్యముకలది. సమానత్వము లేకున్నను సమానత్వమునకు సామీప్యమునకవి యవకాశమిచ్చుచున్నది. అవి పరిపక్వముకాగా దానిప్రతిగ్రహణభావము డుగగా ఫలాపేక్షలేక ప్రేమేముఖ్యఫలముగా నది లీలావిలాసార్థము తనతో నాడుకొను సహచరుని యబాధ్యమై యానందకరమైన సంబంధముగా మారుచున్నది. మిక్కిలిసామీప్యము కలది తల్లికిని పిల్లకును గల సంబంధము. మతావేశము తీవ్రమై హృదయమునుండి తీవ్ర

ముగా పుట్టినపు డీసంబంధము మిక్కిలిపనిచేయుచున్నది. జీవుఁడుతన సమస్తకోరికలతో బాధలతో జగన్మాతను సమీపించుచున్నాఁడు. తనహృదయప్రేమను వర్షించుట కీదివ్యమాత సహిత మపేక్షించు చున్నది. జీవునియం దిట్టి సిద్ధమైన ప్రేమస్వభావముండబట్టియే యీ జననిని సమీపించుచున్నాఁడు. ప్రపంచమందు మరలమరల యేగృహమునకుఁ బోఁజూతుమో యేవక్షమందు విశ్రాంతిఁ బొందఁగలమో యట్టిగృహవక్షముల యీప్రేమ చూపించుచున్నది.

కాని గొప్పయుత్తమసంబంధము సాధారణ మతవిషయమైనది గాక యోగసారమైయున్నది. ప్రేమస్వభావజనిత మైనది. అదిప్రియుఁడు ప్రియురాలికిఁగల సంబంధమువంటిది. ఈశ్వరునితో నైక్య మొందవలెనని జీవునకు కోరికయున్నచోటనెల్ల నీదివ్యధ్యానప్రేమ నంగీకరించని మతములయందు సహితము ప్రవేశించుచున్నది. ఇందుఁ గోరబడునది యొకప్రేమయే. ఇందుభయపెట్టునది యొకప్రేమభంగమే. ఇందలిదుఃఖము వియోగమువల్ల జనించినదుఃఖమే. ప్రియునకితరవస్తువు లేవియుండవు. ఒకవేళనుండిన నవిప్రేమజన్యములేగాని ప్రేమలక్షణములు ప్రేమించువస్తువులుకావు. ప్రేమస్వతసిద్ధముగా పుట్టునది. స్థితియం దేకత్వముచేతను భిన్నవ్యక్తితో వేరువేరుగానున్నను జీవులహృదయమం దేకత్వభావముచేతను ప్రేమజనించుచున్నది. కాబట్టి యీసమస్తమైన యితరసంబంధములు ప్రేమకొఱకే స్వతసిద్ధమైన యవ్యాజమైన యానందస్థితిని పొందుచున్నవి. కాని యవికాంక్షలవల్ల జనించి కాంక్షలలోనే తుదకు తమవిలాసములవల్ల కొంతతృప్తిని గాంచుచున్నవి. కానియిందలిప్రారంభముప్రేమ. అంత్యముప్రేమ. పూర్ణోద్దేశముప్రేమ. వశముచేసుకొని పొందవలెనని కోరికయుండుట నిజమేకాని స్వతసిద్ధమైనప్రేమవల్ల నిదిసహితము జయింపఁబడుచున్నది. భక్తునకుండు ముఖ్యకోరిక యేదనగా తనభక్తియెన్నటికిని నశించక

తగ్గక నుండుటే. స్వర్గమివ్వమని యతఁడడుగఁడు. జన్మరాహిత్యమును కోరఁడు. ఇతరమేమికాంక్షింపఁడు. తనప్రేమ పరిపూర్ణమౌనటుల నిత్యమౌనటులఁ గోరును.

ప్రేమయనగా హృదయతీవ్రము. అది రెండువిషయముల నన్వేషించుచున్నది. (1) నిత్యత్వము (2) తీవ్రము. ప్రియునకుఁ బ్రియురాలికి నుండుసంబంధమందు నిత్యత్వతీవ్రతాన్వేషణములు స్వతస్సిద్ధములై యాత్మప్రేరితములై యున్నవి. పరస్పరస్వాధీనమును ప్రేమ వెతకుచున్నది. స్వాధీనముచేసికొను కాంక్షయనగా భిన్నత్వమేగాన దానినివిడిచినప్పుడేకత్వమునకై వెతకుచున్నది. ఈప్రేమయందే యేకత్వభావము అనగా రెండుజీవులుకలిసి యొకటియగుట. దానిముఖ్యకోరిక సంతృప్తి. ప్రేమసౌందర్యమును కోరును. ఈప్రేమయందు సౌందర్యకాంక్ష. సౌందర్యరాసియగు నీశ్వరుని దర్శనస్పర్శ నానందములయందు నిత్యము తృప్తిఁగాంచును. ప్రేమ శిశుతుల్యమైనది. అదియానందము కొఱకు వెతకుచున్నది. ఈప్రేమయందది హృదయవ్యక్తియొక్కయు మన సమస్తస్థితి వ్యక్తియొక్కయుఁ బరిపూర్ణానందావేశమును గాంచఁగలదు. ఈశిశుసంబంధము మనుష్యునకు మనుష్యునకుఁగలిగి తీవ్రత జెందినను తృప్తివహించఁజాలదు. ఈశ్వరునియందే యది నిజమైనతృప్తి గాంచఁగలదు. కాబట్టి ప్రేమయందే మనుష్యరాగముల వైవపర వెలుండించుట కర్థముఁకలిగి సత్యము కనిపెట్టబడును. మనుష్యప్రేమ యాసత్యమును సూచించుగుర్తు. దానిముఖ్యప్రేరేపణలు దివ్యత్వమొందిలేవనెత్తఁబడి యానందమందుఁ దృప్తిగాంచును. ఆయానందమునుండే మనజీవిత ముత్పన్నమౌచున్నది. ఏకత్వమువల్ల దివ్యస్థితియొక్కయానందమందు మరల నాయానందమునే జేరుచున్నది. అచ్చట ప్రేమ పరిపూర్ణమై నిత్యమై శుద్ధమైయున్నది.

# యోగసంకలనము

## 44. అధ్యాయము.

## భక్తిమార్గము.

ఈశ్వరునిపై జీవుఁడు పడుపరితాప మెంతవిపులమై యుండునో భక్తి యంతవిశాలమైయుండును. ఆయీశ్వరునికొఱకు మనస్సీమ కాంక్ష లెంతతీవ్రమై యుండునో భక్తియంతధారాళమై యుండును. కాబట్టి భక్తికొక క్రమవిధానము స్థాపించుటకు వీలులేదు. రాజయోగమువలె మానసికశాస్త్రమునుబట్టిగాని, హఠయోగమువలె మానసికస్థూల శాస్త్రమునుబట్టిగాని యదిస్థాపించుటకు వీలులేదు. సర్వసాధారణమైన జ్ఞానయోగమునవలె కేవల మానసికవిధానమునుబట్టి ప్రారంభించుటకు వీలులేదు. అది వివిధసాధనముల నాధారముల నుపయోగించఁగలదు. మనుజుఁడు క్రమవిధానచట్టము కోరువాఁడగుటచే నీయుపకరణముల స్వీకరించియొక క్రమపద్ధతి నేర్పరుచుకొనవచ్చును. అట్టివివిధభేదములఁ జెప్పవలెనంటె దైవసాన్నిధ్యమిచ్చు లెక్కకు మారిన మతభేదముల పరిశీలించవలసియుండును. కానిమిక్కిలి సాన్నిధ్యమును పొందించు భక్తియోగమునకు చతుర్విధానములు కలవు. (1) దేవుని నన్వేషించుటలో జీవునకుఁగల యపేక్ష. అతనికొఱకు రాగపరితాపము. (2) ప్రేమజనితసుఖము. దేవుఁడుతిరిగి ప్రేమించుట.

(3) ప్రేమావేశమునఁ బుట్టిన యానందము. అట్టి యానందవిలాసము (4) మహానందదాయకుఁడైన ప్రియునితో నిత్యముభోగించుట. ఈవిషయములు విభజించుటకుగాని క్రమవిధాన మిచ్చుటకుగాని సాధ్యములుకానివి. మిక్కిలి సులభమైనవి. కాని సిద్ధిపొందుటకివి మెట్లనిమాత్రము చెప్పినఁ జెప్పవచ్చును. భక్తికిసాధనములని చెప్పినఁ జెప్పవచ్చును. సాధనానుభవములని చెప్పినఁజెప్పవచ్చును. పరిపూర్ణయోగమందు భక్తికిసాధన మెచ్చటనో దివ్యజీవితవిషయములతో వీనికెట్టి సంబంధముకలదో యోచించకపూర్వమే యీచతుస్సాధనముల విపులముగాఁ జర్చించవలసియున్నది.

దివ్యజ్ఞాన మింకను బొందనట్టియుఁ దనలో దివ్యప్రేమాకర్షణల నిప్పుడే గ్రహించుచున్నట్టియు జీవమానసముల నుత్తమస్థితిలోనికి మార్చునదే యోగము. ఈమార్పువల్ల రాగములయందు మొదటకలుగునది గౌరవమే (Adoration). ఈగౌరవము సర్వసాధారణమతమందు బహిరంగారాధనరూపమొందుచున్నది. ఆయారాధనవెలిపూజావిధానమును గల్పించుచున్నది. సర్వసాధారణముగా నిట్టివిషయ మావశ్యకమే. సాధారణజనము స్థూలమానసముకలవారు. స్థూలవిగ్రహము లేకున్న దేనిని దెలియఁజాలరు. స్థూలకర్మ జనితశక్తిచేతనె శరీరసదాసిచే తాముజీవించుచున్నారని యెఱుఁగఁజాలరు. తాంత్రికసాధనమునందు వివిధసోపానము లిచ్చుటయొప్పియున్నది. తాంత్రికశిక్షావిధానమందు గ్రిందిమెట్టు, పశుమార్గము. అదేస్థూలమార్గము, కేవలబహిరంగమైన యర్చనవిధానము క్రిందిమెట్టుమాత్రమే. మతమునందు శ్రేష్ఠమైన యోగము 'మాటయట్లుండనిమ్ము' నిజమైనమతము సహితమెప్పుడుకలుగుననగా నీవెలిపూజ మనస్సునకుఁదోచినదానితో పోలియున్నప్పుడే. ఈలోనివిధేయ

ర్యాన్వేషణము, బహిఃకార్యమందీశ్వరునను కరించుటగా మారుచు న్నది. రెండవది యీశ్వరునకు విరుద్ధమైనదానిని తొలగించుట, మన కునీశ్వరునకు సాదృశ్యము కలిపించును. అంతరార్చనకు వెలిపూజ తో నెట్టిసంబంధముకలదో యీశ్వరసాదృశ్యాభివృద్ధికి వెలినైతికజీవి తముతో నట్టిసంబంధము కలదు. అదితుదకు సాదృశ్యముక్తియందు సమాప్తమొందించుచున్నది. అధోస్వభావమును త్యజించి దివ్యస్వభా వముగా మారుచేయది;—

అర్పణపరిపక్వమొందగా సమస్తమీశ్వరునకు నివేదించుట యగును. కాబట్టి మనభావములం గర్మలనర్పించుటే. ఇచ్చటంభక్తి యోగము కర్మజ్ఞానయోగముల ముఖ్యాంశముల స్వీకరించుచున్నది. కాని యాస్వీకారము తనకనుగుణ్యమైన పద్ధతిని గ్రహించుచున్నది. అవిజీవితకర్మలమాత్రమే యీశ్వరునకర్పించుటయగును. కాని ప్రేమ నర్పించుట యీశ్వరేచ్ఛకనుగుణ్యముగా చిత్తమునుమార్చుటకంటె యెక్కువైనది. భక్తుఁడు తనజీవితమును తన్నుతనకున్నదానిని దానే యుదాసిని యీశ్వరున కర్పించుచున్నాడు. ఈయర్పణ సన్యాసస్వరూ పము వహించవచ్చును. అప్పుడతఁడు సర్వసాధారణ మానుషజీవిత మును త్యజించి తనకాలమును ప్రార్థనకుస్తోత్రమునకు పూజలకుమాత్ర మే వినియోగించును. లేక సన్యాసమునకు సంబంధించిన ధ్యానము నకు వినియోగించి తనకున్నవాని నన్నిటినివిడిచి భిక్షుకుఁడై యీశ్వ రునిముట్టుకే కలిగియుండును. సమస్తకర్మల త్యజించి యీశ్వరసంధా నమునకు తద్భక్తులతో సంధానమునకు సహాయపడు కార్యములమ ట్టుకు నిలుపుకొనుచున్నాఁడు. సన్యాసమనుకోటలో భద్రముగా నిలిచి దివ్యతమమైన ప్రేమదయా దాక్షిణ్య ప్రవాహజనిత మాను షసేవను చేయుచున్నాఁడు. కాని పరిపూర్ణయోగ నుగుణ్యమై విపు

తకు నీయధ్యాత్మికగౌరవమున కవితోడ్పడుచున్నది. దానిబహిరంగరూప మవుచున్నది. సాధారణజీవితమునఁ దగిలియున్న మానసములలాగి దానివైపునకుఁ ద్రిప్పి సదాజ్ఞాపకము జేయుచున్నది. కానిదేవుఁడు గౌరవించి లోఁబడవలసినవాఁడను భావమున్నంతవరకు మనకు యోగము ప్రారంభముకాలేదు. ఐక్యము యోగమునకుముఖ్యము. యోగప్రారంభమనగా నీశ్వరునన్వేషించుట. అతనిస్పర్శసంగమస్వాధీనములకొఱకుఁ దపించుట. ఇదిసంభవించినప్పుడు గౌరవముసదా యంతఃపూజగా మారుచున్నది. మనల నీశ్వరాలయముగాఁ జేసికొందుము. మనయోచనలు భావములస్వేమనయొక్క నిత్యప్రార్థనారూపమొందుచున్నవి. మన సమస్తజీవితము బహిరంగపూజ, సేవలవుచున్నది. ఈనూతనజీవగుణ మీమార్పు వృద్ధికాగా భక్తుసమతమప్పుడు యోగమవుచున్నది. అదేవృద్ధినొందుచున్న స్పర్శము. అదేయైక్యము. దీనివల్ల వెలిపూజవిడిచిపెట్టమనికాదు. అది యాంతరంగికభక్తి యారాధనల బహిప్రవాహము. స్థూలరూపమవుచున్నది. జీవతరంగము వాగ్విగ్రహకార్యముగా బహిర్గతమవుచున్నది.

అర్చనగాఢమైన భక్తియోగముగా, ప్రేమపుష్పదళముగా నీశ్వరత్వమున కాత్మారోహణముగాఁ గప్పముగా మారకముందు ధాబలపడినకొలది యర్పింపఁబడు నీశ్వరునికి నాత్మసమర్పణమును వృద్ధిచేయవలెను. ఈయర్పణకు ముఖ్యవిషయమేమనగా నీశ్వరస్పర్శమునకుఁ ప్రవేశమునకు హృదయమం దీశ్వరావిర్భావమునకు తగునట్లుతన్ను దా శుద్ధిచేసికొనవలెను. ఈశుద్ధి నీతికిసంబంధించియుండవచ్చును. కాని యది కేవల నీతిపరుఁడుచేయు ననింద్యమైన కర్మాన్వేషనము మాత్రమేగాక తనలో మనలో నీశ్వరుఁడున్నాఁడనుభావము నకు విరుద్ధమైన సర్వమును తొలగించుట. మొదటిది యనగా నిర్దుష్టకా

లమైన యాత్మార్పణముకలదు. అది సమస్తజీవితము బ్రహ్మాండము పూర్తిగా నీశ్వరవిలాసమని యొప్పుకొని తనసమస్తస్థితి నతనికి నర్పించుచున్నది. తన్ను తనకున్న సమస్తము తనదిగాక నీశ్వరునిదేయని సమస్తకర్మల నతనికర్పించుట. దీనివల్ల నంతర్బహిర్జీవితములఁ బూర్తిగా నర్పించుట యగును. ఇదే సర్వోత్తమైన యాత్మార్పణము.

ఈశ్వరునకు భావముల నర్పించుటసహితము కలదు. మనమర్చించు వస్తువునందు మనస్సునిలుచుటకు మనము మొదటచేయు ప్రయత్నమిదియే. స్థిమితములేని మానస మితరవిషయములందు లగ్నమైయుండుట స్వభావసిద్ధము. పైకెక్కింపఁబడినప్పటికి ప్రపంచముచేఁ గ్రింద కీడ్వఁబడుచున్నది. కాబట్టి యర్చించువిషయమందే ముఖ్యముగాలగ్నమై యితరవిషయముల కంతప్రాముఖ్యత కల్పింపకుండుటే యీభావార్పణమునకుగల ప్రయోజనము. ఈమనోనిలకడ తరుచుగాప్రతిమసహాయమునను ముఖ్యముగా నామమంత్ర సహాయమునను గలుగుచున్నది. విధానమేర్పరుచువారు మానసశ్రద్ధాద్వారము నన్వేషించుటకు మూఁడుమెట్లుకలవని తలచుచున్నారు. (1) ఈశ్వరనామగుణముల వానికథల సదావినుచుండుట (2) ఆనామగుణములగాని యీశ్వరస్వరూపమునుగాని సదామననము చేయుట (3) వానియందు సదా నిధిధ్యాసకలిగియుండుట. దీనివల్లఁ బరిపూర్ణానుభవముకలుగుచున్నది. ఏకాగ్రత తీవ్రమైనకొలది దీనివల్ల సమాధివచ్చుచున్నది. సమాధియనగా నానందపరవశము. దీనియందు బహిరంగవిషయములనుండి వ్యక్తి మరలిపోవుచున్నది. కాని యిదంతయు నచింతితముగా తనంతఁదాఁ గలుగుచున్నది. అన్నిటికంటె ముఖ్యాంశమేదియనగా నర్చించువస్తువునకు మనోభావముల శ్రద్ధతోనర్పించుట. జ్ఞానమార్గసంబంధమైన విచారణతో సదిపోలియున్నను దీనితత్వమందు

భేదముకలదు. స్వభావమందది ప్రశాంతముతోఁ గూడిన విచారణ కాదు. ఆవేశముఖమైన విచారణ. ఈశ్వరస్థితిలోఁ బ్రవేశించుటకది ప్రయత్నించదు. కాని యీశ్వరుని మనలోనికిరప్పించి యతనిసాక్షాత్కార స్వాధీనములచే సంభవించు నావేశమందు మనలలయమొనర్చుచున్నది. దానియానంద మైక్యమువల్లపుట్టు ప్రశాంతత్వముకాదు. సంయోగమువల్ల సంభవించు పరవశము. ఇందుసహితము వ్యష్టిరూపమైన నాత్మార్పణ ముండవచ్చును. దానివలన తుదకీపరవశ సిద్ధికై సమస్తేతర జీవచింత విడువఁబడుచున్నది. తరువాత నీపరవశ మితర లోకములందు నిత్యమవుచున్నది. లేకనిందు సమష్టిరూపమైన యర్పణముండవచ్చును. దానియందు సమస్తచింత లీశ్వరభరితములై యుండును. జీవయాత్రకు సంబంధించిన పనిపాటలయందు సహితము ప్రతిభావమతని జ్ఞాపకము చేయుచుండును. ఇతరయోగము లందువలెనే యీయోగమందు సహితము మనుజుఁడు సమస్తమందు సర్వస్థలములలో నీశ్వరుని జూడఁగలఁడు. తనయీశ్వర పరిజ్ఞానమును తనసమస్తాంతర బహిఃకార్యములపై వర్షించుచున్నాఁడు. ఇందు సర్వమురాగ సంబంధమువల్లఁ బుట్టినశక్తిపై నాధారపడి యున్నది. కారణమేమనగా పరిపూర్ణాత్మార్పణము పరిపూర్ణ స్వాధీనము ప్రేమచే సంసిద్ధి నొందుచున్నవి. సమస్తమందు నిండియున్న దివ్యప్రేమయొక్క బహిరాకారములే యీభావకార్యములు

ఇది సర్వసాధారణమైన విధానము. దీనివలన మొదటనేదో యీశ్వరభావముయొక్క యస్పష్టమైన యర్చనము ప్రేమను బోలి యుండునుకాని యోగమందుఁ బ్రవేశముకలిగిన కొలఁదియా యర్చన మంత సత్యమవుచున్నది. తీవ్రమైన దివ్యప్రేమానుభవ మవుచున్నది. ఇంతకముందు మించిన సమీపయోగము కలదు. అది మొట్టమొదట

నుండి ప్రేమపై యాధారపడి యున్నది. ఇతరవిధానములతోఁ బని లేకనే తీవ్రమైన బలముచేతనే సంసిద్ధి నొందుచున్నది. తక్కినవిషయములు వచ్చునుగాని, యవిగింజనుండి యాకులు పువ్వులు పుట్టినట్లే ప్రేమనుండి పుట్టుచున్నవి. తక్కినవిషయములు ప్రేమయొక్క యావిర్భావ సంసిద్ధులకు సాధనములు కానేరవు. అవి యిదివరకే జీవుని యందు వృద్ధిపొందుచున్న ప్రేమప్రసారములు. సాధారణ మానుష జీవిత విషయ లంపటుఁడైన జీవుఁడు సమీపవర్తియై కనుపించని వన నైపథ్యమునుండి దేవుని వేణునాదము వినబడుచుండగా దానిని పొందఁజాల నప్పుడా వేణుగానలోలుని వెంబడించి పట్టుకొని యనుభవించువరకు శాంతివహింపనప్పుడు జీవుఁడవలంబించు మార్గమిదియే. జీవహృదయాంతర్వర్తియై ప్రపంచ విషయములనుండి సమస్తసౌంద ర్యానంద స్థానమునకు మరలించు ప్రేమసారమిది. కోరఁబడిన యుత్తమవస్తువుపై నేకాగ్రతనొంది మానుషప్రేమకు సాధ్యమైన తీవ్రతకంటె నూరురెట్లు తీవ్రతవహించిన ప్రేమయొక్క సమస్తానుభవములవస్తలు రాగములు కోరికలీయ న్వేషణమందున్నవి. దానియందు సమస్తజీవితముయొక్క కల్లోలము కలదు. పట్టుఁబడని సాక్షాత్కారమువల్ల కలిగినప్రకాశము, హృదయముచే నాకర్షింపఁబడి యద్వితీయునికొఱకుఁ దృప్తిజెందని తపన, యేకాగ్రతకు భంగకారియైన సర్వమునుగాంచి పొందెడు తీవ్రియసమానము, సంసిద్ధిమార్గమందడ్డుపడు సర్వాభ్యంతరములవల్ల జనించు తీవ్రసంతాపము, ఏకరూపసంజనితసమస్త సౌందర్యానంద పరిపూర్ణ సాక్షాత్కారములుగూఁ గలవు. చింతనమందు నిమజ్జనవల్లఁ బుట్టిన సంతసము, కలియికవల్ల నాలింగసమునల్లఁ గలిగెడియానందము, వియోగదుఃఖము ప్రణయకోపము, విరహాశ్రువులు, పునస్సంధానముచే వచ్చునానందాతిశయము

మొదలైనవి యుండఁగలవు. లోనున్న వ్యక్తియొక్క యుత్తమకథకు రంగస్థలము హృదయమే-కాని యాహృదయము క్రమముగా నధ్యాత్మికమైన తీవ్రమైన మార్పునొందును. వికసించినకొలఁది కమలము వలె నాత్మను ప్రకాశింపఁజేయును. ఆప్రేమాన్వేషణ తీవ్రత్వ మెట్లు సాధారణమానుషరాగ శక్తికతీతమో యట్లే యాయానంద పరవశములు వాగ్మానసముల కతీతములై యున్నవి. ఏలననగా నది మనుజుని తెలివికి మించినది. దైవసంబంధమైన యానందము.

ఈదివ్యప్రేమకు హిందూభక్తిమార్గము బలవత్తరమైన రూపములఁ గల్పించినది. అవినిజమునకు కవికల్పిత సంకేతములు మాత్రముగాక సత్యనిరూపణము లవుచున్నది. అలంకారములు మాత్రమే యనక నది మానుషసంబంధముల వినియోగించి దివ్యపురుషుని గాంచుచున్నవి. కారణమేమనగా మానుషజీవునకు నాయుత్తమ సౌందర్యానందములకు దివ్యసంబంధములు కలవు. మానుషసంబంధముల సంపూర్ణములైనప్పటికి సత్యములై వానిని పోలియుండును. మఱియు నాయుత్తమ సౌందర్యానందము లనుభవాతీతములైన గుణములు మాత్రమేగాక నాయుత్తమపురుషుని దేహస్వరూపములై యున్నవి. భక్తునిజీవుఁడు ప్రాణయుక్తుఁడైన జీవునికొఱకు బరితపించుచున్నాఁడు. ఏలననఁ బ్రాణమునకు మూలము, భావోద్దేశస్థితులు కానేరవు. ఆ మూలమునిజమైన పురుషుఁడు. కాబట్టిదివ్యప్రాణప్రియుని బొందుటవల్ల సమస్తజీవితము తృప్తివహించును. జీవుఁడు తన్నుఁ దాఁదెలిసికొనుటలో సమస్తసంబంధ సంసిద్ధిఁ గాంచఁగలఁడు. గనుకనే వీనిలో నెద్దానివల్లనైన నన్నిటివల్లనైనఁ బ్రాణప్రియుఁ డన్వేషింపఁబడవచ్చును. ఎక్కువతీవ్రమైన వానిచే నెక్కువ తీవ్రముగా నన్వేషింపఁబడి యెక్కువ పరిపూర్ణపరవశముతోఁ బొందఁబడుచున్నాఁడు. కాబట్టి

తక్కినవట్లుండ జీవునియందే యంతర్ముఖమైన యేకాగ్రతవల్ల నన్వేషింపఁ బడుచున్నాఁడు. కాని తానావిర్భవించిన సమస్తస్థితులందు సహితము చూడఁబడి ప్రేమింపఁబడు చున్నాఁడు. స్థితిజనిత సమస్త సౌందర్యానందము లతని సౌందర్యానందములని పరిగణింపఁ బడుచున్నవి. సమస్తభూతము లందతఁ డాలింగనంబొనరింపఁ బడుచున్నాఁడు. అనుభవింపఁబడుచున్న ప్రేమపారవశ్యత సర్వవ్యాపక ప్రేమగా బహిర్గతమవుచున్నది. సమస్తస్థితి యామానంద ప్రసారమగుచున్నది. దానియాకారము సహితము వెలికిఁ గనిపించునాకారముకంటె వేరు విషయముగా మారుచున్నది. ప్రపంచముసహితము దివ్యానందలీలగా దోఁచును. ప్రపంచము దేనియందు లయమవుచున్నదో యని నిత్యైక్యవరప్రదాన స్వర్గము.

# యోగసంకలనము.

45. యధ్యాయము.

## దివ్యపురుషుఁడు.

భక్తిజ్ఞానములఁ గలిగియుండుటేగాక వానిఁగలుపునట్టి సాకలనయోగమందు దివ్యపురుషుఁడను సమస్య కష్టసాధ్యమై శ్రమకలిగించుచున్నది. ఆధునికభావ మీసగుణపురుషున కంతప్రాముఖ్యతనిచ్చుటలేదు. బహుముఖస్థితికి వెనుక నాభావమునకు నిర్గుణశక్తి మాత్రమేకనిపించినది. గూఢమైన సంభవముమాత్రమే కనిపించినది. అది సహితము నిర్గుణశక్తులవల్ల నిర్గుణధర్మమువల్ల సంభవించుచున్నది. కాని యీనిర్గుణవిధానమునకుఁ గట్టెదుట సగుణపురుషుఁడు ప్రాముఖ్యతలేని యస్థిరమైన యసంపూర్ణమైన తదనంతర విషయముగాఁ గనిపించుచున్నాఁడు. ఈశక్తి వ్యక్తికలదిగా భావించినప్పటికి నది గుణరహితమైనది. నిర్ణయింపలేనిది. నిజతత్వమందు గుణశూన్యమై యేమియూ లేనిది. కారణమేమనగా తదితరమంతయుఁ బ్రాముఖ్యతలేని కల్పితము. పురాతన హైందవ భావముసహితము కేవలవిరుద్ధమార్గమున నీసారాంశమునే నిర్ణయించినది. నిర్గుణస్థితే నిత్యమగు నాదిమసత్యమని భావించినది. సగుణపురుషుఁడు భ్రమయని మనోకల్పితమని తలచినది.

కానియీశ్వరుని సగుణరూపము నిజమైనసత్యమనియు భ్రమ కల్పితము కాదనియు నంగీకరించనియెడల భక్తిమార్గమే యుండదు. ప్రేమించువాఁడు ప్రేమింపఁబడునది లేకున్న ప్రేమయేయుండదు. మన సగుణరూపము భ్రమయన్ని, మనమారాధించు సగుణపురుషుఁడు సహితము భ్రమకుసంబంధించిన విషయమేయని నమ్మినయెడల ప్రేమార్చనలు నశించవలసినదే. తర్కమునకునిలిచి నిస్సందేహమైన సత్యముల హృదయము నిరాకరించవలసినదే. మనోకల్పితముగ నేదో యొక మిథ్యను సత్యదృష్టికి నిలువని యేదోయొక ప్రకాశమానమైన బ్రహ్మాండవిషయమును ప్రేమించి పూజింపవచ్చును. కాని మోక్షమార్గమిట్టి బుద్ధిపూర్వకముగాఁ దనంతటఁ దాఁగల్పించుకొనిన యసత్యముపై నిర్మించరాదు. భక్తుఁడిట్టి బుద్ధికి సంబంధించిన సందేహములఁ దనమార్గమున కడ్డురానివ్వఁడు అతనిహృదయము భవిష్యద్విషయముల సూచించుచుండును. అతనికవిచాలును. కాని పరిపూర్ణయోగ సాధకుఁడు నిత్యమైన యంత్యసత్యమును దెలిసికొనవలసినవాఁడు. తుదివరకతఁడు మిథ్యనుజూచి సంతసించవలసినవాఁడుకాఁడు. నిర్గుణము మాత్రమే నిలిచియుండు సత్యమేయైనయెడల స్థిరసంకలనము సాధ్యముకాదు. వాఁడప్పుడు దివ్యసగుణపురుషుని నొకసంకేతముగాను శక్తియుక్తమైన యసత్యముగాను గ్రహించవలెను. కాని తుదకు దాని నతిక్రమించి యంత్యజ్ఞానాన్వేషణమునకై భక్తిని విడిచిపెట్టవలసి యున్నది వాఁడు స్థితికిసంబంధించిన సమస్తసంకేతముల విలువలనంత స్థములవిడిచి నిరాకారసత్యమునే చేరవలసియున్నాఁడు.

మనము గ్రహించినంతమట్టుకు సగుణనిర్గుణము లీశ్వరుని రెండువైపులని మనము చెప్పియుంటిమి.అతనియందీరెం[illegible]వు. ఆరెండొకటి. మనముమాత్రము రెండువైపులనుండి చూచుచున్నాము

రెండుద్వారముల మనమందుఁ బ్రవేశించుచున్నాము. భక్తిప్రేరేపనల త్రేమసహజజ్ఞానముల మనమవలంబించునప్పుడే మానసికసంశయములు మనలభాధించకుండుటకై దివ్యైక్యానందమందవి మనలసమీపించకుండుటకై యీవిషయమును బాగుగాఁ దెలిసికొనవలసియుండును. అట్టియానందమందవి నిలువఁజాలవుకాని మనము మిక్కిలి విశేషముగా వేదాంతవిచారణలలో మునిగియుంటిమేని యవిదానిగుమ్మమువరకు మనవెంటరాగలవు. సత్యమును గ్రహించుటలో బుద్ధికి వేదాంతవిచారణమునకు గల హద్దులను బుద్ధివల్లఁగలిగెడి జ్ఞానానుభవమునకుండు హద్దులను దెలిసికొని యది యుత్తమ విపులజ్ఞానానుభవపరిపూర్ణత్వముకాదని చూచుటకట్టి సంశయముల సాధ్యమైనంతత్వరలోఁ బారఁదరుమవలెను. అధ్యాత్మికసహజజ్ఞానము (Spiritual Intuition) యుక్తాయుక్త వివేకముగల వివేచనాశక్తికంటె తేజోవంతమైనమార్గప్రదర్శి. అధ్యాత్మికసహజజ్ఞానము వివేచనద్వారమున మాత్రమే మనల సమీపించుటలేదు. మన యితరవిషయముల ద్వారా హృదయజీవితములద్వారా సహితము మనలసమీపించుచున్నది. పరిపూర్ణజ్ఞానమెట్టిదనగా సర్వమును స్వీకరించి వివిధసత్యముల సమన్వయించునది. బుద్ధిసహితము తనకున్నసామగ్రినే యుంటిపెట్టుకొనియుండక హృదయజీవిత సత్యములనంగీకరించి వానికిపూర్ణమైన యధ్యాత్మికవిలువలనిచ్చినయడల మిక్కిలిగాఢమైన సంతృప్తి దానికిఁ గలుగకపోదు.

వేదాంతవిచారణస్వభావ మెట్టిదనగా భావములే ప్రధానముగాఁ గలది. అట్టిభావములకు సంబంధించిన యొకవిధమైన యప్రత్యేకసత్యత్వమును వానికిఁ గల్పించుచున్నది. మనజీవితవ్యక్తులకు సంబంధించిన యాభావములయొక్క ప్రత్యక్షప్రతిపాదనముల నిరసిం

చు చున్నది. దాని పై ఖరీదె యెట్టిదనగా నీప్రతిపాదనముల (representations) సర్వసాధారణ విషయములక్రింద మార్చఁ సాధ్యమైనయెడల వానిని సహితము తుదకొకవిధమైన యప్రత్యక్షములుగాఁ జేయుచున్నది. కేవల బుద్ధిమార్గము జీవితమునకు వేరై పోవుచున్నది. వస్తువులఁ బరిశీలించుటలో నదియావస్తువుల వల్ల మనసగుణరూపమున నెట్టిఫలములున్నవో వానినివిడిచి వానిలోన సర్వసామాన్యమైన యే నిర్గుణసత్యమున్నదో దానికొఱకుఁ బ్రయత్నించుచున్నది. అట్టిసత్యమునే నిజమైనసత్యమనియు, నాసత్యముయొక్క స్థిరమైన యుత్తమ శక్తియనియుఁ దలఁచుచున్నది. కాబట్టి చివరకది సుతిమించి పరిపూర్ణ నిర్గుణత్వమును పరిపూర్ణ యప్రత్యక్షమును స్థాపించుచున్నది. పురాతన వేదాంతశాస్త్రము లిచ్చుట సమాప్తమొందినవి. అవిసర్వమును మూఁడపత్యక్షవిషయముల క్రింద తీర్మానించినవి (1) స్థితి (2) వ్యక్తి (3) ఆనందము. కాని మొదటిదానిపై నాధారపడియున్న కడపటి రెంటిని త్రోసివేయఁ బ్రయత్నించినవి. సర్వమును నిరాకారస్థితిలోనికిఁ జేర్చినవి. ఆస్థితినుండి యనంతనిత్య స్థిరత్వము తప్ప తక్కిన సమస్తవిలువలఁ బ్రతిపాదనములఁ బారఁదరిమినవి. కాని బుద్ధికి సాధ్యమైన మరియొకవిషయము కలదు. అతిబౌద్ధవేదాంతమం దుస్వీకరింపఁబడినది. బౌద్ధమత మాయాత్వస్థిరత్వము సహితము ప్రతిపాదనమనియే గ్రహించినది. దానిని సహితము ప్రత్యక్షము జేయఁదలచి యనంతశూన్యములోఁ బ్రవేశించినది. అదిశూన్యముకావచ్చును. నిత్యమైనయ నిర్వాచ్యము కావచ్చును.

హృదయజీవితములు పూర్తిగా విరుద్ధధర్మములు గలవని మనమెరుగుదుము. అప్రత్యక్ష్యనిర్గుణము వానికిఁబనికిరాదు. ప్రత్యక్షసగుణ పదార్థములతోనే యవిత్పృప్తిఁగాంచఁ గలవు. స్థూలమానస

విజ్ఞానవిషయము లేవైనను బరిగ్రహింపదగినవానితోనే యవితృప్తిం గాంచఁగలవు. మానసిక యప్రత్యక్షనిర్గుణము కొఱకు కన్వేషించుట వానియభిప్రాయముకాదు. ప్రత్యక్షసంభవము, వ్యక్తితో వశపరచుకొనుట, వస్తుసంజనితానందము కొఱకుఁ బ్రయత్నించుచున్నవి. అవి ప్రత్యుత్తరమిచ్చుట యప్రత్యక్షమానస సంతుష్టికి నిర్గుణస్థితికికాదు. పురుషుని యానందమునకు నతనికార్యమునకు, మఱిలోని పురుషునకు. వాఁడనంతుఁడుకాని కాకపోని యతనిశక్తులుసంతోషములు సత్యములే. కాబట్టి హృదయజీవితము లుత్తమునియనంతుని సమీపించునప్పుడు (సత్ లేకనిర్వాణ మనఁబడు) యప్రత్యక్ష నిర్గుణస్థితిగాని లేక స్థితిపోకపు టగానిపొందవు. స్థితిగలసత్ పురుషుని పొందుచున్నవి. వ్యక్తినిమాత్రమే పొందక వ్యక్తిగలపురుషుని, చైతన్యపురుషుని పొందుచున్నవి. ఊడుటవల్లఁ గలిగెడి కేవలనిర్గుణానందమును మాత్రమే పొందక ననంతానందమయుని యానందమయ పురుషుని పొందుచున్నవి. అవి నిరాకారస్థితియందు లీనమై వ్యక్త్యానందముఁ గోలుపోవు. ఒకదానియందె మూఁటిని స్థిరముచేయుచున్నవి. కారణమేమనగా స్థిత్యానందమే వాని యుత్తమశక్తి. వ్యక్తిలేకున్న నానందము పొందఁబడదు. తీవ్రమైన హైందవభక్తి మార్గమందు సకలసౌందర్య భరితుఁడు సమస్తానందభరితుఁడని వర్ణింపఁబడిన శ్రీకృష్ణవిగ్రహమున కర్థమిదియే.

బుద్ధిసహిత మీదారిననుసరించఁ గలదు. కాని యప్పుడది కేవలబుద్ధియనఁబడదు. తన కల్పనాశక్తిని తనకు సహాయ్యము తెచ్చుకొనుచున్నది. అది విగ్రహకారకుఁడగుచున్నది. సంకేతముల విలువల సృష్టించుచున్నది. అధ్యాత్మిక కళావంతుఁడు, కవి, యగుచున్నది. బుద్ధికిసంబంధించిన స్వచ్ఛమైన వేదాంతశాస్త్రము సగుణమును, దివ్యపురుషుని, బ్రహ్మాండముయొక్క యుత్తమసంకేతముని

యంగీకరించుచున్నది. దానినధిగమించి సత్యమును జేరుము. తుదకు నిర్గుణమును శుద్ధనిరాకారమును జేరుమువని చెప్పుచున్నది. దీనినిపూర్వపక్షముచేయు వేదాంతశాస్త్రము సగుణమున కాధిక్యత కల్పించుచున్నది. అది నిర్గుణమనగా నీశ్వరుని యధ్యాత్మిక భావముయొక్క పదార్థమనియు నాపదార్థమునుండే యతఁడు తనసచ్చిదానంద శక్తుల నావిర్భవింపఁ జేయుచున్నాఁడనియుఁ జెప్పుచున్నది. నిత్యమైన యాకారమునకుఁ జెందినతాత్కాలిక మార్పులు దేనియందు నశించుచున్నవో యానిరాకారమే నిర్గుణమని యది చెప్పుచున్నది. ఇచ్చట రెండుపేరేపణలు కలవని స్పష్టపడుచున్నది. పేరేపణయను శబ్దము బుద్ధికి నుపయోగించుటకు సందేహమైనయెడల నవిస్వభావసిద్ధముగా మనస్థితినుండు శక్తులని చెప్పవచ్చును. ఈశక్తులాసత్యమును తమకను గుణ్యముగా వర్ణించుచున్నవి.

బుద్ధిభావము లాబుద్ధివివేచనములు హృదయజీవితాభిలాషలు తమలో సత్యములఁ గలిగియున్నవి. ఆసత్యముల బోధించుటకివి సాధనములై యున్నవి. విజ్ఞానానుభవమున కీరెండు సరియైనవే. అవి రెండు తామన్వేషించుచున్న దివ్యపరిపూర్ణమునుఁ బొందుచున్నవి. కాని ప్రత్యేక మొకదానినే పట్టుకొనియున్నయెడల తమస్వతసిద్ధమై సగుణముల చేతను సాధనములచేతను బాధములఁ గల్పించు స్వభావముకలవి. మనపారిపుచిక జీవితమందు ప్రత్యేకము హృదయజీవితము లనే యనుసరించినయెడల ప్రకాశమానమైన ఫలములు రాకుండుట గాంచుచున్నాము. అదేవిధమున ప్రత్యేకము బుద్ధినే యనుసరించితిమేని సారములేనివి మర్మకులమో రసశూన్యులమైన శాస్త్రజ్ఞులమో కాఁగలము. ఆరెంటికి సమరసత్వము సరియైనసమాధానము కల్పించుటే మనమానసికమునకుఁ గార్యవిచారమున నుండు గొప్పసమస్య.

సమాధానముచేయు శక్తివెలిని సహజజ్ఞానముండు (Intuition) న్నది. బుద్ధికిపనికివచ్చు సహజజ్ఞానము కలదు. హృదయజీవిత ములకుఁ బనికివచ్చు సహజజ్ఞానముకలదు. దీనిలో దేనినైన బ్రత్యేక ము మనమవలంబించిన యడల మునుపటికంటె హెచ్చుమనకేమియు రాఁజాలదు. తక్కువగ్రహింపుగల యితరశక్తు లేవిషయములకై ప్ర యత్నించుచున్నవో వానినే యింకను భేదభావముతోనే యెక్కువ స్పష్టముగాఁ దెలిసికొందుము. స్థూలదేహమునకు సహితము స్వాంతస హజ జ్ఞానములుకలవు గనుకనది మనసమస్తభాగములకు సమానము గా నుపయోగ పడుచున్నది. కాబట్టి మనసహజ జ్ఞానము ప్రత్యే కవిషయముగాక పరిపూర్ణసత్యమును గ్రహించునట్టిది. మనసమస్త స్థితి సహజజ్ఞానమును మనము నిరాకరించవలసినదే. ప్రత్యేకించి ప్ర తిభాగములోనేగాక, నాభాగముల యొత్తములోనేగాక నీహోపక రణములకు వెలినియనంత సత్యమునకే స్వస్థానముకలదో యదే సహ జజ్ఞానమునకు స్వస్థానముగనుక నందుఁబ్రవేశించుటచే నీహోపకర ణాదుల సహజజ్ఞానమును నిరాకరించవలెను. అట్టియనంత సత్యమందు సమస్తస్థితులు తమయేకత్వమును దెలిసికొనుచున్నవి. (ఋతస్యస్వ దామి) పురాతనవేదములు (ఋతేనఋతం అపిహితం ధ్రువం దశశతా సహ తస్థతుస్ తదేకం) యని పాడిన భానమిదే. సత్యముచే స్థిర మైన సత్యముమరుగుపడి యున్నది. (అనగా సత్యసత్యము దీనిచేదా చఁబడినది. ఇచ్చటమనకు వచ్చుసహజజ్ఞానములు దానివే). అచ్చట వెయ్యికిరణములు కలిసియున్నవి. అది యేకమే.

అధ్యాత్మికసహజ జ్ఞానము సదాసత్యమునే పట్టుకొనుచున్నది. అది విజ్ఞానానుభవముయొక్క తేజోవంతమైన పూర్వగామి. అట్టియ నుభవమునకు గాకపోయినను దానిప్రకాశతయొక్క పూర్వగామి

కావచ్చును. మన యితరశక్తులు జేనిసి కనిపెట్టుటకు శ్రమపడుచున్నవో దానినది చూచుచున్నది. బుద్ధియొక్క యప్రత్యక్ష ప్రతిపాదనల స్థిరసత్యమును, హృదయజీవితముల యసత్యప్రతిపాదన లస్థిరసత్యమునది పొందుచున్నది. అసత్యము కేవలము దూరముగాఁ గనుపించు నప్రత్యక్షముకాదు. వెలికిఁ గనిపించు ప్రత్యక్షముసహితము కాదు. కాని యదివేరు. మనకుమానసికముగాఁ దోచురెండువైపులు దానికున్నవి. మనపరిపూర్ణ సహజజ్ఞానము, దానిభాగములు తమలో బోరాటమాని పైనుండి ప్రకాశింపఁ జేయఁబడినప్పుడు దేనిని గ్రహించుచున్నవోఁ యదే మన సమస్తస్థితికాంక్షించు నద్వితీయసత్యము. నిర్గుణము సత్యమే. సగుణముసహితము సత్యమే. అవి మానసిక వ్యాపారముచేఁ రెండువైపులనుండి చూడఁబడుచున్న యొకసత్యమే. వేరువేరుగా నవి సత్యమును వెల్లడింపలేవు. వానిలో దేనిచేతనైన సత్యమును సమీపించఁగలము.

ఒకవైపునుండి చూడఁగా నిర్గుణభావము పనిచేయుచున్నట్లు కనుపించును. తనపనినిమిత్తము యోచించుచున్నాఁడను భ్రమను సృష్టించునట్లు కనుపించును నిర్గుణశక్తి పనిచేయుచుఁ బనిచేయుచున్నాఁడను భ్రమను సృష్టించినట్లు కనుపించును. నిర్గుణస్థితి పనిచేయుచు వ్యక్త్యానందములుగల సగుణపురుషుఁ డున్నాఁడను భ్రమను సృష్టించినట్లు కనుపించును. రెండవవైపునుండి చూడఁగా భావముల వెల్లడించుచున్నది యోచకుఁడనియు నతఁడులేకున్న నాభావములుండఁజాలవనియు, మఁ సర్వసాధారణ భావము యోచకునిస్వభావశక్తి సంకేతమనియుఁ గనుపించును. ఈశ్వరుఁడు చిత్తముచేతను, మహాత్త్వముచేతను, శక్తిచేతను దనకుఁ దావెల్లడగుచున్నాఁడనియు, నున్నవాఁడు సచ్చిదానందముల సమస్తసంపూర్ణ రూపములందు వానిభాగములం

ద్ము, పరోక్షాపరోక్షాకారములందుఁ దనకుఁదా వ్యాపించియున్నాఁడ నియుఁ గనుపించును. ఈసంగతులగూర్చి మనకున్న సాధారణాభిప్రా యము లతనికి స్వభావసిద్ధమైన త్రివిధశక్తులగురించి మనముచేయు మానసిక ప్రతిపాదనములనియుఁ గనుపించుచు. ఇప్పుడు సమస్తనిర్గు ణము భ్రమగాఁ దోఁచును. దానిప్రతిస్థితి ప్రతిభాగము ద్వితీయపు రుషుని ప్రాణశక్తి వ్యక్త్యానందముల కంటె వేరుకాదనియు నాయద్వి తీయుఁ డొకఁడేయయ్యు లెక్కింపలేని పురుషులనియు ననంతమైనవా నియు నాత్మవ్యక్తి యాత్మవికాసముగల పురుషుఁడనియుఁ దోఁచును. ఈరెండుమతములు సత్యములే. కాని మనమానసిక విధానములు తెచ్చిపెట్టిన భ్రమయను భావమును బారఁదరిమి వానికిసరియగున యాధిక్యతల నివ్వవలసినదే. పరిపూర్ణాన్వేషకుఁ డీరెండుమతముల చేత నొకసత్యమునే చేరఁగలఁడని తెలిసికొనవలెను. ఒకటికొకటి కట్టఁబడి రెండుసమానాంతర రేఖలపైఁ బ్రయాణము చేయుచున్న చక్రములమీఁదఁ గూర్చున్నవానివలె నొకసత్యమునే యేకకాలమునం దో ముందువెనుకగనో చేరునని తెలిసికొనవలెను. ఆసమానాంతర రేఖలు మానసతర్కమునకు విరుద్ధముగా తమస్వకీయ యేకత్వాను సారముగా ననంతమందుఁ గలియుచున్నవి.

ఈవిధముగా దివ్యపురుషుని మనముపరిగణింపవలెను. సగుణ మనగా బాధములు, ప్రత్యేకత్వముగల నేదోబహిర్విషయమని మొదట మనమనుకొందుము. సగుణదేవుఁడన్న సత్త్వసంపూర్ణ లక్ష ణములుగల వాఁడనే మనకుఁదోఁచును. మనవ్యష్టిమూర్తి సహితము మొట్టమొదట ప్రత్యేకప్రాణియని బాధయుక్తమైన మనోదేహాప్ర కృతియన్ని, మనము ప్రస్తుత మేమైయుంటిమో యాస్థిరపడిన పదార్థ మని తోఁచును. నిజమున కది సదామారుచున్నను స్థిరమను భావము

నిరూపించుటకుఁ దగినంత స్థిరస్వభావముండుఁ గలదు. దేవుఁడు సహితే మట్టిపురుషుఁడే యని భావింతుము. శరీరములేని పురుషుఁడని మాత్రము భావింతుము. అతఁడు ప్రత్యేకపురుషుఁడనియు మనకంటె వేరనియు కొన్నిగుణములతో నున్నస్వభావమానసములు గలవాఁడనియు భావింతుము.మొదట మనయాదిమ భావమునకు దైవమనగానే సంగతి సందర్భము స్థిరములేని చపలుఁడని తోచినది. వృద్ధిగాంచి సమానుష స్వభావమే యతనికారోపింపఁబడినది. కాని తరువాత నతనిని దివ్యసగుణమూర్తి మిక్కిలిస్థిరపడిన విషయముని భావింతుము. తక్కిన యితరగుణముల విడిచిపెట్టి యేగుణములు దివ్యములు గొప్పవియనుకొందుమో వానినే వానికి నారోపింతుము. ఈలోపమే దయ్యమునకు తక్కినహీన గుణముల నారోపించుటకుఁ గారణమైనది. మనము చెడ్డవని తలచిన సమస్తము కల్పించుసామర్థ్యము మనుష్యునకారోపింతుము. లేక స్వభావమను శక్తినొకదానిని నిర్మించి దేవుని బాధ్యునిజేయుటకు మనకిష్టములేని సమస్తహీనగుణముల హీనకార్యముల దానికి నారోపింతుము. వృద్ధి కానుకాను దేవునకు మనుష్యమనోస్వభావముల నారోపించుట తగ్గి యతఁడనంతశక్తియని భావింతుము. కాని యింకను ప్రత్యేకపురుషుఁడనే మనభావన. అతనికిఁ గొన్నిస్థిరపడిన దివ్యగుణముల నారోపింతుము. దివ్యసగుణపురుషుఁడిట్టివాఁడని నిరూపింపఁబడినది. వివిధమతములయందు సగుణదేవుఁడింతిగా మారుచున్నాఁడు.

ఈసర్వమును పరిశీలించగా మొదటదేవునకు మనుష్యస్వభావమానసము లారోపణ చేయఁబడినవని తోచును. మనము ప్రత్యక్షమున ప్రపంచమందుఁ జూచుచున్నవిషయములకంటె భిన్నమై దేవుసగుణత్వము యీబుద్ధిభావ మాయారోపణము తెచ్చిపెట్టినదే. అట్టి

దానిని నిర్మూలముచేయుటకు వేదాంతనాస్తిక మానసమున కేమికష్టములేదనుట యాశ్చర్యకరముకాదు. సగుణదేవుని నిరాకరించి నిర్గుణశక్తిని సంభవము నంగీకరించిన నిర్గుణపురుషుఁడు కలఁడని, తక్కినసర్వము మాయసంకేతములుమాత్రమే నని కాలవ్యక్తియందుఁ దోఁచిన యస్థిరసత్యములు మాత్రమై లేనివని నిరాకరించిన నాశ్చర్యమేమియు లేదు. కాని యివన్నియు దేవుఁడొక్కఁడే యను మతమొసరించిన చైతన్యారోపణములు (Personification). ఇంతకంటె శ్రేష్టములు కానప్పటికి బ్రహ్మాండజీవితమున కెక్కువవిపులముగా సువ్యక్తముగా బ్రత్యుత్తరమివ్వఁజాలిన, పెక్కులు దైవములున్నారను మతములు బ్రహ్మాండమందుండు సమస్తమునకు దివ్యమూలకారణ మున్నదని గ్రహించినవి. కాబట్టి యనేక దివ్యపురుషులున్నారని యవిభావించినవి. ఆపురుషులకు వెనుక నిట్టిదని వర్ణింపవీలుకాని దేవత్వమున్నదని యస్పష్టముగా గ్రహించినవి. ఆదేవత్వమునకు సగుణదేవతల కెట్టిసంబంధమున్నదో యామతములకు స్పష్టముగా తెలియలేదు. ఈదేవతల బాహాటమైన యాకారములు మిక్కిలి మనుష్యస్వభావ మానసములఁ గలిగియున్నవి. కాని యధ్యాత్మిక విషయముల జ్ఞానముపృద్ధియైనకొలది యీవివిధ దేవతాస్వరూపముల ద్వితీయదేవత్వముయొక్క దివ్యసగుణరూపములని తోఁచినది. పురాతనవేద విభావములనే వెల్లడించినది. దేవుఁడు వివిధ దివ్యమూర్తులయందుఁ దనకుఁ దానావిర్భవించుచున్న యుత్తమ పురుషుఁడు కావచ్చును. లేక నిట్టి యాకారములుగాని మనుష్యునకు గోచరించు నిర్గుణస్థితి కావచ్చును. ఈరెండుభావము లధ్యాత్మికానుభవమునకు సత్యముగానే తోఁచుచున్నది. గాన వానిని సమన్వయించకనే రెంటిని నేకకాలమందు స్వీకరింపవచ్చును.

దివ్యసగుణపురుషుని గురించిన యీభావముల బుద్ధిచే బరిశోధించిన యెడల, మనధోరణి ననుసరించి, యవిమానసిక సంకేతములవుచున్నవి. ఊహాచే కల్పితమైన యసత్యములవుచున్నవి. మనవ్యష్టిభావమున కవివేరుగాఁ గనుపించును. అది మనమానుషత్వమునకు కేవలము విరుద్ధమని చెప్పవచ్చును. మనసగుణమూర్తి వంత్వమునకు కేవలము విరుద్ధమని చెప్పవచ్చును. కాబట్టి వానితో సంబంధముపెట్టుకొనుటకై యీయసత్యముల నీసంకేతముల స్థాపించవలసివచ్చెను. కాని మనము విజ్ఞానానుభవమునుబట్టి తీర్మానించవలెను. పూర్ణమైనవిజ్ఞానానుభవమున కివియసత్యములుగాఁ దోచవు. వానినిగురించి మనప్రతిపాదనలెంత యసంపూర్ణములైనప్పటి కవిసారాంశమందు దేవునిసత్యములుగానే తోచును. మనవ్యష్టి మూర్తిమంతమునుగురించిన మొదటిభావము సహితము కేవలము పొరపాటుకానేరదు. అది మానసికమైన పెక్కుపొరపాట్లతో నిండిన పైపై యసంపూర్ణభావమవును. గొప్పయాత్మజ్ఞానమునకుఁ దోచునది యేమనగా నాయాకారగుణశక్తులచే నిర్మింపఁబడి వానితో నేకీభావమొందిన నేననువ్యక్తికలిగి మొదటినుండి మనమేదై కనుపించుచుంటిమో యాప్రత్యేక నిర్మాణము మనముకామని తోచగలదు. అది క్రియారూపమున పరిణమించు మనవ్యక్తియొక్క తత్కాలికమైన పైపై కొంతభాగము మాత్రమే. లోన ననంతగుణములతో నిండిన ననంతస్థితిని మనముకనిపెట్టఁగలము. ఆయనంతగుణముల ననేకవిధములుగా కలుపవచ్చును. ప్రతిమిశ్రమము మనస్థితిప్రకటనమే. (Revelation). కారణమేమనగా నీసమస్తసగుణము పురుషుని యాత్మావిర్భావమే. అనగా నట్టి పురుషుఁడాత్మావిర్భావవ్యక్తి కలవాఁడనుట.

కాని యీపురుషుఁ డనంతగుణములు మాత్రము కలవాఁడని తోచుటలేదు. అతఁడుచిక్కైన సత్యమై యనంతగుణమునకు వెలిగా

నిలిచి యనిర్దేశ్యుఁ డనఁబడుచున్నాఁడు. అనిర్దేశ్యమనగా నిట్టిదనిచెప్పుటకు వీలులేనివ్యక్తితో నున్నస్థితి. వ్యక్తిసహితము వెనుకకులాగబడి కాలశూన్యమైన శుద్ధస్థితిమట్టుకే నిలుచుచున్నది. మరియు నీశుద్ధాత్మ సహిత మొకస్థితిలో తనసత్యత్వమును నిరాకరించునట్లు గాన్పించును. అనాత్మ్యము, అనిలయనము, అజ్ఞాతమునుండి వేలువడినట్లుసహిత మొప్పుకొనుటలేదు. దానినిమనము నామరహితమని శూన్యమని (Nihil) భావింపవచ్చును. ప్రత్యేక మిట్టిదానిపై లక్ష్యముంచి లోనికిలాగబడిన సర్వమును మరచినప్పుడు శుద్ధనిర్గుణమే సర్వశూన్యమే యుత్తమసత్యమని వెల్లడింతుము. కాని పరిపూర్ణదృష్టికి యిట్టిదని తెలియరాని పరిపూర్ణములోనికి పైకిలాగబడిన సమస్తావిర్భావము, పురుషుడు సగుణాత్వమదేయని మనకుఁ గనుపించును. మనహృదయ మానసములతో మహోన్నతుని సమీపించినయెడల పరిపూర్ణ సగుణనిర్గుణముల రెంటిచేతనుమనమతని పొందగలమని తెలియఁగలము. కాని మనయీయాత్మజ్ఞానము బ్రహ్మాండములోని యీశ్వరుని తత్వమును బోలియున్నది. అందుసహితమతనిదివ్యసగుణ రూపము లందుఁగలిసికొనఁగలము. అతనిస్వభావమును వేరువేరుగా మనకు వెల్లడించునట్టి గుణసాంప్రదాయమందతని గలిసికొందుము. అనంతగుణ ద్వారమునఁ దన్ను వెల్లడిచేసికొనుచున్న దివ్యపురుషునందుఁ గలిసికొందుము. పరిపూర్ణనిర్గుణమందతని కలిసికొందుము. ఆనిర్గుణమే పరిపూర్ణస్థితి. అదే పరిపూర్ణస్థితిశూన్యము. అదేసదా యీదివ్యపురుషుని యనిర్వచనీయ పరిపూర్ణత్వము. అదేసదా మనమూలకమున ప్రపంచమూలకమునఁ దన్నుదావెల్లడిచేసి కొనుచున్న వ్యక్తిగలపురుషుని యనిర్వచనీయ పరిపూర్ణత్వము.

ఈబ్రహ్మాండమందు సహిత మీశ్వరుని యీరెండువైపుల నుండి సమీపింతుము. దేవుఁడనగా సత్యమని, న్యాయమని, ధర్మమ

ని, శక్తియని, ప్రేమయని యానందమని, సౌందర్యమని మనము తలచవచ్చును. భావించవచ్చును. చెప్పవచ్చును. మనమతఁడు సర్వవ్యాపకశక్తియని, తలచవచ్చును. కానియిది యప్రత్యక్షానుభవమార్గము. మనముకొన్ని గుణములు, శక్తులు మానస ద్రవ్యము మట్టుకేగాక స్వభావమును వెల్లడించు పురుషులమెట్టిమోయట్లె దేవుఁడుసహిత మొకపురుషుఁడే. తనస్వభావమును మనకువెల్లడించు వ్యక్తితోనిండిన పురుషుఁడు. ఈస్వభావముయొక్క వివిధాకారము లందతని మనమర్చింపవచ్చును. న్యాయదేవుఁడని, ప్రేమదేవుఁడని, దాక్షిణ్యదేవుఁడని, ప్రశాంతదేవుఁడని మనము పూజింపవచ్చును. ఇట్లు మనమర్చించు పురుషునిలోనుండి విడతీసిన మరికొన్నివిషయములు దివ్యస్వభావమందుఁ గలవు. జంకనియధ్యాత్మికానుభవధైర్యము భయంకరాకారములలో సహితమతనిని కలిసికొనుచున్నది. ఇవిమాత్రమే సంపూర్ణ దేవత్వ మనరాదు. ఈసగుణరూపములు సహితమతనికుండుసత్యములే. తద్వారమునతఁడు మనల కలిసికొనుచున్నాఁడు. తక్కినవిలోన నణచఁబడి వీనివలనమాత్రమే మనతోసంబంధము పెట్టుకొనుచున్నట్లు కనిపించును. ప్రత్యేకించి ప్రతిదియతఁడే. సమిష్టియందన్నియునతఁడే. అతఁడు విష్ణువు. అతఁడుకృష్ణుడు. అతఁడు కాళి. మనుష్యలలో నతఁడు క్రీస్తు బుద్ధరూపముల వెల్లడవుచున్నాఁడు. మొదటమనము ప్రత్యేకించి యేకాగ్రతపొందించిన దృష్టికి వెనుకఁజూచినయడల విష్ణువందు శివరూపమును శివునియందు విష్ణురూపమునుజూడఁగలము. అతఁడనంతగుణుఁడు. ఆయనంత గుణమందావిర్భవించుచున్న యనంత పురుషుఁడు. తిరిగి యతఁడు శుద్ధయధ్యాత్మిక నిర్గుణస్థితిలోఁ బ్రవేశించుచున్నాఁడు. నిర్గుణాత్మ యనుభవము సహితము దాటిపోవుచున్నాఁడు. అప్పు డధ్యాత్మికముతో నిండిన నాస్తికము స్థాపింపబడుచున్నది. మా

నసమున కప్పుడ నిర్దేశ్యమని తోఁచఁబడుచున్నాఁడు. కాని యట్టియ నిర్దేశ్యము నుండి వ్యక్తిగల పురుషుఁ డిచ్చట యావిర్భవించిన దివ్య పురుషుఁ "ఇది సహితము నేనే. మానసదృష్టికి నగోచరుఁడనై యిచ్చ టనున్న యాపురుషోత్తముఁడ నేనే" యని చెప్పుచున్నాఁడు.

బుద్ధిచేఁ గల్పింపఁబడిన భిన్నభావములకు, భేదములకు వెనుక మరియొకప్రకాశము కలదు. అచ్చట సత్యము తనకుఁదాఁ బ్రత్యక్షమున వెల్లడవుచున్నది. దానినట్లు గ్రహించుటకుఁ బ్రయత్నింతుము. అచ్చట నీవివిధసత్యముల యద్వితీయసత్యము కలదు. ఏలననగా నచ్చట ప్రతిది యన్నిటియందున్నది. ఆయర్థమందు మనయధ్యాత్మికానుభవ మేకమై పరిపూర్ణమవుచున్నది. నిర్గుణాన్వేషణమునకును దివ్యసగుణారాధనమునకును స్వల్పభేదముగాని సూక్ష్మ తారతమ్యముగాని యుండదు. భక్తిమార్గమునకు జ్ఞానమార్గమునకు విరోధభావము లవలేశముండదు.

# యోగసంకలనము.

46 వ. అధ్యాయము.

## దేవుని యానందము.

భక్తిమార్గ మెట్టిదో దానివిపుల తీర్మానమెట్టిదో దానిపరిపూర్ణజ్ఞానమెట్టిదో వర్ణింపఁబడెను. పరిపూర్ణయోగమందు దానికి స్థానమేదియో రూపమేదియో చూతము. సారాంశమునకు యోగమనగా దేవుని నిత్యసచ్చిదానందములతో జీవుఁ డైక్యమొందుట. ఈయైక్యము పురుషుని దివ్యస్వభావములోనికి వృద్ధిగాంచుటవల్లవచ్చెడుఫలము. అది మనుష్యస్వభావ ద్వారమున సంభవించుచున్నది. ఆదివ్యపురుషుఁ డెట్టివాఁడైనను, మనస్సుచే నెంతవరకు గ్రహింపగలమో యధ్యాత్మికముగా నెంతవరకు తెలిసికొనఁ గలమో యంతవరకే యీయైక్యము కలుగుచున్నది. ఈదేవుని యెట్లుగాభావించి యేకాగ్రతనొందుచుంటిమో యదిమనము కాఁగలము. దానితోనొకవిధమైన యైక్యమొందఁగలము. కనీసము దానితో సమరసమైన నొందఁగలము. ప్రాచీనోపనిషత్తు స్పష్టముగా నిట్లుపలుకుచున్నది. "స్థితిగాభావనచేసినవారు స్థితినొందెదరు. స్థితిశూన్యమని భావించిన స్థితిశూన్యమొం

దెదరు." దేవునిసమస్తేతరమున కీసూత్రమే వర్తించుచున్నది. దేవుని ముఖ్యతత్త్వమిది. కానియతఁడు మనముకాలేము. మానుషస్థితిలో ప్రారంభదశయందుంటిమి. దేవుని యేభాగము చూతుమో దానినే మనవ్యక్తియందు నిర్మించి గ్రహించఁగలము. అదేమనము కాఁగలము. కాబట్టిప్రత్యేకముఁగా దేవునిమనలో నిర్మించి గ్రహించి యతనిసమిష్టిలోనికి సర్వోత్కృష్టతలోనికి మనముచేరవలసిన యధ్యాత్మికగమ్యస్థానము. మనబలహీనతనుబట్టి యిదిసాధ్యముకాదని తోఁచినయెడల నతనిని సమీపించి, ధ్యానించి, యెడతెగనిసంబంధ మతనితోఁ గలిగి యుండుటసహితము కొంతసంపూర్ణత్వమే.

మనము యోచించుచున్న పరిపూర్ణసంకలనయోగము నకుద్దేశమేమనగా వేరువేరుగానో సమిష్టిగానో మానుషస్వభావము యొక్క ప్రతిభాగముద్వారా దేవుని సచ్చిదానందములతో నైక్యమొందుట. చివరకు సర్వము సమరసమొంది యేకమై సమస్తము దివ్యస్వభావముగా మారుట. ఇంతకంటె మరేదియుఁ బరిపూర్ణయోగిని సంతృప్తిజేయఁ జాలదు. కారణమేమనగా వాఁడుదేనిని జూచుచున్నాఁడో దానినినే యధ్యాత్మికముగాఁ బొంది యదేతానగుటకుఁ బ్రయత్నించుచున్నాఁడు. తనజ్ఞానచిత్త హృదయములచేతనే గాక వీనినన్నిటితో సమానముగాను, తనసమస్త మనఃప్రాంగస్థితులతోను దైవమును సమీపించుచున్నాఁడు. దైవము తనవివిధమార్గముల మనలఁ గలిసికొనుచున్నాఁడు. పైకిమోసగించునట్లు కనిపించినప్పటికి ననుస్తవిధములచే మనలఁ దనవైపులకు లాగుకొనుచున్నాఁడు. ఈ యభ్యంతరముల లీలావిలాసమును జయించుటే మానవునకుగల గొప్పతనము. వీనియేకత్వ రహస్యమును గ్రహింతుమేని వీనిలోఁ ప్రతిదానిచేతగాని యన్నింటిచేతగాని దేవునివెంబడించి, కనిపెట్టి, పొందఁ

గలము. అతఁడు తననిర్గుణములోఁ బ్రవేశించుచున్నాఁడు గనుకవాని నిర్గుణస్థిత్యానందము ననుసరించెదము. అతఁడు మనసగుణమందు, మనకునతనికి గల సగుణసంబంధములయందు కలియుటచే నాసగుణ మునుసహితము నిరాకరించము. మనము భక్త్యానందముల ప్రత్యేక విలాసమును వానిఐక్యము నంగీకరింతుము.

జ్ఞానమువలన దేవునివ్యక్తి యందతనితో నైక్యమునకై ప్రయత్నింతుము. కర్మవలనసహితము దేవునివ్యక్తియందే యతనతో నైక్యమునకై ప్రయత్నింతుము. సత్తుగందుకాదు. చిత్తుగంగు. వ్యక్తితోనున్న నైక్యద్వారమున దివ్యచిత్తముతో. కాని భక్తివలన దేవుని సర్వానంధానందమం దతనితో నైక్యమునకై ప్రయత్నింతుము. ఆకారణమునుబట్టి భక్తిమార్గము ప్రథమమం దెంతహీనముగా గనిపించినను తుదకు సమస్తేతర యోగోద్దేశములకంటె నెక్కువ విధాయకమైన సర్వస్వీకారముకలది. జ్ఞానమార్గము నిర్గుణమువైపునకు నిరాకారమువైపునకు బహుసులభముగా నోరుగుచున్నది. గనుకత్వరలో ప్రత్యేకము కావచ్చును అది యట్లుకానక్కఱలేదన్నమాట సత్యమే దేవునివ్యక్తి సమిష్టియు వ్యష్టియునగుటచే, సర్వోత్కృష్టము నిరాకారమవుటచే నీజ్ఞానమార్గమందు సహితము పరిపూర్ణైక్య జ్ఞానమునకు వీలుండక తప్పదు. దానివల్ల మనము మనుష్యునియందుండు దేవునితోను బ్రపంచమందుండు దేవునితోను సర్వోత్కృష్టమైన ఐక్యమునకుఁ దీసిపోని యధ్యాత్మికమైన యేకత్వమును బొందఁగలము. కాని యిది పూర్తిగా విధాయకమైనదికాదు. ఎందుకనగా నూర్ధ్వాధోజ్ఞానము లున్నవని మనము వాదించవచ్చును. అనగా నూర్ధ్వాత్మవ్యక్తి యధోధరాత్మ వ్యక్తికలవని వాదించవచ్చును. ఇందుజ్ఞానాగ్రిమ మాత్రమే యవలంబించఁబడినది గాని సంపూర్ణజ్ఞానము త్తము తోసి

వేయఁబడినదని వాదించవచ్చును. పరిపూర్ణమార్గమునకు బదులు విభాగమార్గ మవలంబింపబడినదని వాదించవచ్చును. బ్రహ్మాండవ్యాపారముతోను మనతోటిపాటివారితోను సంబంధనిరాకరణము నిర్దోషమని స్థాపించుటకై మాయావాద మొకదానిని కనిపెట్టవచ్చును. ప్రపంచములో నెవనిశక్తి మనయందు సర్వముందేకమై చిత్తరూపము ననావిర్భవించుచున్నదో యట్టిసర్వోత్కృష్టుని కర్మమార్గముచేఁ బొందఁగలము. అట్టియైక్యమువల్ల నాయైక్యముయొక్క లక్షణమునుబట్టి యందఱియందుండు నాత్మగా బ్రహ్మాండమునకు ప్రభువు సర్వవ్యాపకుఁడైన యాత్మగా మనమతనిలోఁ గలియుదుము. ఐక్యమును దెలిసికొనుటలో నేదోగాఢమున్నదని యిదిసూచించుచున్నది. ఇదిసహితము పూర్తిగా విధాయకమనఁబడదు. ఈకోరికసహితము పూర్తియైన నిర్గుణముపై పునకే యెరుగవచ్చును. సర్వవ్యాపకుఁడైన దేవునికార్యములందు నెడతెగక పాలుగొనుటకిది దారిచూపినను బూర్తికానవి భిన్నమై తత్వమందు నిష్క్రియగాఁ బరిణమించును. ఆనందముజోక్యము కలుగఁజేసికొన్నప్పుడే పరిపూర్ణైక్య భావము విధాయకమవుచున్నది.

అట్లుపూర్తిగా విధాయకమైన యీయానందము దేవుఁకొఱకైన యానందమై యున్నది. మరియే యితరములకై కాదు. మరియే యితర కారణమునకై ఫలమునకై కాదు. దైవమేదో మనకిచ్చునని దైవమందేదో ప్రత్యేక గుణమున్నదని యన్వేషించదు. అతఁడు మన యాత్మ మనసర్వము మనసదుస్థితియని యన్వేషించుచున్నది. సర్వోత్కృష్టుని యానందమది. సర్వోత్కృష్టతకొఱకుఁ గాదు. అతఁడు సర్వోత్కృష్టుఁడు గనుక. సర్వవ్యాపకుని యానంద మది. సర్వవ్యాపకత్వముకొఱకుఁ గాదు. అతఁడు సర్వవ్యాపకుఁడు గనుక. ప్రత్యేక

పురుషుని యానందమది. ప్రత్యేకపురుషుని సంతృప్తికొఱకు కాదు. అతఁడు ప్రత్యేకపురుషుఁడు గనుక. ఆయానందము సమస్తభేదముల పైపై యాకారముల నతిక్రమించుచున్నది. కాబట్టి సరత్ర యతనిఁ గాగలించుచున్నది. పైకిఁగానిపించు హెచ్చునందెట్లో తగ్గునందట్లే యతనిని గాగలించుచున్నది. వెలికిదోచు భిన్నత్వమందుగాని యనంత ప్రకటనయందుగాని యతనిని గాగలించుచున్నది. సర్వత్ర యతని యేకత్వము పరిపూర్ణత్వము సహజజ్ఞానానుభవములఁ గలిగియున్నవి. అతనినిరాకారము మాత్రమే పొందఁగోరుట మనస్వాంతఫల మపేక్షించుటే. నిరాకారప్రశాంతమను ఫలమపేక్షించుటే. అతనిని పూర్ణము గాఁ బొందుటే నిజమున కాత్మస్థిత్యానందోద్దేశము. మనమతనిఁ బూర్తిగావశముచేసి కొన్నప్పుడు మనలనతఁడు పూర్తిగావశముచేసి కొన్నప్పు డీయానందము వచ్చుచున్నది. ప్రత్యేకించి యొకస్థితి దీని కుండవలసిన యవసరములేదు. ఏదోయానందస్వర్గ మందతనికొఱకుఁ బ్రయత్నించుటకాదు. అది యాస్వర్గసౌఖ్యమునుకై ప్రయత్నించుటే. నిజమైన యతని సమస్తానందము మనకున్నప్పుడు స్వర్గముమనలో నేయుండును. అతఁడు మనముకలసి యెచ్చటనుండిన నచ్చటయతని సామ్రాజ్య సుఖముండును. అదేరీతుగా మనలోనతని నన్వేషించుట మనకొఱకన్వేషించుట యతనియానందమునకు మనకు హద్దులనేర్పరు చుటే. పరిపూర్ణానందము ప్రత్యేకమానవునందే పొందక సమస్తమానవులందు సమస్తభూతములం దతనిఁబొందుచున్నది. అతనియందు సమస్తముతో మనమేకత్వమొందుటచే నది మనకొఱకేగాక సర్వభూతములకొఱకతని నన్వేషించుచున్నది. పరిపూర్ణ యోగాన్వేషకునకు భక్తిమార్గమనగా సంపూర్తియై పరిపూర్ణమైన యానందమే. పరిపూర్ణానంద మేలయనగా నది స్వతసిద్ధము శుద్ధముగనుక. సంపూర్తియైన

యానంద మేలయనగా సర్వమునుబొంది సర్వమును స్వీకరించునది గనుక.

భక్తియోగము మనలోఁబనిచేయుచున్నయెడల తక్కినయోగమార్గము లన్నియు దానిధర్మము నవలంబించి తనున్మూలకమున తమయాధిక్యతను గనఁబఱ్చఁగలవు. దేవునియందీ పరిపూర్ణభక్తియోగము జ్ఞానమును తోసివేయదు. ఈమార్గమందున్న భక్తుఁడు దేవుని బ్రేమించువాఁడు దేవునితెలిసినవాఁడు సహితమవుచున్నాఁడు. కారణమేమనగా తనస్థితిని తెలిసికొనుటవల్ల స్థిత్యానందము సమస్తముకలుగుచున్నది. కాని యానందమందు జ్ఞానము సంసిద్ధినొందుచున్నది. సర్వోత్కృష్టుని జ్ఞానము సర్వోత్కృష్టుని యానందమందు, సమిష్టిజ్ఞానము సమిష్టిదేవుని యానందమందు, వ్యష్ట్యావిర్భావజ్ఞానము వ్యష్టియందున్న దేవునియానందమందు, నిర్గుణజ్ఞానము నిర్గుణనిర్మలానందమందు, సగుణజ్ఞానము సగుణుని సంపూర్ణానందమందు, అతనిగుణవిలాసజ్ఞాన మావిర్భావానందమందు, గుణశూన్యజ్ఞాన మతని శూన్యావిర్భావానందమందు శూన్యస్థిత్యానందమందు సంసిద్ధినొందుచున్నవి.

అదేవిధముగా నీద్వైవభక్తుఁడు దివ్యకార్మికుఁ డగుచున్నాఁడు. అతఁడట్లగుట కర్మలకొఱకు కాదు. కర్మయందతనికి గల స్వకీయానందముకొఱకు కాదు. ఎందుకనగా నీమార్గమందు దేవుఁడు తనశక్తుల విని యోగించుచున్నాఁడు. అతనిశక్తులబట్టి వానిలక్షణములబట్టి మనమతనిని గ్రహించఁగలము. కారణమేమనఁ గర్మలలో దివ్యచిత్తమనగా దేవుఁడు తనశక్తుల నానందమందుఁ బ్రవహింపఁజేయుటే. దివ్యపురుషుఁడు దివ్యశక్త్యానందరూపముచునఁ బ్రవహించుటే. ద్వైవభక్తుఁడు ప్రియునికర్మలయందు సంపూర్ణానంద మనుభవించుచున్నాఁడు. కారణమేమనగా వానియందు సహితమతఁడు ప్రియునిగాంచుచున్నాఁడు. తానే

సర్వకర్మలఁ జేయుచున్నాడు. కారణమేమనగా సట్టికర్మలలో సహితమతని ప్రభువు దివ్యానందమును వెల్లడించుచున్నాఁడు. తాను పని చేయునప్పుడట్టిపనియందు శక్తియందుఁ దానుప్రేమించి యర్పించుదానితో నైక్యమొందుచున్నానని తలచుచున్నాఁడు. తాను దేనికి విధేయుఁడై దేనితో సమస్తశక్తిని నైక్యమొందించుచున్నాఁడో యట్టి చిత్తముయొక్క యానందమనుభవించుచున్నాఁడు. అదేవిధమున దైవభక్తుఁడు పరిపూర్ణముకై ప్రయత్నించుచున్నాఁడు. కారణమేమనగా పరిపూర్ణము దేవునిస్వభావము. పరిపూర్ణత్వమందు వృద్ధిగాంచిన కొలది తనస్వభావస్థితిలోఁ బ్రియు యావిర్భావము వృద్ధిగాంచుచున్నట్లతనికిఁ దోచును. లేక పుష్పము వికసించినట్లతఁడు తనంతటఁ దాను పరిపూర్ణవృద్ధిఁ గాంచును. కారణమేమన వానిలో దేవుఁడున్నాఁడు. వానిలో దేవుని యానందమున్నది. అట్టి యానందము వానిలో వృద్ధిగాంచినకొలది జీవుఁడు, మనస్సు, ప్రాణము సహితము దేవత్వమందు స్వభావసిద్ధముగా వృద్ధిగాంచును. అంతేగాక సర్వము దతనికి దేవుఁడు తోఁచఁబడుటచే, హద్దులలోనున్న ప్రతియాకృతి యందతఁడు బూర్ణముగాఁ దోచఁబడుటచే తన యసంపూర్తివల్ల సంభవించెడు దుఃఖముండదు.

జీవితద్వారమున దేవుని యన్వేషించుట, తన వ్యష్టిసమిష్టి స్థితుల సమస్తవ్యాపారములందు దేవుని కలిసికొనుట యతని యారాధనకు సంబంధించినవే. సమస్తప్రకృతి సమస్తజీవితమతనికి ప్రకటనము సాంకేతికస్థలము. మేధాసౌందర్యశక్తి వ్యాపారములు, శాస్త్రములు, వేదాంతములు, జీవితము, భావము, కళలు, క్రియులతనికి యర్థయుక్తములై దేవునిచే ననుజ్ఞాతమైనట్లుండును. తద్ద్వారమున దేవుని స్పష్టముగాఁ జూచుచున్నాఁడు. గనుక, పీఁయందు దేవుఁడా

నందించుచున్నాఁడు. గనుక వీనికొఱకుఁ బ్రియత్నించు చున్నాఁడు. వీని పైయాకారములందనురాగము కలిగియుండఁడు. అనురాగమా నందమున కభ్యంతరము. సమస్త వస్తువుల సంపాదించు సామర్థ్యము కలిగి దేనిపై నాధారపడని శక్తి యుక్తమైన శుద్ధపూర్ణానందమతఁడు పొందుచున్నాఁడు. మరియు నీవస్తువులందతఁడు తనప్రియుని విగ్రహముల సంకేతముల నావిర్భావములఁగని పెట్టుచున్నాఁడు. కాబట్టి సాధారణమానసమున కందుగోచరించని యానందమతఁడు పొందుచున్నాఁడు. ఇదియంతయుఁ బరిపూర్ణమార్గములోని భాగమే. దాని పరిపక్వములోని భాగమే.

ఆనందముయొక్క సర్వసామాన్యశక్తి ప్రేమ. ప్రేమయొక్క సంతోషమువహించు ప్రత్యేకరూపమే సౌందర్యప్రత్యక్షము. దైవభక్తుఁడు సమస్తమును ప్రేమించువాఁడు. అతఁడు సమస్తానందమును సమస్తసౌందర్యమును పరిగ్రహించుచున్నాఁడు. అతనిహృదయమందు సర్వవ్యాపక ప్రేమ జనించినప్పుడు దేవుఁడతనిని స్వాధీనముచేసికొన్నాఁడనుటకు నిస్సందేహమైన గుర్తు. సర్వత్ర పరిపూర్ణసౌందర్య ప్రత్యక్షమతనికి కలిగినప్పుడాలింగన సౌఖ్యము సర్వకాలమందతఁడనుభవించఁ గలిగినప్పుడు దైవమునతఁడు స్వాధీనముచేసికొనినాఁడనుటకు నిస్సందేహమైన గుర్తు. ఐక్యమె ప్రేమపరిపక్వము. కాని పరస్పర స్వాధీనమే యాప్రేమకు శిఖరము. ఉత్కృష్ట దశ. ఆవేశమందేకత్వమునకది పునాది.

# యోగసంకలనము.

## 47 వ. అధ్యాయము.

## ఆనందబ్రహ్మము.

పరిపూర్ణ యోగసంకలనమందు భక్తిమార్గము ప్రేమానందములద్వారా దేవునన్వేషించుట యను రూపము ధరించుచున్నది; సంతోషముతో నతని సమస్తమార్గములఁ బరిగ్రహించుటే యారూపము ధరించుట. ప్రేమవల్ల పరిపూర్ణైక్యమే, దేవునికి జీవునకు గల సమస్తమార్గముల పరిపూర్ణానుభవమే, దానిశిఖరము. అదిజ్ఞానముతోఁ బ్రారంభము కావచ్చును. కర్మలతోఁ బ్రారంభము కావచ్చును. అప్పుడది జ్ఞానమును ప్రియునితోఁ బ్రకాశమానమైన యైక్యమువల్ల వచ్చెడియానందముగా మార్చును. అదిక్రియలను ప్రియునిశక్తిచిత్తములతో మనయైక్యమువల్ల వచ్చెడియానందముగా మార్చును. లేక నది సరాసరి ప్రేమానందములతోనే ప్రారంభము కావచ్చును. అప్పుడీరెంటిని (జ్ఞానకర్మలు) నది తనలోనికి స్వీకరించి సద్వితీయ పూర్ణానందములో నొకభాగముగా వానిని వృద్ధిచేయుచున్నది.

దేవునియందు హృదయాకర్షణము మొట్టమొదట నిర్గుణమై యుండవచ్చును. పరోక్షముగాగాని యపరోక్షముగాగాని మనరాగాదులకో మనరసగ్రహణశక్తికో మనయధ్యాత్మిక నైపుణ్యమునకో వెల్లడి కాఁబడిన యేదోసర్వవ్యాపక సర్వోత్కృష్టముల నిర్గుణానంద స్పర్శ కావచ్చును. అట్లుమనము తెలిసి వృద్ధిపొందునదే యానందబ్రహ్మము. అదే యానందస్థితి. నిర్గుణానందసౌందర్యముల యారాధన ముకలదు. స్వచ్ఛమైన యనంతపరిపూర్ణము నారాధించుటకలదు. కాని దానికినామరూపములఁ గల్పించుజాలము. ప్రపంచములోనో ప్రపంచమునకు వెలినోయున్న యేదోస్థితియందు లక్ష్యార్థమంద నంతసన్నిధియందు శక్తియందు జీవునకుండాకర్షణమేయది. అదియే దోవిధమున మానసికముగానో యధ్యాత్మికముగానో మనకువ్యక్తముకాఁగలదు. క్రమక్రమముగా నెక్కువస్నేహమై సత్యముగాఁ బరిణమించును. అదే యానందస్థితి పిలిచెడిపిలుపు. అదేయానందస్థితి స్పృశించెడిస్పర్శ. అంటేట దానిసన్నిధిసామీప్యముల సంతోషము సదాకలిగియుండుట. దాని నిత్యసత్యముతో బుద్ధిసహజజ్ఞానములఁదృష్టిచేయుటకై యది యెట్టిదో తెలిసికొనుట, మననిష్క్రియస్థితిని, సాధ్యమైనయెడల, మనక్రియాస్థితిని, మనలోని నిశ్చలస్థితిని వెలినిశ్చలస్థితిని దానితో సమరసమొందించుట, మనజీవితమున కావశ్యకమవుచున్నది. దానికి మన మర్పించుపుచుటే నిజమైన యద్వితీయానందము. దానియందు నివసించుటే నిజమైన కేవలపరిపూర్ణత్వము.

మనోవాక్కులకగోచరము నిర్వాచ్యమైన సర్వోత్కృష్టానందము వర్ణనాతీతము యొక్క స్వభావమైయున్నది. అది సమస్త బ్రహ్మాండమందు దానిప్రతివస్తువునందు రహస్యముగా దాగి వృద్ధిచేయుచున్న యానందాకాశముగా వర్ణింపఁబడినది. అది

లేకున్న నొకనిముషమైన నేదియు జీవింపదని వేదముచెప్పుచున్నది. అధ్యాత్మికానంద మిచ్చుట మనహృదయములందు సహితమున్నది. వెలిమానస వ్యాపారమునకు గోచరింపక లోన నదిదాగియున్నది. అట్టివెలి మానసములోపములతో నిండినదాని వివిధ మనఃప్రాణ స్థూలపరివర్తనముల మాత్రమే గ్రహించుచున్నది. కాని మానస ముదానిని గ్రహించుటకుఁ దగినంతశుద్ధి చురుకుదనముకలదై స్థితికి సంబంధించిన మనప్రత్యుత్తరముల యొద్దుస్వభావముచే బాధింపఁబడ కున్న దానిప్రతిబింబమును స్వీకరించగలము. ఆప్రతిబింబము మన స్వభావమందేది బలవత్తరమైయున్నదో దానివాలకమును బూర్తిగా వహించుచున్నది అది మొట్టమొదట మనస్వభావమందు మనుష్య నంగు చుట్టుయావరణమందు మనకుఁ దోచఁబడునేదో సర్వవ్యాపక సౌందర్యముఃకొఱకాశాపరితాపము కావచ్చును. ఇచ్చుట పైకిఁగను పించు సౌందర్యము దేనిసంకేత మాత్రమగుచున్నదో యట్టిసర్వో త్కృష్ట సౌందర్యసహజ జ్ఞానము మనకు రావచ్చును. ఎవరియందు రసగ్రహణశక్తి వృద్ధిగాంచుచున్నదో, యెవరికి బహిర్గత మవ్వనపు డుకవిని కళావంతునిజేయఁగల ప్రేరేపణ మెక్కువగానున్నదో-వారికీ విధముగా వచ్చుచున్నది. అది దివ్యప్రేమయొక్క వ్యక్తికావచ్చును. మనము దానివైపుకుఁ దిరిగినప్పుడు మనకుఁ బ్రత్యుత్తర మిచ్చున ట్టిబ్రహ్మాండమందు దానికి వెలిని దయతో సహాయముచేయుననంత ప్రత్యక్ష మిదికావచ్చును. రాగములు పూర్తిగా వృద్ధిగాంచినప్పుడు మనకావిధముగా మొదటఁ గనుపించవచ్చును. అది మరికొన్ని యితరవిధముల మనలసమీపించవచ్చును. మనుష్యునకుఁ దోచునట్టి యానందశక్తి సన్నిధులుగా సౌందర్యముగా ప్రేమగా ప్రశాంతము గా సదామనలను సమీపించవచ్చును. కాని యీయానంద సౌంద

ర్యపేమ ప్రశాంతములు మనస్సునందుఁ బొందెడి రూపముల కదివె లిగానున్నది.

ఎందుకనగా సమస్తసంతోషము సౌందర్యము ప్రేమ ప్రశాంతమానంద మాయానంద బ్రహ్మమునుండి వెలికిఁ బ్రవహించుచున్నవి. జీవుని సమస్తానందము, బుద్ధియూహ రసగ్రహణశక్తి, నైతికాపేక్ష, నైతిక సంతుష్టి, కర్మ. ప్రాణము, దేహము సర్వము దానియందే పుట్టుచున్నవి. మనకున్న సర్వమార్గముల దేవుఁడు మనల స్పృశించఁగలఁడు. మనజీవుని మేలుకొలిపి ముక్తిఁజేయుటకు వానినన్నింటిని దేవుఁ డుపయోగించఁగలఁడు. కాని యానంద బ్రహ్మమును దాని నిజతత్వమందుఁ బొందవలెనంటె మానసస్వీకారము సూక్ష్మముకావలెను. అధ్యాత్మిక మొందవలెను. సర్వసామాన్యము కావలెను. మలినమై బంధించు సర్వముపోవలెను. కారణమేమనఁగా మన ముదానిని మిక్కిలిసమీపించినప్పుడు మనమందుఁ బ్రవేశించినప్పుడు సర్వవ్యాపకము సర్వోత్కృష్టమైన యానందముయొక్క యధ్యాత్మిక వ్యక్తి ప్రబోధవల్ల నట్లుచేయఁగలము. అట్టియానందము ప్రపంచవైపరీత్యములలో వానికి వెలినిసహితముున్నది. వృద్ధిపొందుచున్న సర్వవ్యాపక సర్వోత్కృష్ట యధ్యాత్మిక పరవశముచే మనమాయానందముతో నైక్యమొందగలము.

సర్వసాధారణముగా మనస్సు మనముగాంచుచున్న యనంతమును ప్రతిఫలించినఁ దృప్తినొందుచున్నది. బహిరంతరముల దానివ్యక్తికలిగిన సంతుష్టినొందుచున్నది. అట్టివ్యక్తానుభవ మెంతతరుచుగా సంభవించినప్పటికది ప్రత్యేకసమయము మాత్రమె. అది సంభవించినప్పు డొంతతృప్తికరముగా నెంతవిచిత్రముగా గనుపించుననగా మన

మనము నడుపుచున్న సర్వసాధారణజీవయాత్రకు దానికివిశేషతారత మ్యమున్నట్లు గాన్పించును. అక్కడికదియే మిక్కిలి యధికమనితో చును. కాని యీప్రత్యేకత్వమును సర్వసాధారణ విషయముగాఁ జే యుటే, మనకుపైనున్న దానిని మనసాధారణస్థితులకన్న గొప్పదానిని మనకుసదా వ్యక్తమవునట్లు మార్చుటే యోగమునకు ముఖ్యాభిప్రా యము. కాబట్టి యనంతుని యనుభవము మనకెట్టిదిరాని దానికివెను కఁదీయరాదు. మనలోఁబనిచేయు మూలశక్తిగాఁ బరిణమించువరకు, మనముపూజించి యాలింగనమొనరించు దైవముగాఁ బరిణమించువర కుదానిని వృద్ధిచేసి తీవ్రమొందించుటకు దానిని సదాభావించి ధ్యా నించవలెను. మహాసమస్థితి దానిననుసరించును. అది మనస్వాంతమ గుచున్నది.

దాని మనయనుభవమును మానసెసంపర్క మేమాత్రములే కుండ శుద్ధిచేయఁ బడవలెను. లేకున్నది యుండదు. దానిని నిలు పుకొనఁజాలము. ఏదోకారణముపై మానసవ్యాపారముపై యాధా రపడకుండుటే యాశుద్ధీకరణములోని భాగము. దానికదే హేతువు కావలెను. అది తనకుదానయినది కావలెను. తనవల్లనిలుచునట్టి సమస్తేతరానందమున కదికారణము కావలెను. దేనివల్ల మొదటదా నితో మనకుసంబంధము కలిగెనో యట్టిగుర్తు విగ్రహముతో సంబం ధముండకూడదు. దానియనుభవ మెడతెగని తీవ్రతపొందింపఁబడ వలెను. మిక్కిలి యేకాగ్రతపొందింపఁబడ వలెను. లేనియెడల పరి పూర్ణముకాని మనోదర్పణమునందది ప్రతిఫలించునట్లు మాత్రమే చే యుదుము. దేనివల్ల మనస్సును దాటి యెడతెగని యానందమునుఁ జేరుదుమో యట్టిమార్పు తేఁగల స్థితినిపొందఁజాలము. ఎడతెగనిభా వన యేకాగ్రతకు ఫలముగానది సమస్తమును తనలోనికి మార్చితా

నానంద బ్రహ్మయని వెల్లడిచేయుచున్నది. సమస్తస్థితిని తనయావి ర్భావ మొనరించుచున్నది. మన సమస్త బహిరంతరకార్యముల ప్రేరేపణకొఱకు దానిని నమ్ముకొని యుంటి మామనుగుండా ప్రాణులపై జీవితముపై, తేజము ప్రేమశక్తిరూపమున ప్రవహించుచున్న దేవుని యానందమవుచున్నది. జీవుని ప్రేమార్పణముల మూలమది నన్వేషించితిమా యదిదైవముగా వెల్లడియవుచున్నది. అందు దేవుని ముఖముచూడఁగలము. మనప్రియునియానందము తెలిసికొనఁగలము మనసమస్తస్థితిని దానిలోనికి మార్చితిమా పూర్తిగా దానిని పోలి యుందుము. అది దివ్యస్వభావమును మానుష మొందించును. అదిస మస్తవిధముల మనయాత్మకు నాత్మయైనయడల మనము సంసిద్ధిగాంతుము. మనకు సర్వసమృద్ధికలుగును.

బ్రహ్మమునకు మూఁడుమార్గముల వెల్లడియవుచున్నాఁడు. మనలో మనలోకమునకుపైని ప్రపంచమందు మనచుట్టు పురుషునకు మనలో రెండుస్థానములుకలవు. మనయంతరాత్మయైన పురుషుండు వీనివల్ల జాగ్రత్తనకు వెల్లడియవుచున్నాఁడు. హృదయకమలమందు బురుషుఁడున్నాఁడు. ఆకమలము మనశక్తులనన్నింటిని పైకివెల్లడించఁగలదు. సహస్రారకములమందుఁ బురుషుఁడున్నాఁడు. ఆసహస్రారమునుండి దివ్యశక్తిజ్ఞానములు మన త్రినేత్రమును దెరచి, భావచిత్తములద్వారముఁ గ్రిందకు దిగుచున్నవి. ఈరెంటిలో నేదోయొక స్థానమునుండి మనకానందస్థితి రావచ్చును. హృదయకమలము వికసించినప్పుడు దివ్యసంతసము, ప్రేమ, ప్రశాంతము తేజోపుష్పమువలె వికసించి మనకుఁ దోచఁగలవు. అవిమనహృదయ దేవుఁడైన తమర హాస్యకారణముతో నైక్యమై దేవాలయమందువలె నతనిఁ బూజించవచ్చును. భావచిత్తముల వశమునకై యూర్ధ్వమున కవిప్రవహించి

సర్వోత్కృష్టునిఁ జేరఁబోవచ్చును. లేక భావవ్యక్తి రూపమొంది మనచుట్టునుండు సమస్తముతోఁ బనిచేయవచ్చును. కాని యెంతవరకు మన సాధారణస్థితి యభ్యంతరము కలుగఁజేయునో యెంతవరకీ దివ్యప్రకాశమునకుఁ బ్రత్యుత్తర మివ్వకుండునో యెంతవరకీ దివ్యవశీకరణమునకు సాధనముకాకుండునో యాతవరకు మనయనుభవము నిలకడలేనిదై యుండును. మనము తరుచుగాతిరిగి వెనుకటి మానుష హృదయములోనికిఁ బడుచుందుము. కాని యభ్యాసమువల్ల మనకోరికల తీవ్రతవల్ల, దేవునియందుభక్తి తీవ్రతవల్ల నాయనుభవము క్రమక్రమముగా పునర్నిర్మాణమొందుచున్నది. తుదకా యసాధారణానుభవము మనకు స్వతసిద్ధానుభవముగా మారుచున్నది.

రెండవయూర్ధ్వ కమలము వికసించునపుడు సమస్తమానసము దివ్యతేజముతో దివ్యానందముతో దివ్యశక్తితో నిండఁగలదు. వానికివెనుక సింహాసనస్థుఁడై మనప్రభువు దేవుఁడున్నాఁడు. ఆప్రక్కను నజీవుఁడతనికిరణములోకి స్వీకరింపఁబడి నిలిచియున్నాఁడు. సమస్త భావచిత్తము లప్పుడు తేజోవంతములే శక్తియుక్తములే ఆవేశముఖములే సర్వోత్కృష్టుని సంబంధముచే మనమానుషావయవములలోనికదిప్రవహించి తద్వారమున ప్రపంచములోనికి బహిర్గతమవుచున్నది. ఇట్టి యుషఃకాలముందే వేదకాలపు మహాత్ములెరిగిన మనదివారాత్రములున్నవి. అవి తేజస్సునుండి మనప్రవాసములు. కాని యీనూతనస్థితిని నిలుపుకొని శక్తిమనకు వృద్ధియగుచుండవలెను. మన మాసూర్యుని నిశేషకాలము చూడఁగలము. మధ్యంతరస్థితియందు దానితో నేకమవ్వోదము. ఈమార్పుయొక్క వేగము కొన్నివేళల వెల్లడవుచున్న దేవునికొఱకు మనకున్న యపేక్షాబలముపై నాధారపడియున్నది. మనయన్వేషణా బలముపై నాధారపడియున్నది. కాని మరికొన్నివే

ళల సర్వజ్ఞుఁడైన దేవుని యతిగూఢకార్య విధానమునకు కర్తృత్వము
వహించక లోఁబడుటచేఁ గలుగుచున్నది. మన ప్రేమ మననమ్మకము
పూర్తియైనప్పుడు పరిపూర్ణ ప్రేమ వివేకములతో నిండిన శక్తియొ
క్క స్వాధీనములో మనమున్నప్పుడు కర్తృత్వశూన్యులమై లోఁబడుట
సాధ్యమవును.

సమస్తవస్తువులందు దేవునియన్వేషించెడి యధ్యాత్మిక కాంక్ష
తో నానందముతో మనమువానిని జూచినప్పుడు మనకతఁడు మనచు
ట్టునున్న ప్రపంచమందుఁ దనకుఁ దా వెల్లడియవుచున్నాఁడు. తరుచు
మనకాకస్మికముగా గోచరించవచ్చును. దానివల్ల నాయాకారముల
ముసుకుతనంతట తానే ప్రకటనముగా మారవచ్చును. అధ్యాత్మిక
మైన సర్వవ్యాపక ప్రత్యక్షము సర్వవ్యాపక ప్రశాంతము సర్వవ్యా
పకనంతానందము సమస్తమాలింగన మొనరించి సమస్తములోఁ జొర
బడి యావిర్భవించెను. ఈసన్నిధి మనకుదానియందున్న ప్రేమానంద
మువల్ల దానినే సదాభావించుటవల్ల తిరిగి మనకువచ్చి వృద్ధిపొందు
చున్నది. మనకదే ముఖ్యవిషయమవుచున్నది. తక్కినదంతయు దాని
యాకరము దానినివాసము దానిసంకేతము. మిక్కిలిబహిర్విషయము
నగా స్థూలదేహ రూపశబ్దములు సహితము మనయింద్రియములకు
గోచరించు సమస్తమూ సన్నిధియనే తలచఁబడుచున్నది. అవి స్థూల
విషయములుగాక నాత్మవిషయము లవుచున్నవి. ఈమార్పున కర్థమే
మనగా మనయంతరవ్యక్తి మారెనదని యర్థము. చుట్టునున్న సన్నిధి
లోనికి మనము స్వీకరింపఁబడి దానిలో భాగమవుచున్నాము. మనమ
నఃప్రాణదేహములు దానినివాసమని దేవాలయమని దానియాత్మ
ప్రకటనమునకు సాధనమని తోచును. ఈసమస్తమానందమే యవు
చున్నది.

మనభూలోకమందు మనచుట్టును జూడఁబడుచున్న దేవుఁడితఁ డే. కాని యతఁడు తనంతటఁదా నూర్ధ్వమందు వెల్లడికావచ్చును. అతనిని మన కుపరిభాగమందున్న సన్నిధియని గాని, యనంతానంద మనిగాని, స్వర్గమందుండు జనకుఁడనిగాని తెలిసికొనఁగలము. అప్పు డతఁడు మనలో మనచుట్టుఁ గనుపించును. ఇట్టిదృష్టి మనకున్నంత కాలము మనమర్త్యస్వభావ మాయమృతత్వమువల్ల నణచబడును. తేజోశక్త్యానందముల ననుభవించి తనశక్త్యానుసారము ప్రత్యుత్తరమి చ్చును. లేక నదితనలో నాత్మావతరణమును గ్రహించి కొంతకాల ముమాయును. లేక తేజోశక్తిప్రకాశము లోనికిలేవనెత్తబడును.

అప్పుడది యానందపాత్రమవును. కాని కొన్నిసమయములంద ది తనపూర్వపు మానుషత్వములోనికిఁ బడిపోయి ప్రాపంచకములై నయలవాట్లతోఁ బనిచేయుచున్నది. దివ్యశక్తి మనుజుని మనశ్శరీర ములోనికిఁ బూర్తిగా నవతరించినప్పుడు మనయంతరజీవితము దివ్యవి గ్రహముగా మారినప్పుడు పరిపూర్ణవిమోచనము కలుగుచున్నది. దీనినే వేదఋషులు యజ్ఞమువల్లఁ బుత్రోద్భవమని పేర్కొనిరి. కర్మ భావజ్ఞానములను దైవపరమైన చిత్తము నర్పించుటచేతఁ దదేకధ్యా సతో నర్చనముచేయుటచేత ననంతుని స్వరూపము పొందఁగలము.

మనకుపరిని మనలో మనచుట్టు నీత్రివిధయావిర్భావము లందు నానందబ్రహ్మముయొక్క స్థిరమైనజ్ఞానము మనకుఁగలిగినప్పుడు, దా నితో మనకుఁబూర్తిగా నేకత్వము రాఁగలదు. తక్కిన సమస్తస్థితుల దానియానందప్రశాంతత్వ ప్రేమలతో నాలింగన మొనరింతుము. అప్పు డీలోకములన్నియు నాత్మకుదేహములవుచున్నవి. అది నిర్గుణ ప్రత్యక్షము మాత్రమైనయడల, మనభక్తి సర్వవ్యాపకానంద మతని

ముఖమును దేహమును మనకుఁ గనపరిచి స్నేహితుని ప్రియుని హస్తముల స్పర్శమనకు గలిగించనియెడల పరిపూర్ణానంద వైభవము రానేరదు. దానినిర్గుణత్వము బ్రహ్మముయొక్క యానందముతోఁ గూడినగొప్పతనమును వెల్లడించుట. అట్టిగొప్పతనమునుండి దివ్యసగుణముయొక్క యధికారమాధుర్యముతో మనలవీక్షించును. కారణమేమనగా మనయాత్మయొక్క మనప్రభువుయొక్క ప్రత్యక్షమే యానందము. బహిర్గతమవుచున్న యాయానందప్రవాహమే యతని శుద్ధవిలాసవినోదము.

## 48 వ. అధ్యాయము.

# ప్రేమరహస్యము

ఆధునికభావమును బట్టి నిర్గుణదేవుని యారాధనము భక్తియోగము కానేరదు. కారణమేమనగా నిర్గుణమిప్పటి యోగములందుఁ బరిపూర్ణైక్యము కొఱ కన్వేషింపఁబడు చున్నదని తలచుచున్నారు. అట్టియైక్యమందు దేవుఁడు మనము లేకపోవుటచే నర్చించువాఁడు నారాధింపఁబడువాఁడు లేకపోవుదురు. ఏకత్వానంతముల యనుభవజనితానందము మాత్రము నిలిచియుండును. కాని యధ్యాత్మికవ్యక్తియొక్క యద్భుతములనంత కఠినముగా తర్కించరాదు. మొదటమనకు ననంతునిసన్నిధి జ్ఞానముకలిగినప్పుడు వానిచే స్పృశింపఁబడునది మనసగుణత్వమే. అట్టిస్పర్శకుఁ బిలుపునకు గౌరవముతోఁ బ్రత్యుత్తరమిచ్చునది యాసగుణత్వమే. లేక ననంతుఁ డేకత్వానందముల యధ్యాత్మిక స్థితిగాక, దానిప్రతిరూపము మధ్యవర్తియని మాత్రము మనము భావించవచ్చును. మనవ్యక్తియందు నిర్వికారుఁడైన దేవుని సన్నిధి మాత్రమే యదియని భావించవచ్చును. అట్టిభావ

మందు సహితము గౌరవప్రేమ లుండక తప్పదు. మరియు మనసగు ణత్వము దానితో నైక్యమగుచున్నట్లు కనిపించునప్పుడు సహితము సర్వవ్యాపకునితో నుత్తమునితోఁ గలిసిపోవునది నిజమునకు వ్యష్టిదేవుఁడే. అట్టికలియికయందు ప్రేమ, ప్రేమించువాఁడు, ప్రేమింపఁబడువాఁడు పరవశమువల్లఁ బుట్టిన యైక్యానుభవముచే మరువఁబడుచున్న నేకత్వమం దంతరవ్యక్తిలో నణిగియుండురు. ప్రేమవల్లగలిగెడి యైక్యస్వభావ మిట్టిదిగాక తప్పదు. వ్యష్టిజీవునకు దేవునికినుండు వివిధ యధ్యాత్మిక సంబంధానుభవముల తుదిపర్యవసానముగా నిట్టియైక్యానంద మొందుటకే యద్వితీయుఁడు బ్రహ్మాండమందు బహుముఖుఁడైనాఁడని యొకయర్థమందు మనముచెప్పవచ్చును.

వివిధమై మిక్కిలిగాఢమైన దివ్యప్రేమానుభవము నిర్గుణానంతుని మాత్రమే వెంబడించినఁ గలుగనేరదు. కారణమేమన మనము భజించు దేవుఁడు మనలసమీపించవలెను. మనకుఁ బ్రత్యక్షముకావలెను. మనమా నిర్గుణుని హృదయములోఁ జొచ్చినపు డతఁడు సగుణవైభవములఁ దనలో వెల్లడించవచ్చును. ఒక యనంతసన్నిధిని మాత్రమే యాలింగన మొనరించి యుందుఁ బ్రవేశించుటకుఁ బ్రయత్నించువాఁడు తానెన్నడు తలచని విషయములనందుఁ గనిపెట్టవచ్చును. మనఃబుద్ధికే గోచరమైన యద్భుతవిషయములు దేవునియందుఁ గలవు. కాని సర్వసాధారణముగా భక్తియోగము రెండవకొననుండి ప్రారంభమవుచున్నది. అది దివ్యసగుణారాధనతోఁ బ్రారంభమై వృద్ధిఁబొంది విపులతఁగాంచుచున్నది. దేవుఁడొక పురుషుఁడు. గుణశూన్యమైనస్థితి కాదు. కాలశూన్యమైన నిర్మలానంత స్థితికాదు. మొదటి సర్వవ్యాపకస్థితి యతఁడే. కానియాస్థితిలి వ్యక్త్యానందములనుండి విడతీయవీలు

లేదు. తనయునికి యెట్టిదో యానందమెట్టిదో తెలిసినస్థితినే దివ్యానంత పురుషుఁడని పిలచుచున్నాము. అది పురుషుఁడు. అంతేగాక వ్యక్తిత్వోపాధిశక్తి యాంతరవర్తియై యుండును. ఎచ్చట యనంతస్థితికలదో యచ్చట యనంతశక్తి యుండును. అట్టిశక్తివల్లనే బ్రహ్మాండమందు సర్వము పోషింపఁబడుచున్నది. ఈభూతమువల్లనే సమస్త భూతములు నిలిచియున్నవి. సమస్తవస్తువులు దేవునిముఖములు. సమస్తభావములు కార్యములు ప్రేమ లతనివల్ల జనించి యతనిలో నరలఁ బ్రవేశించుచున్నవి. వాని సమస్తఫలములకు మూలమతఁడు. రక్షించువాఁ డతఁడు. గమ్యస్థానమతఁడు. ఇట్టిదేవున కిట్టిపురుషునకుఁ బరిపూర్ణయోగము యొక్క భక్తిసమర్పింపఁ బడుచున్నది. సర్వోత్కృష్టమై యాభక్తి పరిపూర్ణైక్యావేశము దతని నన్వేషించుచున్నది. సర్వవ్యాపకమై యనంతగుణములందు సర్వభూతములం దన్నివైపుల సర్వవ్యాపక ప్రేమానందములచే నతని నన్వేషించుచున్నది. వ్యష్టిరూపమై మనుజునకు మనుష్యునకు ప్రేమవల్లఁ గలిగెడి సమస్తమానుష సంబంధము లతనికిఁ గల్పించుచున్నది.

హృదయ మన్వేషించు దానిని పూర్ణముగా గ్రహించుటకు మొదటనే సాధ్యము కాకపోవచ్చును. బుద్ధిప్రకృతి రాగాదులు వెనుకటిజీవితమునుబట్టి విపులవృద్ధిగాంచినయెడల నదిసాధ్యము కావచ్చును. బుద్ధిని రసగ్రహణశక్తిని, రాగాదుల చిత్తము ననుభవమును బరిపక్వమొనరించుటచే సర్వసాధారణ జీవితానుభవముకలిగించునది యిదియే. అది సాధారణస్థితిని విపులమొనరించి బాగుచేయును. తానావిర్భవించుటకు దేవాలయము నిర్మించుచున్న దేవుని సమస్తతత్వములు వెల్లడపుట కట్లొనరించుచున్నది. సర్వసాధారణముగా మనుజుఁడు సమస్తవిషయములలో వాఞ్ఛలుగలవాఁడు. తనస్వభావము, వెనుకటి వృద్ధివాసనల

బట్టి దివ్యతత్త్వమును గ్రహించువాఁడు. కాబట్టి దేవుఁడు మొదట తన దివ్యగుణస్వభావముయొక్క హద్దులలో నేమనలఁ గలిసికొనుచున్నాడు. మనుజున కర్థమై వానిచిత్తహృదయములు ప్రత్యుత్తరమియ్యఁగల శ్రేష్ఠమైన వస్తురూపమున నన్వేషకునకు దర్శనమిచ్చుచున్నాఁడు. తనదేవత్వములో నేదోభాగమును, నామమును వెల్లడించుచున్నాడు. యోగమందు దీనికి యిష్టదేవతయని పేరు. అర్చించుటకు మనస్వభావ మెన్నుకొనిన నామము రూపము. మనుజుఁడు తనసమస్తతత్త్వములతో నీదైవతమును నాలింగనమొనరించు కొఱకు దేవుని నిజస్వరూపము దైవగుణముల కనుగుణ్యమైన రూపము భక్తునకు ప్రదర్శింపఁబడుచున్నది. సేవించుకొఱకు మనుజుని మనస్సు స్వీకరించెడు విష్ణు, శివ, కృష్ణ, కాళి, దుర్గ, క్రీస్తు, బుద్ధరూపము లిట్టివే. రూపములేని దేవుని పూజించువాఁడై దైవమొక్కఁడే యని చెప్పువాఁడు సహితము దేవునికేదో గుణరూపమును మానసికరూపమును, స్వభావరూపమును గల్పించుకొని తన్మూలమున దేవుని సమీపించుచున్నాడు. కాని దేవుని ప్రాణయుక్తమైన రూపమును మానసరూపమును జూడఁగలిగి యుండుట యట్టిసామీప్యమునకు మిక్కిలిమాధుర్యగాఢత్వముల నివ్వఁగలదు.

పరిపూర్ణ భక్తియోగమార్గము దేవునిగురించి యీయభిప్రాయమును సర్వసామాన్య మొనరించుచున్నది. సర్వస్వీకారముగల సంబంధములచే నతనిని సగుణుని జేయుట, మనకు సదా ప్రత్యక్షమానట్లు చేయుట, మనసమస్త మతనికర్పణం బొనరించుట, యతఁడు మనకుఁసమీపమందు మనలో నివసించు నట్లొనర్చుట, మనమతనితో నతనియందు నివసించునట్లొనర్చుట యీమార్గమునకు ముఖ్యములు. మననమనఁగా సమస్తవస్తువు లందతనినే భావించుట, దర్శనమనగా

సదా సర్వమందతనినే గాంచుట భక్తిమార్గమునకు ముఖ్యములు. మనముస్థూల పదార్థములఁ జూచినప్పుడు వానియందుఁ బ్రేమాస్పదుఁడైన దేవునిఁ గాంచవలెను. మనము మానవుల జంతుజాలములఁగాంచినప్పుడు వానియందతనిఁ జూడవలెను. మనకు వానికియుండు సంబంధము లందతని జూడవలెను. అప్పుడు దేవునిరూపములతో సంబంధము బెట్టుకొనుచున్నామని గ్రహించవలెను. భూలోకసంబంధముల విడిచిపెట్టినప్పు డితరలోకవాసులతో సంబంధము మనకుఁ గలుగుచున్నది. అప్పుడుసహిత మీభావమే యీదృష్టి యేమనకుండవలెను. స్థూలరూపమునే వెలియాకారమునే వికారమొందిన సాధారణసంబంధమునే గ్రహించుట మనమనస్సులకుఁ దరుచుగా నలవాటు. అంతరన [illegible]మును విడచుట సహితము మనమానసముల కలవాటు. అట్టి యలవాటెడ తెగని సర్వస్వీకారముగల ప్రేమానందముల యలవాటుచే విపులమూ గాఢమూ యోగ్యసంబంధమునకు నీగ్రహింపునకు నశముకావలసినదే. సమస్తదేవములందు మనము హృదయపూర్వకములుగాఁ బూజించు నీదేవునిమాత్రమే సర్వవిధములఁ జూడవలెను. అవియతని దేవత్వముయొక్క రూపములు. గనుక మన యధ్యాత్మిక స్వీకారమును విపులమొందించి మనమొకస్థితికి రాఁగలము. అట్టిస్థితియందు సర్వము మనకతఁడే. ఇట్టిపరిజ్ఞానమువల్లఁ బుట్టిన నానందము మన కసర్గళమై సర్వసాధారణ ప్రాపంచిక విషయమై యుండును. దానిచే బాహ్యమై సర్వవ్యాపకమైన యైక్యము మనకు వానితో రాఁగలదు.

అంతరంగమునఁ బ్రియుని విగ్రహము మందిరమందువలె మనయందు నివసించుచు లోనినేత్రములకుఁ గనిపించవలెను. తనసాన్నిధ్యమాధుర్యమును మనహృదయములకుఁ గలిగించవలెను. స్నేహితు

డువలె, యధికారివలె ప్రియుఁడువలె మనసమస్త మనోవృత్తుల జీవిత వ్యాపారములఁ బరిపాలించవలెను. బ్రహ్మాండమందున్న తనతోఁ బై నుండి మనలఁ గలుపవలెను. ఎడతెగని యాంతరంగిక సంసర్గమువల్ల వచ్చెడి సంతసము సన్నిహితమై స్థిరమై యవిఘ్నమై యుండవలెను. సర్వసాధారణకర్మల విడిచి మనమంతర్ముఖులమైనప్పు డాసంసర్గము ప్రత్యేకసామీప్యమునకు, ప్రత్యేకారాధనకు సంబంధించినది కాఁగూడదు. అది మానుషకర్మల విడిచిపెట్టి యన్వేషింపఁ బడఁగూడదు. మన సమస్తభావముల, ప్రేరేపణల రాగాదుల, కర్మల నతనియొప్పుదలకో నిరాకరణమునకో మనము సమర్పింపవలెను. మనమట్టి స్థితికి రానప్పుడు మనకాంక్షను త్యజించి యతనికి వీనినన్నింటిని నివేదించవలెను. అందుచే నతఁడు క్రమక్రమముగా మంలోనికిదిగి యానమస్తములోఁ బ్రవేశించి వానినన్నింటిని తనచిత్తశక్తులతో తేజోజ్ఞానములతోఁ బ్రేమానందములతో నింపఁగలఁడు. చివరకు మనసమస్తభావములు రాగములు ప్రేరేపణలు క్రియ లతనియొద్ద నుండెరాఁబ్రారంభించును. అంతరజీవితమందు నునమతని లోభాగమును వ్యక్తిజపించును. అప్పుడు మనముపూజించు దేవునకును మనజీవితమునకు నేమియు భేదముండదు. అదేవిధముగా సమస్తానుభవములందు నాపివ్యాప్తియునకు మనతోనున్న చేతల మంము గ్రహించవలెను. వానివిషయమున మనమెట్లు సంతసించవలెననగా దుఃఖము, కష్టము, శరీరబాధము తని ప్రసాదములేయని యానందించవలెను. దివ్యసంబంధములు కలుగుటచే నానందమందు లీనము కావలెను. రసవాదమువలె యతనిహాస్తస్పర్శ సర్వము నమృతముగా మార్చఁగలదు. దుఃఖము కష్టముండుటచే జీవితమును గొందరు నిరాకరించుచున్నారు. కాని దైవభక్తునకు దుఃఖకష్టములు దేవుని కలిసికొనుటకు సాధనములు. అతఁడు పెట్టునొత్తిడి యవుచున్నవి. సర్వవ్యాపకానందము ధరించిన ముసుకులు

దాచలేనంతగా మనయైక్యము పూర్తియైనప్పు డీదుఃఖకష్టములు తుద కంత మొందుచున్నవి. అవి యానందముగా మారుచున్నవి.

ఇట్టియైక్యమునకుఁ గారణమైన సమస్త సంబంధము లీమార్గ మందుఁ దీవ్రమై యానందకరమై సగుణమునకు సంబంధించినవి. అం త్యమువరకు నిలిచి యన్నింటిని స్వీకరించి సమ్మేళన మొనరించునది ప్రియునకుఁ బ్రియురాలికి నుండు సంబంధము. కారణమేమనగా నదే యన్నింటికంటె తీవ్రమైనది. ఆనందకరమైనది. తక్కినవి దానిలో నం తరభూతములు. వానినన్నింటిని మించుచున్నది. అతఁడే గురువు. అతఁ డేదారిచూపువాఁడు. జ్ఞానము నొసంగువాఁడు. అంతరదృష్టిప్రకా శములు వృద్ధిజెందుచుండగా మనమానసమును సరిచేయుచున్న కళా వంతుని స్పర్శవలె యతనిస్పర్శ ప్రతిసోపానమందు మనకుఁ దోచుచుం డును. తనసత్యమును మాటను వెల్లడించుచున్న యతనికంఠధ్వని వినం బడుచునే యుండును. మనము ప్రత్యుత్తర మివ్వఁజాలిన యతనిభావ ము తోచుచునే యుండును. మనయజ్ఞానాంధకారమును బారఁదోలు మునట్టి యతనిఖడ్గకాంతులు మెరయుచునే యుండును. ముఖ్యముగా నల్పమైన మనప్రకాశములు విజ్ఞానతేజములుగా కొంచమైనా గొప్ప యో మారినకొలది మనమానస మతనిలోనికి మారుచున్నది. క్రమ క్రమముగా నతఁడు మనలోని యోచకుఁడు ప్రేక్షకుఁడవుచున్నాఁడు. మనంతట మనమిక యోచించము. చూడము. మననిమిత్త మతఁడే దియోచించునో దాన్నినే మనము యోచింతుము. మనకొఱకతఁడేది వీక్షించునో దానినే మనము వీక్షింతుము. అంతట గురువే ప్రియుఁ డవుచున్నాఁడు. అతఁడు మనసమస్తమానసమును బట్టుకొని కౌగలిం చి, వశముచేసికొని యనుభవించి యుపయోగించుచున్నాఁడు.

అతఁడు ప్రభువే కాని ప్రభువని సమీపించితిమా సమస్తాని యోగము దూరము, భయము, విధేయత సహితము నశించును.

కారణమేమనగా మనమతనిసమీపించి యైక్యమగుచుండగా నీవిషయములకు స్థానముండదు. మనలస్వీకరించి మనయందుఁ బ్రవేశించి తనయిష్టానుసారము మనల నుపయోగించువాఁడు మనప్రియుఁడు. విధేయత సేవకుని లక్షణము. దాస్యమందది హీనమైనది. తరువాతమనము విధేయులముకాము. గాయకుని వ్రేళ్ళకుఁ దీగెలు ప్రత్యుత్తరమిచ్చునట్లుమనమతని యిచ్ఛననుసరింతుము. ఉపకరణమవుటే యుత్తమ యాత్మార్పణము, లొంగుబాటు. కాని యిది ప్రాణయుక్తమై ప్రేమించు నుపకరణము. దాసీకంత్యము మనసమస్త స్వభావ మీశ్వరుని బానిసయగుటే. వశవర్తియై సంతసించుచు, దివ్యాధికారమునకు లోబడి యానందించుచు నీశ్వరుని బానిసయగుటే. అతఁ డేదిచేయుమని సంకల్పించునో యాసమస్తమును దీవ్రమైన యానందముతో సంశయమువిడిచి చేయుచున్నది. అతఁడు భరించమన్న దంతయుఁ భరించుచున్నది. కారణమేమన భరించునదంతయుఁ బ్రియునకు సంబంధించిన భారమే.

అతఁడు స్నేహితుఁడు, సలహాచెప్పువాఁడు, సహాయమిచ్చువాఁడు. కష్టమందు రక్షించువాఁడు. శత్రువుల బారినుండి కాపాఁడువాఁడు. మనకొఱకు యుద్ధముచేయువాఁడు. ఆతని రక్షణక్రింద మనము పోరువారము. మనకు సారధి-మార్గప్రదర్శి. ఇట్టిసంబంధమందుమనము మిక్కిలి సామీప్యమొందుచున్నాము. అతఁడు మననిత్యసహచరుఁడు. జీవయాత్రయందు మనతో నాడుకొను పిల్లవాఁడు. కాని యెంతసంతోషకరమైనప్పటికి నింకను భేదమున్నది. మధ్యననుగ్రహమన్నదియుండుటచే నీస్నేహమునకు హద్దులేర్పడుచున్నవి. ప్రియుఁడు బాధించవచ్చును. విడిచిపెట్టవచ్చును. కోపగించవచ్చును. మోసగించినట్లు కనిపించవచ్చును. కాని మనప్రేమ వీనినన్నింటిని సహించివే

ధించినకొలది వృద్ధిఁగాంచును. అపితిరిగి కలియుటవల్ల సంభవించెడు సంతోషమును వృద్ధిచేయును. తిరిగివశమవుటవల్ల వచ్చెడి సంతసము ను పెంచును. తన్మూలమునఁ బ్రియుఁడు స్నేహితుఁడుగా మారును. అతఁడు చేయునది సమస్తము జీవుని పరిపూర్ణత కొఱకు మనలఁ జూచిన యతనికిఁగల సంతసముకొఱకు మనప్రియుఁడు మనసహకారి, యట్లుచేయుచున్నాఁడని తుదకు గ్రహింతుము. ఈవిరుద్ధభావములు చివర కధికస్నేహమును గలిగించును. అతఁడు మనతండ్రి, మనతల్లి మనస్థితికి మూలమతఁడు. మనసంరక్షకుఁడు. మనయిష్టప్రదాత. మన కోరికవల్లఁ బుట్టి మనచేఁ బెంపబడు పిల్లవాఁడు. ఈవిషయములన్ని యుఁ బ్రియుఁడు స్వీకరించును. అతని ప్రేమాధిక్యతయందుఁ బితృ మాతృవాత్సల్యాదికలదు. మనమావాత్సల్యతకై ప్రార్థించినప్పుడు మన కివ్వకపోఁడు. సర్వతోముఖమై గాఢమైన యీసంబంధమందు సమస్త మైక్యమై యున్నది.

మొదటినుండి మిక్కిలి గాఢమైన యీప్రియాప్రియుల సం బంధముండుటకు సాధ్యమున్నది. కాని కొన్ని కేవల భక్తియోగము లకువలె పరిపూర్ణయోగమున కది ప్రత్యేకవిషయమై యుండనక్క రలేదు. ప్రారంభమునుండి యితరసంబంధముల లక్షణముల నదిస్వీ కరించుచున్నది. పూర్ణయోగి సహితము జ్ఞానకర్మల ననుసరించుచు న్నాఁడు. దేవుఁడతనికి గురుఁవుగా ప్రభువుగా నుండ నవసరమున్నది. అతనిలో దైవభక్తి వృద్ధియైనకొలది దైవజ్ఞానము స్వభావజీవితము లందు దివ్యచిత్తముయొక్క కార్యకరణము వృద్ధిగాంచుచున్నవి. దివ్య ప్రియుఁడు తనకుఁ దావెల్లడి యవుచున్నాఁడు. జీవితమును వశము చేసికొనుచున్నాఁడు. కాని యన్నిసంబంధములకంటె ముఖ్యమైనది సమస్తమునకు మూలమైన ప్రేమయే. తీవ్రమై పూర్ణమైన సర్వతో

ముఖసంసిద్ధికై పరస్పరవశీకరణ సాధనములకై యైక్యానందదాయక ములగు పలువిధవిషయములకై, ప్రయత్నించుచున్న ప్రేమయే. సమస్తమానసిక భేదములు, హద్దులు, సంభవముల వివిధతార్కిక వికలనములీప్రేమచేఁ బరిహసింపఁ బడుచున్నవి. లేదా యైక్యమునకు ద్వారములుగాఁ బరీక్షలుగాఁ గార్యాలయములుగా నుపయోగింపఁబడుచున్నవి. ప్రేమ యనేకమార్గముల రావచ్చును. ప్రియుని సౌందర్యము నుకనిపెట్టుటచే రావచ్చును. అతని ముఖ విగ్రహసందర్శనముచే రావచ్చును. ప్రపంచములోన సంఖ్యాకములైన వస్తుసముదాయమునుండి యతఁడు మనకిచ్చుచున్న యద్భుతమైన సూచనవల్ల రావచ్చును. ఒకఁడు మనల సమీపించి ప్రేమతో వెంబడించుచున్నాఁడను వ్యక్తిచేరావచ్చును. మనము కనుగొనవలసిన వాఁడు సుందరుఁడానందపురుషుఁడను వ్యక్తిచే రావచ్చును.

మిక్కిలియాసక్తితో మనమతని నన్వేషింపవచ్చును. అగోచరుఁడైన యాప్రియుని వెంబడించవచ్చును. మనమెరుగని ప్రియుఁడు సహితము మనల వెంబడించవచ్చును. ప్రపంచములో మనలఁగలిసికొనవచ్చును. మనకు మొదటయిష్టము కాని శాకపోని తన నిమిత్తమే మనలఁ బట్టుకొనవచ్చును. మొదట మనకు విరోధియై ప్రేమజనిత క్రోధముతో రావచ్చును. మొదటయతనితో మనకుసంబంధము యుద్ధము పోరాటము ద్వారా కలుగవచ్చును. ఆదియందు ప్రేమాకర్షణమున్నచోట సహితము జీవేశ్వరులకు సంబంధములు బహుకాలమువరకు నేరములతోను ప్రార్థనలతో ననుమానములతోఁ గ్రోధములతోఁ బ్రణయకలహములతో నాశానిరాశలతో వియోగదుఃఖములతో నిండియుండును. మానసమస్తరాగాదుల నతనిపైఁ బ్రయోగింతుము. అవిశుద్ధికాఁబడి యేకత్వానందావేశముగా మారువరకట్లు ప్రయోగింతుము. ఇదిసహితము పసుకుపుట్టించదు. దివ్యప్రేమా

సంద భేదము లెన్నియని వర్ణించుటకు భాషకు శక్యముకాదు. మన యుత్తమాధమ భాగములా ప్రేమతో నిండిపోవుచున్నవి. జీవుఁడే గాక మనోప్రాణములుసహితము దానితోనిండిపోవుచున్నవి. స్థూల దేహముసహిత మానందములోఁ బాలుగొనక మానదు. స్పర్శనను భవించకపోదు. సమస్తావయములలో నరములలో నానందామృతము ప్రవహించకపోదు. స్థితికంత్యములు ప్రేమానందములు. అవి పరమరహస్యములు. అత్యద్భుతములు.

ఇట్లుసమిష్టియై వ్యష్టియై, తీవ్రమై సర్వవ్యాపకమై సర్వాంభరమై సర్వసంసిద్ధియై ప్రేమానందమార్గము శ్రేష్ఠమగు ముక్తినిచ్చుచున్నది. దాని యుత్తమాగ్రము బ్రహ్మాండాతీతమైన యైక్యము. కాని భక్తికి పరిపూర్ణైక్యమే ముక్తి. దానికి విమోచనమనగా వేరేయర్థము లేదు. సమస్తముక్తులు దానిలో నిమిడియున్నవి. కొందఱనుకొనుచున్నట్లాముక్తులొంక దానివెంట నొకటివచ్చునవికావు. అవిపరస్పరము భిన్నములనరాదు. దేవుఁడు జీవునితోఁ బూర్తిగానైక్యమవుచున్నాడు. అదేసాయుజ్యము. ఇచ్చట భిన్నత్వముపై నాధారపడిన దంతయునా సాయుజ్య మందున్నదని తెలియవచ్చుచున్నది. అచ్చట భిన్నత్వమేకత్వముయొక్క రూపాంతరమే. సమీపజనితానందము (సామీప్యము). పరస్పరసాన్నిధ్య జనితానందము (సాలోక్యము). పరస్పర సాదృశ్యజనితానందము (సాదృశ్యము) మరియు భాషయందు పేరులేనికొన్ని యద్భుతవిషయములు సహితముందుకలవు. దైవభక్తునకు సాధ్యముకానిది లేదు. అతనికి నిరాకరింపఁబడునది లేదు. అతఁడు దివ్యప్రియునకు ప్రేమాస్పదుఁడు. ప్రియురాలియాత్మ.

సంపూర్ణము.

రంగా అండ్ కో., ప్రింటర్సు కాకినాడ.